01ATP08FF.qxd:01ATP08FF.qxd 09/08/22 12:03 AM Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 09 ఆగస్టు 2022 పేజీలు : 04

ఘనంగా కుళ్లాయిస్వామి పెద్ద సరిగెత్తు వేడుకలు

- జనసంద్రమైన నార్పల
- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి రాక
- నేడు కుళ్లాయి స్వామి జలది కార్యక్రమం

పెద్ద సరిగెత్తు వేడుకలు

కార్యక్రమానికి హాజరైన భక్తులు
హాజరైన శింగనమల ఎమ్మెల్యేజొన్నలగడ్డ పద్మావతి, ఆలూరు సాంబశివారెడ్డి

నార్పల, ఆగస్టు 8 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా నార్పల మండల కేంద్రంలో గూగూడు గ్రామంలో జరుగుతున్న కుళ్లాయి స్వామి బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన కుళ్లాయిస్వామి ఎద్ద సరిగెత్తు వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను తిలకించడానికి భక్తులు భారీఎత్తున గూగూడుకి తరలి రావడంతో గూగూడు మొత్తం భక్తులతో కిటకిటలాడింది. పెద్ద సరిగెత్తు సందర్భంగా సోమవారం రాత్రి కుళ్లాయిస్వామి గ్రామం ఊరేగింపు అనంతరం మంగళవారం ఉదయం 6 గంటలకు కుళ్లాయిస్వామి అగ్నిగుండ ప్రవేశం ఉంటుంది. అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు కుళ్లాయిస్వామి జలధి కార్యక్రమం ఉంటుందని ఆలయ ప్రధాన అర్చకులు హుస్సేనప్ప తెలిపారు.

గూగూడు కుళ్లాయిస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి : ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

ప్రజలందరూ సంతోషంగాఉండాలని గూగూడు కుళ్లాయిస్వామి వేడుకున్నట్టు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి తెలిపారు. నార్పల మండలం గూగూడు గ్రామంలో వెలిసిన గూగూడు కుళ్లాయిస్వామిని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర పాఠశాల విద్యా నియంత్రణ పర్యవేక్షణ కమిషన్ సీసీఓ ఆలూరు సాంబశివారెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి మాట్లాడుతూ.. స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. జగనన్న పరిపాలనలో ప్రజా సంక్షేమ పథకాలతో రాష్ట్రం సుభిక్షంగాఉందని అన్నారు. దుష్ట చతుష్టయం కళ్లు ఈ రాష్ట్రంపై పడకుండా ఉంటే అదే పదివేలు అన్నారు. గూగూడు కుళ్లాయిస్వామి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారని అన్నారు. వర్షాకాలం కావడం వల్ల భక్తులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. క్యూలైన్లలో దర్శనానికి వెళ్లాలని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు తగిన సౌకర్యాలు కల్పించాలని, పోలీసులు భద్రతా ఏర్పాటు చూడాలని తెలిపారు. ఒక్క రూపాయి అవినీతి లేకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిపాలన సాగుతోందని, ఇది దేశానికే ఆదర్శమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ వెళ్లి

అనంత టమోటా రైతుల ఆక్రందనలు

- ధరలు పడిపోయి దిక్కులు చూస్తున్న టమోటా రైతులు
- మార్కెట్‌తో ధర లేక రోడ్డు పక్కన పారవేస్తున్నారు

టమోటా పంటను రోడ్డు పక్కన పారవేస్తున్న రైతులు

అనంతపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త బ్యూరో

ఉమ్మడి అనంతపురం జిల్లాలో టమోటా రైతులు పండించిన టమోటాలకు ధరలు లేక దిక్కులు చూస్తున్నారు. కోట్లాది రూపాయల పంట నష్ట వాటిల్లింది. మార్కెట్‌కు తీసుకుపోతే రవాణా ఖర్చులు కూడారావడం లేదు. ఈ పరిస్థితుల్లో అన్నదాతల ఆక్రందణలు చెప్పనలివి కాదు. తోటల్లో పండిన టమోటాను అలాగే ఉంచితే.. పంట దెబ్బతింటుందని కాయలు పీకి రోడ్లు వెంట పారేస్తున్నారు. మార్కెట్లలో 15 కేజీల బాక్సు 30-40 రూపాయలు కూడా పలకక పోవడంతో రోడ్డు పక్కన ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలిపి పారవేస్తున్న దృశ్యాలు ఉన్నాయి. అటుఇటు దారి వెంట వెళ్లే కూలీలు టమోటా కాయలు ఏరుకుని ఇంటికి తీసుకెళ్తున్న సంఘటనలు కూడా ఉన్నాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలో దాదాపు 15వేల హెక్టార్లలో రైతులు పంట సాగు చేశారు. వ్యవసాయ బావుల కింద, బోర్ల కింద పంటలు వేశారు. డ్రిప్ సౌకర్యాన్ని కూడా కొందరురైతులు వినియోగిస్తున్నారు. ఎరువులు, మందులకోసం, నాణ్యమైన విత్తనాల కోసం భారీ పెట్టుబడులు పెట్టారు. కళ్యాణదుర్గం రాయదుర్గం, అనంతపురం రూరల్ కదిరి, ధర్మవరం, తాడిపత్రి, గుత్తి తదితర ప్రాంతాల్లో టమోటాను ఎక్కువగా సాగు చేశారు. అనంతపురం శివారుల్లో పెద్ద ఎత్తున టమోటా మార్కెట్లుకూడా వెలిశాయి. టమోటా మార్కెట్ల నుంచి బెంగుళూరు, హైదరాబాద్, మదనపల్లె తదితర ప్రాంతాలకు ఎగుమతి కూడా అవుతుంటాయి. ప్రస్తుతం ధర తగ్గడం, వారం రోజులుగా వర్షాలు రావడంతో టమోటా రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారు. టమోటా ధర తగ్గినప్పుడు ప్రభుత్వమేకొనుగోలు చేసి జూస్‌ఫ్యాక్టరీలు తదితర వాటికి తరలిస్తామని ప్రజా ప్రతినిధులు, అధికారులు ఏళ్ల తరబడి చెబుతూనేవస్తున్నారు. ఆది ఆచరణలో అమలుకావడం లేదు. చిత్తూరు జిల్లాలోనికొన్ని ప్రాంతాల్లో టమోటా జూస్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. ఇక్కడ కూడా అలాంటి జూస్, పల్ ప్రాస్యాక్టరీలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. టమోటాపంట నష్టం వచ్చినప్పుడు రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా ప్రభుత్వం కూడా తగిన రీతిలో స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

క్లాక్‌టవర్ వద్ద టమోటా రైతుల నిరసన

ఏపి రైతు సంఘం, పండ్ల తోటల రైతు సంఘం ఆధ్వర్యంలో టమోటా రైతులు స్థానిక క్లాక్ టవర్ వద్ద టమోటా పండ్లను రోడ్డుపైనే పారవేసి సోమవారం పెద్దఎత్తున నిరసన వ్యక్తం చేశారు. టమోటా రైతులను ఆదుకోవాలని, ధరల స్థిరీకరణ కింద రైతులకు గిట్టుబాటు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, తరిమెల నాగరాజు, పండ్లతోటల రైతు సంఘం జిల్లాకార్యదర్శి శివారెడ్డి, ఇతర రైతు సంఘం నాయకులు నాగేంద్రకుమార్, కృష్ణమూర్తి, రామిరెడ్డి, రంగయ్య, ముత్యాలు, నల్లప్ప, శ్రీనివాసులు, వెంకట నారాయణ, సంగప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ.. టమోటా పండ్లను మార్కెట్‌కు తీసుకుపోతే 15 కేజీల బాక్స 30 రూపాయలకు కూడా తీసుకోవడం లేదని, చివరకు పశువులమార్కెట్‌కు తీసుకెళ్తే అక్కడ నో సేల్ అని పెట్టడం జరిగిందని విమర్శించారు. గత మూడు నాలుగు రోజుల్లో 2.50 లక్షల బాక్సుల టమోటా రోడ్డున పారబోశారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు లక్షల రూపాయలు అప్పులు చేసి పంట పండిస్తుంటే ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించడం లేదన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రతి పంటను కొనుగోలు చేస్తామని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటిస్తున్నారని అయితే టమోటా రైతు విషయంలో అది అమలు కావడం లేదన్నారు. గిట్టుబాటు ధర లేక టమోటా పంటను రైతులు రోడ్డుపాలు చేస్తున్నా

క్లాక్ టవర్ వద్ద రోడ్డుపైన టమోటాలు పారబోసి నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

జిల్లాలో ఉన్న అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు చూసి చూడనట్లు వ్యవహరించడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా టమోటాను రైతుల దగ్గర నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసి టమోటా సాసు, చిప్స్ తయారీకి తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. టమోటా రైతులను ఆదుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమించాల్సి వస్తుందని వారు డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా నగరం నడిబొడ్డున క్లాక్ టవర్ వద్ద టమోటా రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆందోళన చేస్తున్న రైతు సంఘం నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. రైతుల కోసం ధర్నా చేస్తుంటే పోలీసులు అరెస్టు చేయడం ఏంటని రైతు సంఘం నాయకులు ఆక్రోశం వెల్లగక్కారు.

రైతు సంఘం నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

ఘనంగా 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించుకుందాం

- కోవిడ్ కారణంగా గత రెండేళ్లుగా అట్టహాసానికి దూరంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- ఈసారి పెరేడ్‌గ్రౌండ్‌లో జరిగే వేడుకలు తిలకించేందుకు సాధారణ ప్రజలకు అవకాశం
- హర్‌ఘర్ తిరంగా కార్యక్రమం కోసం పంపిణీకి సిద్ధంగా 1,51,000 జెండాలు : జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

అనంతపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త బ్యూరో

75 ఏళ్ల స్వాతంత్ర్యాన్ని స్మరించుకుంటూ చేపట్టిన ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాలకు ఈ ఏడాది 76వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహాజంచుకోవడం ద్వారా ముగింపు పలుకుదామని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పిలుపునిచ్చారు. కరోనాకారణంగా గత రెండేళ్లుగా స్వాతంత్ర్యం దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరుపుకోలేక పోయామని, ఈ సారి మాత్రం గతంలో ఎన్నడూ లేని విధంగా వేడుకలు అట్టహాసంగా జరుపుకోవాలన్నారు. పెరేడ్‌గ్రౌండ్స్‌లో నిర్వహించే వేడుకలకు విఐపిలు, స్వాత ంత్ర్య సమరయోధులతోపాటు సాధారణ ప్రజలను సైతం అనుమతించనున్నామన్నారు. ఈ సారి ప్రదర్శనకు వచ్చే ప్రతి శకటమూ జీవం ఉట్టిపడేలా ఉండాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. ప్రతి ఇంటి మీదా జెండా ఎగిరేలా చేపట్టనున్న హర్‌ఘర్ తిరంగా కార్యక్రమం కోసం సిద్ధంగా ఉన్న 1,51,000 జాతీయజెండాలను పంపిణీ చేయాలని మెప్మా, డ్వామా శాఖల పిడిలను ఆదేశించారు. జెండాతోపాటు జెండా కర్రలు సైతం పంపిణీ చేయనున్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో ఎస్పీ కాగినెల్లి పక్కీరప్ప, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్‌లతో కలిసి 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహనపై జిల్లా కలెక్టర్ఎస్.నాగలక్ష్మి సమీక్ష సమావేశం నిర్వహించారు.

స్పందన కార్యక్రమంలో సమస్యలను వింటున్న జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

స్పందనకు 430 అర్జీలు :

రెవెన్యూ భవన్‌లో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్‌లు నిర్వహించిన స ్పందన కార్యక్రమానికి 430 అర్జీలు అందాయి. అర్జీలకు నిర్ణీత సమయంలోగా పరిష్కారం చూపాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు సంబంధించి గ్రామ, వార్డు సచివాయాల శాఖల వారీగా సమాచారం అందించాల్సి ఉందని, పెండింగ్‌లో శాఖలు వెంటనే నివేదికలు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ గాయత్రి దేవి, ఆన్సెట్ సీఈఓ కేశవనాయుడు, అనంతపురం ఆర్డిఓ మధుసూధన్, కళ్యాణదుర్గం ఆర్డిఓ నిశాంత్‌రెడ్డి, డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, జడ్పి సీఈఓ భాస్కర్‌రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జనశక్తి నగర్ సమస్యలకు పరిష్కారం చూపిస్తాం

- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం
- ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి
- ఎమ్మెల్యే చొరవతో.. 25 నిమిషాల్లో లబ్దిదారునికి అందిన ఆధార్‌కార్డు

అనంతపురం సిటీ, ఆగస్టు 8 ప్రభాతవార్త

నగరంలోని 41వ డివిజన్ పరిధిలోని జనశక్తి నగర్‌లో ఎన్నో ఏళ్లుగా అపరిస్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 41వ డివిజన్‌లో సోమవారం స్థానిక కార్పొరేటర్ లక్ష్మిదేవితోకలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత స్థానికులకు ప్రభుత్వం నుంచి అందిన సాయాన్ని ఇంటింటికీ వెళ్లి వివరించారు. ఇదే సందర్భంలో స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక జనశక్తి నగర్‌లో చివరలో ఉన్న డ్రైనేజీ కాలువ వెడల్పు చేయాలని స్థానికులు ఎ మ్మెల్యేను కోరగా వెంటనే సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులనూదేశించారు. అదే విధంగా బళ్లారి బైపాస్ సమీపంలో సిసి రోడ్డునిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. స్థానికఅంగన్‌వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే అనంత పరిశీలించగా అక్కడ దుర్వాసన వస్తుండగా కేంద్రాన్నిమరోచోటుకు మార్చాలని సిబ్బందికి సూచించారు. జనశక్తి నగర్‌లో సమస్యల పరిష్కరిస్తామని ఎమ్మెల్యే అనంత భరోసా కల్పించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిమూడేళ్లపాలనలో అన్ని వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. అర్హత్తే ప్రామాణికంగా

సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

సంక్షేమపథకాలు అమలు అవుతున్నాయని, ఇంకా ఎవరైనా అర్హత ఉండి సంక్షేమ పథకాలు రాకుంటే సచివాలయం ద్వారా వారికి పథకాలు అందేలా సిబ్బంది చూడాలని సూచించారు.

ఎమ్మెల్యే చొరవతో 25 నిమిషాల్లో ఆధార్‌కార్డు మంజూరు :

గడపగడపకు మన ప్రభుత్వకార్యక్రమంలో జనశక్తి నగర్‌కు వెళ్లిన అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి స్థానికుడైన డేవిడ్ జయరాజ్ గత పదేళ్లుగా ఆధార్‌కార్డు అందక సంక్షేమ పథకాలకు దూరం అవుతున్నామని, ఎమ్మెలే ్య దృష్టికి తీసుకొచ్చారు. గతంలో ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ చేసుకున్నప్పటికీ నేటికీ ఆధార్‌కార్డు అందలేదని ఎమ్మెల్యేకు వివరించారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే సచివాలయసిబ్బందితో సమస్యపై ఆరాతీశారు. సాంకేతికకారణాలతో ఆధార్‌కార్డు అందడం లేదని సచివాలయ సిబ ్బంది పేర్కొనగా ఆధార్ టోల్‌ఫ్రీ నెంబర్ 1947కు కాల్ చేసి సిబ్బంది సమస్యను వారిదృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన వారు 25 నిమిషాల వ్యవధిలోనే సమస్యనుపరిష్కరించి డేవిడ్ జయరాజ్‌కు ఆధార్‌కార్డును మంజూరు చేశారు. గడపగడపకు కార్యక్రమంలో కాలనీలో ఎమ్మెల్యే ఉన్న సమయంలోనే ఆధార్‌కార్డును ప్రింట్ తీయించి ఎమ్మెల్యే అనంత చేతులు మీదుగా లబ్దిదారునికి ఆధార్‌కార్డును అందించారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యను అరగటలోనే ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి చొరవతో పరిష్కారం కావడం పట్ల డేవిడ్ జయరాజ్ ఆనందం వ్యక్తం చేశారు. సాంకేతిక సమస్యలకు అధికారులు చొరవచూపితే పరిష్కారం అవుతాయనడానికి డేవిడ్ జయరాజ్ ఉదంతమే నిదర్శనమని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలోనగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్యలతోపాటు స్థానిక నేతలు అధికారులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పని చేసి అభివృద్ధిలో అగ్రభాగాన నిలవాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, కలెక్టర్ బసంత్‌కుమార్

-కలెక్టర్ బసంత్‌కుమార్, ఎమ్మెల్యే కేతిరెడ్డి

శ్రీసత్యసాయిజిల్లా, ఆగస్టు 08, ప్రభాతవార్త ప్రతినిధి:

అన్ని శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి జిల్లాను మరియు నియజోకవర్గ అభివృద్ధిలో అగ్రభాగాన నిలపాలని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్‌మరియు ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిలు సంయుక్తంగా పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ధర్మవరం నియోజకవర్గం పలు అభివృద్ధి పథకాలు, అమలు తీరుపై జిల్లా అధికారులతో మరియు నియోజకవర్గ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ గంగాధర్ గౌడ్, ధర్మవరం ఆర్‌డిఓ తిప్పేనాయక్, మున్సిపల్ కమీషనర్ మల్లికార్జునసంబంధిత అధికారులతో సమావేశం నిర్వహజంచారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయా శాఖల అధికారుల దృష్టికి వస్తున్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి జిల్లా అభివృద్ధిపై ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారుల సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. ఆయా నియోజకవర్గల్లో నెలకొన్న సమస్యలపై సిఎంఓ అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలోచేయకుండా ఆర్థిక శాఖలో చేయాల్సిన పనులు ప్రభుత్వం చేయాల్సిన పనులు, ఫైనాన్షియల్ కమిట్‌మెంటన ఉన్న సమస్యలపై ఇతోదికంగా నిర్ణయం తీసుకొని సమస్యలను తెలియజేస్తే ఆ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామన్నారు. ఆర్థికంగా ఎంతడబ్బు అవసరం ఉంది. ఎంతలోపు పూర్తి చేయగలుగుతాం నివేదికల రూపంలో తెలపాలన్నారు. రాబోయే సమీక్షా సమావేశాల్లో జిల్లా అధికారులతో పాటు ఆయా నియోజకవర్గం సంబంధిత అధికారులతో పాటు సమీక్షా సమావేశానికి హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. గుడ్‌మార్నింగ్ ధర్మవరం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రశంసించారని, ఒక సచివాలయానికి ప్రభుత్వం రూ.20 లక్షలు కేటాయించిందన్నారు. నెల రోజుల్లో స్థానిక ఎమ్మెల్యేలు 7 సచివాలయాలను సందర్శిస్తారని తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గానికి రూ.2 కోట్లు కేటాయించడం జరిగిందనిసీమ అభివృద్ధి నిధి క్రింద నియోజకవర్గంలో పనులు చేపట్టాన్నారు. ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి 15 రోజుల క్రిందట జిల్లా అభివృద్ధిపై సమీక్ష నిర్వహించడం జరిగిందని, పలు అబివృద్ధి పనులపై జిల్లా స్థాయిలో తీసుకోవాల్సిన నిర్ణయాలపై జాప్యం జరుగుతోందని, జాప్యాన్ని తొలగించి త్వరితగతిన అభివృద్ధి పనులు చేపట్టాల్సిన భాధ్యత అధికారులపై ఎంతైనా ఉందన్నారు. చిన్నపాటి సమాచార లోపం వల్ల కొన్ని పనలు పూర్తి కావడంలో ఆలస్యం అవుతోందని, దానిని అధిగమించి పనుల పూర్తిని వేగవంతం చేయాలన్నారు. కునతూరు లే ఔవుట్‌లో లెవలింగ్ చేసిన డ్రిల్స్ పెండింగ్ ఉందని, వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బత్తలపల్లి బైపాస్, సోలార్, ఆర్‌ఓఆర్, జిల్లెడు బండ, తుంపర్తి ల్యాండ్, ఎన్‌హెచ్ 42, నరేగా వర్క్స్, అంగన్‌వాడీ వర్కర్లు, తాడిమర్రి భూసమస్యలు, జలజీవన్‌మిషన్, వివిధ ప్రభుత్వ భవనాల నిర్మాణాల పురోగతి అమృత పథకం, చుక్కల భూములు, క్రాఫ్ ఇన్సూరెన్స్, నేతన్న పథకం, పలు సమస్యలను సమావేశం దృష్టికి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తీసుకువచ్చారు.

సామూహిక అత్యాచారం...!

- పోలీసుల నిర్లక్ష్యంతో మరోసారి మాన భంగం
- రెండు నెలలైనా జరగని న్యాయం
- ఎస్‌పి కార్యాలయంలో బాధితురాలి ఆక్రందన

స్పందనలో ఎఎస్‌పి రామకృష్ణప్రసాద్‌కు ఫిర్యాదు చేస్తున్న బాధితురాలు

పుట్టపర్తి, ఆగస్టు 08, ప్రభాతవార్త

ముగ్గురు మానవ మృగాలు అర్ధరాత్రి వేళ ఒంటరిగా ఉన్న తనపై పైశాచికంగా రెండు పర్యాయాలు మానభంగానికి ఒడిగట్టారని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి కార్యాలయం నందు ఒక మహిళ తన ఆక్రందనను వెలిబుచ్చింది. సోమవారం ఫిర్యాదుల దినోత్సవం సందర్భంగా ఎస్‌పి కార్యాలయం నందు ఎఎస్‌పి రామకృష్ణ ప్రసాద్ ముందు కన్నీటి పర్యాంతమై తన ఆవేదన వ్యక్తం చేసింది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. హిందూపురం మండలం కిరికెర పంచాయతీ మిట్టల్ కాలనీకి చెందిన డ్రైవర్, అతని భార్య 15 యేళ్ళగా అక్కడే నివాసం ఉంటున్నారు. పక్కనే ఉన్న సోమశేఖర్, అఖిల్, అక్కులప్ప కుటుంబ సభ్యులతో గత నెల 23వ తేదిన ఉదయం 8 గంటలకు చిన్నపాటి గొడవ జరిగిందని, అదే రోజు మధ్యాహ్నం 03:00 గంటలకు డ్రైవర్ భార్యను ఇంటి నుండి లాక్కొచ్చి తీవ్రంగా దాడి చేసినట్లు వాపోయింది. తన భర్త డ్రైవర్‌గా వృత్తిరిత్యా ఢిల్లీకి వెళ్ళడంతో ఒంటరిగా ఉన్న తనపై పై తెలిపిన ముగ్గురు రాత్రి 11 గంటల సమయంలో తలుపులు కొట్టి నిద్రిలేపి కత్తులతో బెదిరించి అత్యాచారం జరిపినట్లు ఆమె పేర్కొంది. ఈ విషయం తన భర్తకు ఫోన్ ద్వారా తెలియ జేశానని, మరుసటి రోజు ఉదయం 09:00 గంటలకు

మిగతా 4లో...

02ATP27.qxd:02ATP27.qxd 09/08/22 10:20 PM Page 1

నీరుగారుతున్న 'స్పందన' కార్యక్రమ లక్ష్యం..!

-డుమ్మా కొడుతున్న వివిధ శాఖల అధికారులు

ఉదయం 11:30 గంటల సమయంలో స్పందనలో ఐదుగురు అధికారులు మాత్రమే కనిపిస్తున్న దృశ్యం

ఉరవకొండ, ఆగస్టు 8 ప్రభాతవార్త : ప్రజా సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా నిర్వహిస్తున్న 'స్పందన' కార్య క్రమ లక్ష్యం హాజరుకాని, సమయ పాలన పాటించని కొందరు అధికారుల నిర్లక్ష్యం కారణంగా నీరుగారుతోంది. పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమానికి ఉదయం 10.30 గంటలకే అన్ని శాఖలకు చెందిన అధికారులు హాజరుకావాల్సి ఉండగా ఒక్కొక్కరు ఒక్కో సమయంలో గంట, రెండు గంటలు ఆలస్యం హాజరవ్వగా వివిధ శాఖల అధికారులు డుమ్మా కొట్టారు. ఉదయం 11:30 గంటల సమయంలో విలేఖరులు స్పందన కార్యక్రమానికి వెళ్లగా డిప్యూటీ తహశీల్దార్ గురుప్రసాద్, మండల పరిషత్ ఏఓ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, హార్టికల్చర్ అధికారి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మాత్రమే అక్కడ కనిపించారు. అనేక మంది వారికి వీలున్నపుడు ఇష్టారాజ్యంగా కార్యక్రమానికి హాజరై హాజరు పట్టికలో సంతకం పెట్టి వెళ్లిపోతుండగా, కొందరు అధికారులు తమ కార్యాలయ సిబ్బందిని పంపుతున్నారని మరికొందరు హాజరు కావడంలేదని స్పష్టమౌంది. ప్రతి శాఖకు చెందిన ఉద్యోగి స్పందన కార్యక్రమానికి కచ్చితంగా హాజరై ప్రజల విజ్ఞాపనలు తీసుకొని వాటిని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పదేపదే సూచిస్తున్నా ఇక్కడ అధికారుల్లో మాత్రం మార్పు కానరావడంతో లేదు. ఎవరేమి చెప్పినా మా రూటే సమరేట్ అన్నట్టు వ్యవహరిస్తుండటం విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు తీవ్రంగా స్పందించి స్పందన పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాల్సి ఉంది.

నిరుపయోగంగా మారిన నీటి ట్యాంకు..!

-నెలలు గడుస్తున్నా పట్టించుకోవడంలేదంటున్న స్థానికులు

నిరుపయోగంగా మారిన అంగన్‌వాడీ కేంద్రం ముందుగల నీటి ట్యాంకు

ఉరవకొండ, ఆగస్టు 8 ప్రభాతవార్త : పట్టణంలోని స్థానిక తలారి వీధిలోని అంగన్ వాడీ కేంద్రం ముందుగల నీటి ట్యాంకు (సిస్టర్న్ ట్యాంక్) నిరుపయోగంగా మారింది. బోరు వేసి మోటారు బిగించి ట్యాంకు ఏర్పాటు చేయించి చేతులు దులుపుకున్న అధికారులు, ప్రజాప్రతినిధులు గత కొన్ని నెలలుగా ట్యాంకు నిరుపయోగంగా మారినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ట్యాంకులోకి నీటి పంపింగ్ చేసే మోటారు పనిచేయడంలేదని దాన్ని మరమ్మతులు చేయించడానికి ఎవరూ చొరవ చూపడం లేదంటున్నారు. ప్రసుత్తం పట్టణంలో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొందని నెలకు ఒకటి రెండు సార్లు కూడా కుళాయిలకు నీటి సరఫరా జరుగడంలేదని నీటి ట్యాంకును వినియోగంలోకి తీసుకొస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కోరుతున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల్లో ఇప్పటికైనా కదలిక వస్తుందో లేదో వేచి చూడాల్సి ఉంది.

కోలాహలంగా పెద సరిగెత్తు, పానకాలు

-తులాభారాలిచ్చి మొక్కులు తీర్చుకొన్న వేలాది మంది భక్తులు

ఉరవకొండలోని ప్రసిద్ధ శ్రీ పెద్దలాలుస్వామి పీర్లను దర్శించుకొంటున్న భక్తులు

ఉరవకొండ, ఆగస్టు 8 ప్రభాతవార్త : హిందూ, ముస్లీంలు సామరస్యంగా జరుపుకొనే, మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే మోహర్రం వేడుకల్లో భాగంగా పెద్దసరిగెత్తు, పానకాల కార్యక్రమాలు సోమవారం ఉరవకొండ మండల వ్యాప్తంగా కోలాహలంగా జరిగాయి. ఉరవకొండ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని పీర్ల మసీదులను విద్యుత్ దీపాలతో శోభాయమానంగా తీర్చిదిద్దగా భక్తులు దేవుళ్ళను దర్శించుకొని చదివింపులు నిర్వహించారు. పట్టణంలోని 4వ వార్డు ఉప్పరగేరిలో ప్రసిద్ధి చెందిన శ్రీ పెద్ద లాలుస్వామి మసీదులో పెద్ద లాలూస్వామి, గాంధీచౌక్ ప్రాంతంలోని మసీదుల్లో వన్నూరుస్వామి, గురికాల స్వామి, కోట తదితర ప్రాంతాల్లో చేపదేవుడు, గాంధీ బజార్ ప్రాంతంలోని పెనుగొండ్లప్ప తదితర పీర్ల దేవుళ్ల మసీదులకు వందలాదిగా భక్తులు డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా వచ్చి పానకాలు సమర్పించి చక్కెర, బెల్లం తులాభారాలిచ్చి, చదివింపులు నిర్వహించి మొక్కులు తీర్చుకొన్నారు. మంగళవారం తెల్లవారుజామున పీర్ల చావిళ్ల ముందు వేసిన అగ్నిగుండాల్లో పీర్ల ప్రవేశం జరుగనుంది. సాయంత్రం పీర్లను ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు చివరి దర్శనం కల్పించిన అనంతరం ఊరేగింపులు లేకుండా మసీదుల వద్దే సాయంత్రం జలధి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా గుంతకల్లు డీఎస్పీ యు.నరసింగప్ప పర్యవేక్షణలో సీఐలు బి.శేఖర్, వి.హరినాథ్‌లు సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నారు.

చిన్నముష్టూరు గ్రామంలోని వన్నూరుస్వామి పీర్లు

కూలిన స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

-నింబగల్లు రా వాటర్ పంపింగ్ కేంద్రానికి విద్యుత్ సరఫరాకు చురుగ్గా చర్యలు

వార్త ప్రభావం

ఉరవకొండ, ఆగస్టు 8 ప్రభాతవార్త : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండల పరిధిలోని నింబగల్లు గ్రామంవద్దగల సీపీడబ్ల్యూఎస్ స్కీమ్ రా వాటర్ పంపింగ్ కేంద్రంవద్ద కూలిన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌ను అధికారులు తిరిగి ఏర్పాటు చేయించారు. అవి కూలిపోవడంచేత విద్యుత్ సరఫరా నిలిచిపోయి హెచ్ఎల్‌సీ కాలువ నుండి సమ్మర్ స్టోరేజీ ట్యాంకులకు నీటి పంపింగ్ ప్రారంభానికి వీలు లేకుండా పోయిన విషయం తెలిసింది. ఈ క్రమంలోనే 'వార్త'లో ఈనెల 6వ తేదీన 'నీటి పంపింగ్, నరాల్రాకు అంతరాయం సృష్టిస్తున్న విద్యుత్ సమస్య..!' అన్న శీర్షికన ప్రత్యేక కథనం వెలువడగా అధికారులు స్పందించారు. ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖల అధికారులు సమన్వయంతో కూలిపోయిన స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌ను జేసీబీ సాయంలో ఏర్పాటు చేయించి మరొకమారు గాలి వానలకు అవి కూలిపోకుండా కాంక్రీట్ బెడ్డింగ్ వేయించారు. మంగళవారం రా వాటర్ పంపింగ్ కేంద్రానికి విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడుతుందని వెంటనే నీటి పంపింగ్‌ను చేపడుతామని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ అంజుమన్ సఫ్రీన్ 'ప్రభాతవార్త'కు తెలిపారు.

నింబగల్లులోని రా వాటర్ పంప్‌హౌస్‌వద్ద భారీ వర్షాలకు పడిపోయిన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్న దృశ్యాలు

మొహరం సందర్భంగా గ్రామాల్లో ప్రత్యేక టీంలు : ఎస్ఐ శివ

బొమ్మనహాళ్, ఆగస్టు 8 ప్రభాతవార్త : మండల పరిధిలోని గ్రామాలను మూడు భాగాలుగా విభజించి మొహరం సందర్భంగా గ్రామాల్లో ఎటువంటి సంఘటనలో చోటు చేసుకోకుండా ముందస్తుచర్యల్లో భాగంగా టీంలను ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అనంతరం ఆయన విలకర్లతో మాట్లాడుతూ.. ప్రస్తుతం మొదటి టీం దర్గాహొన్నూర, గోవిందవాడ, బొల్లనగుడ్డం, కల్లుహొళ్ళ, కందేపల్లి, రెండో టీం కురవహళ్లి, చంద్రగిరి, సిద్ధరాంపురం, ఉంతకల్లు, మూడవ టీం దర్గాహొన్నూరు, సింగేపల్లి, దేవగిరి గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. మొహరం సందర్భంగాప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో పండుగజరుపుకోవడానికి జిల్లా ఎస్పీ పకీ ర్‌రప్ప ఆదేశాల మేరకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. కేటాయించిన గ్రామల్లో సిబ్బందిని ఏర్పాటు చేసి వారితోపాటు స్క్వాడును సైతం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందుకుగాను ప్రజలు సైతం సహకరించి ఎలాంటి చిన్న సంఘటన చోటు చేసుకున్నా గ్రామల్లోని గోడలపైగల పోలీసుల నెంబర్లకు సమాచారం ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. కొనగనహల్లి, బొమ్మనహాళ్, దర్గాహొన్నూరు, బొల్లనగుడ్డం గ్రామాల్లో కొంత మందిని తహశీల్దారు శ్రీనివాసులు వద్ద బైండోవర్ చేయించి మొహరంలో ఎలాంటి సంఘటనలో చోటు చేసుకోకుండా హెచ్చరికలు జారీ చేశామన్నారు. అతిగా మద్యం సేవించి ఇతరులకు ఇబ్బందికలిగేలా ప్రవర్తిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పచ్చని చెట్లను నరకడం అగ్నిగుండంలో వేయడం చట్టపరంగా నేరమని, ఎండిన చెట్లను మాత్రమే అగ్నిగుండంలో వేసి పర్యావరణ పరిరక్షణ చేయాలని, అందరూ బాధ్యతగా వ్యవహరిస్తే రాబోయే తరానికి మనమిచ్చే ఆస్తి అదేనని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు జమేదార్లు హనుమాన్‌నాయక్, శ్రీనివాసులు, కానిస్టేబుళ్లు రుద్ర, కృష్ణ, శివ, ఓబులేసు, అశోక్, రాజకుళ్లాయప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల పంపిణీ

బహుమతులు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయులు

బొమ్మనహాళ్, ఆగస్టు 8 ప్రభాతవార్త : మండల పరిధిలోని ఉద్దేహాళ్ గ్రామంలోగల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సోమవారం ఐకెపి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించినట్లు సిసి బాషాతెలిపారు. ప్రధానో పాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఆజాదికా అమృత్ ఉత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీల్లో చిత్రలేఖనం, ముగ్గులు, పెయింటింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు 1, 2, 3 బహుమతులు అందజేసి, ప్రశంసా పత్రాలు అందజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఉపాధ్యాయులు కె.నాగభూషణం, లక్ష్మిదేవి, నాగేంద్ర, షాషావలి, రామిరెడ్డి, ఆనిమేటర్లు తిప్పమ్మ, అంజలి, వెంకటలక్ష్మి, ఆంజినేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రిమి సంహారక వ్యవసాయ దుకాణం తనిఖీ

రికార్డులను తనిఖీ చేస్తున్న ఏఓ బాషా

బొమ్మనహాళ్, ఆగస్టు 8 ప్రభాతవార్త : మండల పరిధిలోని సింగేపల్లి పల్లి గ్రామంలోగల శ్రీలక్ష్మినరసింహస్వామి ఆగ్రో కెమికల్ దుకాణాన్ని మండల వ్యవసాయ అధికారి బాషా తనిఖీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రసాయనిక ఎరువులు కొనుగోలు చేసిన బిల్లులు, రైతులు కొనుగోలు చేసిన రికార్డులను తనిఖీ చేశానని, రెండు బిల్లులు సరిసమానంగా ఉన్నట్లు వారు తెలిపారు. రైతులకు ఆధార్‌కార్డు తప్పనిసరిగా అమలు చేయాలని ప్రస్తుతం క్రిమి సంహారక మందులు తక్కువగా ఉన్న వాటికి గడువు ముగిసిన ఎరువులను అమ్మరాదని, రైతుల నుంచి ఫిర్యాదులు వస్తే కచ్చితంగా వ్యవహరించాల్సి ఉంటుందని వారు తెలిపారు. దుకాణంలో తప్పనిసరిగా ధరల పట్టిక ఉండాలని, అందులో ఎరువుల ధరలు, నీలమందుల ధరలు, తప్పనిసరిగా ప్రదర్శించాలని దుకాణ యజమానికి సూచించారు.

ప్రతిభకు బహుమతులు ప్రధానం

విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తున్న నాయకులు

డి.హిరేహాళ్ ఆగస్టు 8 ప్రభాతవార్త : దేశ ప్రధాని నరేంద్రమోది ప్రవేశపెట్టిన అజాదికా అమృత్ మహోత్సవం కార్యక్రమం సందర్భంగ నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని విజయం సాదించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. సోమవారం డి.హిరేహాళ్ మండలం కూడ్లూరు పంచాయతీ పరిధలోని గొడిసెలపల్లి గ్రామ పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన చిత్రలేఖనంలో పలువురు విద్యార్థులు విజయం సాధించారు. డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో సిసి హనోకు ఎనిమిది రోజులు నిర్వహించిన పోటీలకు అనంతరం ప్రకటించిన విజయాలకు సంబందించి గ్రామ సర్పంచు రాళ్ళ రామలక్ష్మి ఆధ్వర్యంలో వైకాపా నాయకులు రాళ్ళ తిమ్మారెడ్డి, వైకాపా జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు రవీంద్రనాథ్‌రెడ్డిల చేతులు మీదుగా బహుమతులు పంపిణీ చేశారు. రాళ్ళ తిమ్మారెడ్డి జన్మదిన సందర్భ:గ ఆయన స్వంత ఖర్చులతో విజేతులైన విద్యార్థులకు వివిద కానుకలు బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, సచివాలయ సిబ్బంది, యానిమేటర్లు, వలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

అక్రమ కుళాయి కనెక్షన్లపై చర్యలు తీసుకోండి

-స్పందనలో విన్నవించిన ఉరగాద్రి మాదిగల సంక్షేమ సేవా సంఘం

ఉరవకొండ, ఆగస్టు 8 ప్రభాతవార్త : పట్టణంలోని అంబేద్కర్‌నగర్ తదితర ప్రాంతాల్లో విచ్చలవిడిగా వేస్తున్న అక్రమ కుళాయి కనెక్షన్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉరగాద్రి మాదిగల సంక్షేమ సేవా సంఘం సోమవారం పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ టి.గురుప్రసాద్‌కు వినతిపత్రం అందించింది. ఈ సందర్భంగా సంఘం నాయకులు కె.ఆంజినేయులు, యం.రామాంజినేయులు, యం.కేశవరాజు, యం.కె.రాజేంద్ర, ఎస్.ఆనంద్‌బాబు మాట్లాడుతూ నిబంధనల మేరకు ఆర్‌డబ్ల్యూఎస్ శాఖకు డిపాజిట్ డీడీలు కట్టకుండా, మేజర్ పంచాయతీ అనుమతులు తీసుకోకుండా ఇష్టారాజ్యంగా వేస్తున్న అక్రమ కుళాయి కనెక్షన్ల కారణంగా అంబేద్కర్ నగర్‌లో సిమెంటు, మట్టి రోడ్లు మొత్తం చిద్రమవుతున్నాయని వాపోయారు. అక్రమ కుళాయిలు వేయిస్తున్న, వేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మరెక్కడా అక్రమ కుళాయిలు ఏర్పాటు కాకుండా చూడాలన్నారు.

డిప్యూటీ తహశీల్దార్ టి.గురుప్రసాద్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ఘనంగా మొహరం వేడుకలు

డి.హిరేహాళ్ కోటలో కొలువుదీరిన పీర్లు

డి.హిరేహాళ్ ఆగస్టు 8 ప్రభాతవార్త : కోరిన కోర్కెలు తీర్చే పీర్ల స్వాములకు భక్తులు మొక్కులు తీర్చుకుంటూ తమను రక్షించు స్వామీ అంటూ మొహరం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం మండల కేంద్రమైన డి.హిరేహాళ్‌లో భక్తులు, ప్రజలు మొహరం సందర్భంగ పెద్దసరగత్తిని భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మండలంలోని నాగలాపురం, ఓబుళాపురం, కల్యం తదితర గ్రామాల్లో ప్రజలు, భక్తులు భక్తి శ్రద్ధలతో పెద్దసరగత్తి మొహరం వేడుకలు జరుపు కున్నారు. పీర్ల స్వాములకు పానకాలుమోసి బెల్లం తూగించి మొక్కలు తీర్చుకుని వేడుకల్లో పాల్గొన్న భక్తులకు ప్రసాదం పంచారు.

మొహరం ప్రశాంతంగ జరుపుకోవాలి : డి.హిరేహాళ్ ఎస్.ఐ.రామకృష్ణారెడ్డి మండల పరిధిలోని ఓబుళాపురం, నాగలాపురం, కల్యం, డి.హిరేహాళ్ తదితర గ్రామల్లో జరుగుతున్న మొహరం వేడుకలను పరిశీలించారు. ఈ నేపథ్యంలో మొహరం సందర్భంగా గ్రామాల్లో ఎలాంటి గొడవులకు తావివ్వరాదని ముల్లాసాబులకు, గ్రామ పెద్దలకు సూచించారు. ఆయా గ్రామాల్లో యువకులను పిలిపించి మొహరం వేడుకలను ప్రశాంతంగ జరుపుకోవాలి. ఎలాంటి చిన్న గొడవులకు తావివ్వకుండా జాగ్రత్తలు పాటించాలని ఆదేశించారు. గొడవలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఎస్.ఐ.హెచ్చరించారు. ఎ.ఎస్.ఐ.రాంమోహన్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో బందోబస్తు ఏర్పాటుచేసి ఎస్.ఐ. సిబ్బందికి తగిన జాగ్రత్తలు జారీచేశారు.

మొహరం వేడుకలను పరిశీలిస్తున్న ఎస్.ఐ. రామకృష్ణారెడ్డి

అకాల భారీ వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోండి

-తహశీల్దార్ కార్యాలయం ముందు సీపీఎం ధర్నా

తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

ఉరవకొండ, ఆగస్టు 8 ప్రభాతవార్త : మండలంలో ఇటీవల కురిసిన అకాల భారీ వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేసింది. పట్టణంలోని స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయం ముందు సోమవారం ఆ పార్టీ ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్, జిల్లా కమిటీ సభ్యుడు ఎ.రంగారెడ్డి, రైతు సంఘం నాయకులు బి.జ్ఞానమూర్తి తదితరులు మాట్లాడుతూ దాదాపు 10 రోజులపాటు కురిసిన భారీ వర్షాలతో మండలంలో వేరుశెనగ, మిరప, కంది, పత్తి ఇతరత్రా ఉద్యాన పంటలు బాగా దెబ్బతినడంతో రైతులు పెట్టుబడులతోపాటు దిగుబడులను కోల్పోవాల్సి వచ్చిందన్నారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను ఇప్పటివరకు రెవిన్యూ, వ్యవసాయ, ఉద్యానశాఖల అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేయకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ఆయా శాఖల అధికారులు స్పందించి పంటనష్టం అంచనావేసి బాధిత రైతులకు న్యాయమైన పరిహారం అందించకపోతే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ధర్నా అనంతరం డిప్యూటీ తహశీల్దార్ టి.గురుప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.మురళి, కె.వెంకటేశులు, బి.రవికుమార్, వి.వీరాంజినేయులు, కె.సిద్దప్ప తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్‌గా ఓడినా వార్డు సమస్యల పరిష్కారానికి కృషి

-వార్డు వాట్సప్ గ్రూపు క్రియేట్ చేసి, సమస్యలు పరిష్కారం

మున్సిపల్ కో-అప్షన్ సభ్యుడు అప్జల్

కళ్యాణదుర్గం, ఆగస్టు 8 ప్రభాతవార్త : అప్జల్ అధికారపార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మైనార్జీ నాయకుడు. గత మున్సిపల్ ఎన్నికల్లో 8వ వార్డు నుండి పోటీ చేసి, టిడిపి అభ్యర్థి చేతిలో ఓటమి చెందినా స్థానిక మంత్రి ఉషశ్రీచరణ్ మున్సిపాలిటీలో మైనార్టీ కోటా కింద కో-అప్షన్ అవకాశం కల్పించారు. వార్డులోని సమస్యలు తెలుసుకోవడానికి వినూత్న రీతిలో వార్డు వాట్సప్ గ్రూపు క్రియేట్ చేసి, ఎవరికి ఏ సమస్య వచ్చినా వాట్సప్ గ్రూపు ద్వారా తన దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేసారు. దీంతో 8వ వార్డులో వీధి దీపం వెలుగక పోయినా, చెత్త సేకరించే మున్సిపల్ కార్మికుడు ఏ ఇంటికి రాకపోయినా, వార్డులో వీధులు అపరిశుభ్రతగా ఉన్నా, డ్రైనేజీలు శుభ్రపరచకపోయినా, రోడ్లు మరమ్మత్తులు అవసరమైనా ఇలా ఒకటేమిటి ఏ సమస్యలను గ్రూపులో విన్నవించుకున్నా క్షణాల్లో స్పందించి తీర్చేస్తున్నారు. సమస్యను వెంటనే మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి అ సమస్యను వెంటనే తీర్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. భయ్యా మా వీధిలో రెండు రోజుల నుండి కొళాయిల్లో నీరు రావడం లేదంటే ఇదిగో మధ్యాహ్నం లోపున నీరువచ్చేస్తుందంటూ మెసేజ్ పెట్టడమే కాదు, నీరు వచ్చేలా కూడా చర్యలు తీసుకుంటున్నారు. అన్నా, మా వీధిలో డ్రైనేజీ శుభ్రపరచకుండా వారం రోజులైంది, కంపు వాసన వస్తోందంటే రేపు సిబ్బందిని పంపి శుభ్రం చేయిస్తానంటూ స్పందిస్తారు. ఈ విధానం వల్ల వార్డులో సమస్యలు తీరడంతో పాటు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ఇస్తున్న సర్వీసు వార్డు సభ్యుల మన్ననలే కాదు, పట్టణ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు.

తల్లిపాలు వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయి

కౌన్సిలర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

గుంతకల్లు టౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త

తల్లిపాలు బిడ్డకు వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయని రెండవ వార్డు కౌన్సిలర్ మెహరున్నీసాబేగం అన్నారు. సోమవారం స్థానిక బిటిపక్కీరప్ప కాలనీలోని అంగన్‌వాడి సెంటర్‌లో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన వెంటనే బిడ్డకు తల్లిపాలు పట్టాలన్నారు. 7నెలల వరకు పాలు తాగించడమే కాకుండా రెండు సంవత్సరాల వయసు వరకు ఇతర ఆహారంతో పాటు తల్లిపాలు అనుబంధ ఆహారంగా తీసుకోవడం బిడ్డకు ఆరోగ్యకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం నయోమీ, అంగన్‌వాడిటీచర్ మేరీ, ఆశావర్కర్ ప్రమీల, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కౌన్సిలర్‌ను ఘనంగా సన్మానించారు.

భక్తిశ్రద్ధలతో పీర్ల దేవుళ్లకు ప్రత్యేక పూజలు

-మొక్కుబడులు ఉన్న భక్తులు పానకాల సమర్పణ

పీర్లు దేవుళ్లకు ధూమ,దీపంతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం,ఆగస్టు 8 ప్రభాతవార్త : మొహరం సందర్భంగా పట్టణంలోని పలు పీర్లు చావడుల్లో భక్తులు పోటెత్తారు. ప్రత్యేకంగా అలకరించిన పీర్ల మజీదుల్లో పీర్లు దేవుళ్లకు భక్తులు చక్కెర చదివింపులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతేకాకుండా మొక్కుబడులు ఉన్న భక్తులు పానకాల బోనాలను భక్తి శ్రద్ధలతో తీసుకువచ్చి అలాయి గుండంకు ప్రదక్షిణలు చేసి, పీర్లు దేవుళ్లకు సమర్పించారు. మరికొందరు మొక్కుబడులు ఉన్న భక్తులు చిన్నారులకు చక్కెరతో తులాభారం నిర్వహించి మొక్కుబడులు తీర్చుకుని తమ పిల్లలను చల్లగా కాపాడాలని ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు కాళ్లకు గజ్జెలు కట్టి తప్పెట వాయిద్యాలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ సందడి చేసారు.కాగా అలాయి గుండంలో పెద్ద,పెద్ద మొద్దులు వేసి, మంటలు వేసి, భక్తులు అలాయిగుండం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు,

సామాన్యుడిగా వస్తున్నా... ఆశీర్వదించండి..గెలిపించండి

-పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి గైబువలి గోరంట్లలో ప్రచారం

పాత్రికేయులతో మాట్లాడుతున్న ఎంఎల్‌సి అభ్యర్థి గైబువలి

గోరంట్ల, ఆగస్టు 8 ప్రభాతవార్త : 2023లో జరగబోవు పశ్చిమరాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థిగా ఒక సామాన్యుడిగా మీ ముందుకు వస్తున్నా అందరూ ఆశీర్వదించి గెలిపించాలంటూ అభ్యర్థిస్తున్నారు గైబువలి. జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో తన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరాయుని ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టభద్రుల ఎంఎల్‌సిగా అఖండ మోజార్టీతో గెలిపిస్తే న్యాయమైన కోర్కెల సాధన కోసం నిరంతరం రాజీలేని పోరాటం చేస్తామని ఒక సామాన్య వ్యక్తిగా ప్రజా సేవ కోసం ఎన్నికల బరిలో దిగినట్లు ఆయన పేర్కొన్నారు. గైబువలి ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచారసభ సెక్రటరీగాను, యూత్ ఎడ్యుకేషన్ ఎంపా యిమెంట్ అండ్ వెల్‌ఫేర్‌సొసైటీ వ్యవస్థాపకులుగా పనిచేస్తున్నారు. ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం, కడప, కర్నూల్ జిల్లాల పరిధిలో పట్టభద్రుల నియోజకవర్గం శాసనమండలి ద్వారా ఎన్నికల బరిలో నిలిచానని ప్రతి ఒక్కరు ఆశీర్వదించి గెలిపించాలని తన ఎన్నికల ప్రచారంలో దూసుకపోతున్నారు. ఈ కార్యక్రమంలో జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటిపై జెండా ఎగురవేసి వందన స్వీకారంలో వైస్ ఎంపిపి

జెండావందనం కార్యక్రమంలో వైస్ఎంపిపి రామలక్ష్మమ్మ

గోరంట్ల, ఆగస్టు 8 ప్రభాతవార్త : భారతదేశ 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని మండల రెండవ వైస్ఎంపిపి రామలక్ష్మమ్మ తమవంతు బాధ్యత గా భారత ప్రధాని నరేంద్రమోడి ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం తన ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి వందన స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా

03ATP08.qxd:03ATP08.qxd 09/08/22 12:05 AM Page 1

కేజీబీవీ ఉద్యోగులపై చర్యలకు రంగం సిద్ధం

వార్త ప్రభావం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త బాల్య వివాహానికి హాజరైన ఉమ్మడి అనంతపురం జిల్లా కదిరి కేజీబీవీ ఉద్యోగులపై చర్యలు తీసుకోవడానికి జిల్లా సమగ్రశిక్ష అధికారులు రంగం సిద్ధం చేశారు. కదిరి కేజీబీవీలో పనిచేస్తున్న ఓ ఉద్యోగి తాజాగా పదో తరగతి పూర్తి చేసిన తన కుమార్తెకు జూన్ 22న బాల్య వివాహం చేసింది. ఇలాంటి వివాహం బాల్య వివాహ చట్టంకి విరుద్ధం అని అందరికి తెలుసు. అందులో కేజీబీవీలో పనిచేస్తున్న ఉద్యోగులకు బాగా తెలుసు. అయితే అదే కేజీబీవీలో పనిచేస్తున్న ఇన్‌చార్జ్ ఎస్‌వో, అకౌంటెంట్ మినహా మిగిలిన ఉద్యోగులు అందురూ హాజరై గిఫ్టులు అందజేసి ఫోటోలు దిగి, భోజనం తినడం జరిగింది. కేజీబీవీ ఉద్యోగులు ఆ బాల్య వివాహానికి హాజరైన ఫోటోలు సోషల్ మీడియా ద్వారా అదే నెల 26న జిల్లా సమగ్రశిక్ష అధికారుల దృష్టికి వచ్చాయి. వెంటనే దీనిపై జీసీడీవోతో విచారణ చేయించారు. అది బాల్య వివాహం అని, ఇద్దరు ఉద్యోగులు మినహా మిగిలిన ఉద్యోగులు అంతా ఆ వివాహానికి హాజరైనట్లు విచారణలో వాస్తవం అని తేలింది. విచారణ నివేదిక ఆధారంగా జిల్లా సమగ్రశిక్ష అధికారులు అదే రోజు షోకాజ్ నోటీసులు చేశారు. ఇదే విషయంపై ఆ మరుసటి రోజు వార్త దిన పత్రికలో కథనం ప్రచురి తం అయ్యింది. ఆ తర్వాత ఓ ప్రజా ప్రతినిధి అధికారులపై ఒత్తిడి చేయడంతో ఉద్యోగులపై చర్యలు తీసుకోవడానికి నిర్లక్ష్యం వహిస్తున్నారని ఈ నెల 8న వార్త దినపత్రికలో మరో కథనం ప్రచు రితం అయ్యింది. ఈ కథనానికి డీపీసీ కె.శామ్యూల్, ఏపీసీ కె.తిలక్ విద్యా సాగర్ స్పందించారు. అదే విధంగా బాల్య వివాహాలను ప్రోత్సహిస్తున్న కదిరి కేజీబీవీ ఉద్యో గులపై చర్యలు తీసుకోవాలని పలు సంఘాలు సోమవారం అనంతపురం జిల్లా కలెక్టర్‌కు స్పందనలో వేర్వేరుగా అర్జీలు ఇవ్వడం జరిగింది. ఇందుకు జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే చర్యలకు ఫైల్ పంపిం చాలని డీపీసీ, ఏపీసీలను ఆదేశించింది. అయితే ఆ ఉద్యోగులపై ఎలాంటి చర్యలు తీసుకు ంటారన్నది ఉత్కంఠంగా మారింది. కాగా ఆ ఉద్యోగులు తమ పై చర్యలు తీసుకోకుండా ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులతో అధికారులపై ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం. అయితే అధికారులు ఒత్తిళ్లకు తలోగ్గ కుండా ఉద్యోగులపై చర్యలు తీసుకుంటారా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.

డాబాలలో మద్యం జోరు.. అటువైపు కన్నెత్తి చూడని సంబంధిత అధికారులు

గార్లదిన్నె, ఆగస్టు 8 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని పలు గ్రామాలలో, మండలకేంద్రంలో జాతీయ రహదారికి సమీపంలో ఉన్నటువంటి దాబాలలో మద్యంజోరుగా ఏరులై పోరుతున్నా సంబంధిత అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూసిన టువంటి దాఖలాలు కనిపించడం లేదని పలువురు వాపోతున్నారు. ఇటీవల యువత ఎలాంటి వేడుకలు నిర్వహజంచుకోవాలన్నా డాబాలను ఆశ్రయిస్తూ కావలసినటువంటి మద్యాన్ని కొనుగోలు చేసుకుని అక్కడే మద్యం సేవించి కావాలసినటువంటి ఆహార పదార్థాలను ఆర్డర్లపై తెప్పించుకుని మద్యం సేవిస్తూ పుట్టిన రోజు వేడుకలు పెళ్లి వేడుకలు విజయోత్సవ సంబరాలు ఇలా అనేక రకాలైనటువంటి వేడుకలను ఇటీవల కాలంలో డాబాలలోని ఎక్కువ నిర్వహించుకోవడం జరుగుతోంది. అయితే ఎలాంటి అకేషన్ నిర్వ హించుకోవాలన్నా మద్యం లేని మాత్రం ఇలాంటి వేడుకలు నిర్వహజం చుకోకపోవడంతో అందరూ డాబాలనే ఆశ్రయిస్తూ మద్యం సేవించడం పరిపాటిగా మారుతోంది. అయితే ఎక్కడా జాతీయ రహదారి సమీపంలో ఉన్నటువంటి డాబాలలో మద్యం సేవించరాదు అనేటువంటి నిబంధన ఉన్నప్పటికీ ఇక్కడమాత్రం అలాంటివి చెల్లుబాటు కావడం లేదని బహిరంగంగా వినిపిస్తోంది. ఏది ఏమైనాప్పటికీ మద్యం సేవించి ద్విచక్ర వాహనాలతో ప్రయాణించే సమయంలో ఎన్నో ప్రమా దాలు జరిగినటు వంటి సంఘటనలు కూడా ఉన్నాయి. అయితే సంబంధిత శాఖ అధికారుల ఆధ్వర్యంలో డాబాలలో మద్యం నియం త్రిస్తారా లేదా అన్నది వేచి చూడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు నగదు పురస్కారం

అనంతపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం పట్టణం 1వ రోడ్డులో ఉన్న శ్రీపొట్టి శ్రీరాములు నగర పాలక సంస్థ ఉన్నత పాఠవాలలో చదివిన పూర్వ విద్యార్థులు (1963-64) ప్రతి ఏడాది పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థుల పరీక్ష ఫలితాలలో ప్రతిభా వంతులైన మొదటి మూడు స్థానాలలో నిలిచిన విద్యార్థులకు నగదు పుర స్కారములు గత 8 సంవత్స రాలుగా అందచేయనున్నారు. అదే క్రమంలో సోమవారం పాఠ శాల ఆవరణంలో ఇప్పటి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లి దం డ్రుల ఆధ్వర్యంలో పదవ తరగతి 2021-22 పరీక్షలలో ఉత్తీ ర్ణులైన వారిలో మొదటి స్థానం సాధించిన కొడవండ్ల సంజయ్‌కి రూ.5వేలు, 2వ స్థానం బాలమురళీకి 3వేలు, 3వ స్థానంలో ఇద్దరు ఆర్. కౌశిక్, దినేష్‌రెడ్డికి 2వేల చొప్పున నగదు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి కె.విజయ్ రాఘవన్ మాట్లాడుతూ.. రాబోవు రోజుల్లో కూడా ప్రతి సంవత్సరం నగదు బహుమతులు అందజే స్తామని విద్యార్థులకు తమ ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందని చెప్పారు. ఈ పాఠశాలలోనే కాకుండా అనంతపురం నగరం లో 10వ తరగతి ఫలితాల్లో మొదటి స్థానం వచ్చిన విద్యార్థికి తను స్వంతంగా 10వేలు రూపాయలు ఇస్తానని సభా ముఖంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డి.ప్రకాష్‌రావు, బి.నాగేంద్ర, బియస్. బీమ్‌రావు, సలీంబాషా, మొదలైన వారు పాల్గొన్నారు.

మొదటి స్థానం పొందిన విద్యార్థికి నగదు బహుమతి అందజేస్తున్న దృశ్యం

పూర్వపు విద్యార్థులు

75 ఏళ్ల జెండా పండుగ

- ఆజాదికా అమృత్ మహోత్సవాల సందర్భంగా
- శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం అభివృద్ధి అవలోకనం

ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ఎస్కేయూ, ఆగస్టు 8 ప్రభాతవార్త

75ఏళ్ల జెండా పండుగ.. జాతీయ భావం నిండగ.. రెపరెపలాడింది జెండా ఉపకులపతి మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి సాక్షిగా శ్రీకృష్ణదేవరాయల విశ్వ విద్యాలయములో విద్యార్థిని, విద్యార్థుళందరినీ భాగ్యములను చేసి దేశభక్తి గుండెల నిండా భారత్‌మాతాకీ జై అంటూ సగౌరవంగా తలెత్తి వందనం చేశారు. భారతీయుల ఐక్యమత్యానికి నిలువెత్తున ఇదర్శనం ఈ ఎండా జాతి జనుల గుండెల్లో నిలిచి తెలుగువారికి గర్వకారణమైన పింగళి వెంకయ్య రూపొందించిన జెండా ఆజాదీకా అమృత్ మహోత్సవ పండుగ సంబరంలో ఉల్లాసంగా, ఉత్సాహంగా ఈ జగతిలోనే స్వేచ్ఛగా చూడము చ్చటగా, సంబరాలను జరుపుకుని ఘనంగా స్వాగతం తెలుపుకొని మా దేహమంతా మూడు రంగుల జెండాను మధిలో నిలుపుకొని కులమతాల బేదాలు లేకుండా చేయి చేయి కలుపుకుని నా కన్న తల్లి భారతమాతకు జయజయహారతులు పట్టి త్రివర్ణ పతాకానికి త్రికరణ శుద్ధిగా వందనం చేశాం.

అనంతపురం పోలీస్ సబ్‌డివిజన్ పరిధిలో 30 యాక్టు అమలు

అనంతపురం క్రైం, ఆగస్టు 8 ప్రభాతవార్త

అనంతపురం పోలీసు సబ్ డివిజన్ పరిధిలో 30 పోలీస్‌యాక్టు అమలు లో ఉన్నందున అనంతపురం నగరంలోకానీ అనంతపురం పోలీస్ సబ్ డివిజ న్ పరిధిలోకానీ ఏ వ్యక్తులకు, కుల, మతాలకు, ఏ ఇతరసంఘటనలకు అనుకూలంగాకానీ లేదా వ్యతిరేకంగా కానీ ఎటువంటి సభలు సమావేశాలు, ఊరేగింపులు,ధర్నాలు జరుపరాదు. వ్యక్తుల దిష్టిబొమ్మలు కాల్చడం చేయరాదు. ఎవరైనా పై ఉత్తర్వులను ఉల్లంఘించిన యెడల వారిపైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సబ్ డివిజనల్ పోలీసు అధికారి హెచ్చరించారు.

స్పందన పిటీషన్లకు చట్ట పరిధిలో న్యాయం చేయండి

- జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం క్రైం, ఆగస్టు 8 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాఎస్పీ ఎ క్కీరప్ప ఆధ్వర్యంలో సోమ వారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన 96 పిటీషన్లను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన తమ బాధలు, సమ స్యలను స్వేచ్ఛగా చెప్పుకున్నారు. ప్రతి పిటీషనర్‌తో జిల్లా ఎస్పీ ముఖా ముఖి మాట్లాడి సమగ్రంగా సమస్యను విన్నారు. రస్తా వివాదాలు, కుటుంబ కలహాలు, అత్తరింటి వేదింపులు, తదితర సమస్యలపై పిటీషన్లు అంద జేశారు. చట్టపరిధిలో సమస్యలకు తక్షణమే పరిష్కా రంచూపాలని సంబంధి త పోలీసు అధికారులకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం దేవా చారి టబుల్ ట్రస్టు సహకారంతో భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు, తదితరులు పాల్గొన్నారు.

పిటీషన్లను స్వీకరిస్తున్న ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

శింగనమల ఎస్ఐగా సాగర్

శింగనమల, ఆగస్టు 8 ప్రభాతవార్త

శింగనమల నూతన ఎస్ఐగా సోమవారం సాగర్ బాధ్యతలు స్వీకరించారు. ఈయన ముదిగుబ్బ పట్నం స్టేషన్ నుంచి బదిలీపై శింగనమల ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ వంశీ కృష్ణ జిల్లా కేంద్రానికి బదిలీపై వెళ్లారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ సాగర్ మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా అసాంఘీక కార్యక్రమాలకుగానీ, మట్కా, గుట్కా, కర్ణాటక మద్యం వంటి వాటికి పాల్పడితే, సమాచారం తెలిస్తే తనకు సమాచారం అందించాలని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటామని ఆయన తెలిపారు.

ఎస్ఐగా బాధ్యతలు స్వీకరిస్తున్న సాగర్

ఎన్‌హెచ్‌ఎఫ్‌డిసి కింద విభిన్న ప్రతిభా వంతులకు రుణాల మంజూరు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులకు జాతీయ దివ్యాంగుల ఆర్థికాభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సహాయ సంస్థ వారి ఆధ్వర్యంలో 100 మంది లబ్దిదారులకు లక్ష నుంచి 5 లక్షల వరకు స్వయం ఉపాధి కింద వివిధ పథకములకు నేరుగా రుణాలు మంజూరుకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మేనేజర్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఇతర వివరాలకు 08554-232380కు సంప్రదించాలన్నారు.

వివాహానికి ఆర్థిక సహాయం

-తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు

శింగనమల, ఆగస్టు 8 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆనందరావు పేట గ్రామానికి చెందిన వెలుగు రత్నమ్మ-నాగేంద్ర కుమారుడు నగేష్ వివాహానికి సోమవారం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషకరమని, వారి వైవాహిక జీవితం ఆనందంగా సుఖసంతో షాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆనందరావు పేటగ్రామ నాయకులు పక్కీరప్ప, భాస్కర్, దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, దేరంగుల శంకరయ్య, బెస్త నారాయణ స్వామి, పుల్లయ్య, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందిస్తున్న దండు శ్రీనివాసులు

ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా విద్యార్థులకు కాంపిటీషన్స్

అనంతపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త బ్యూరో

స్వాతంత్ర్యం పొంది 75 సంవత్సరాలు అయిన సందర్భంగా భారత ప్రబుత్వం ఆజాదికా అమృత్ మహోత్సవ్ అనే కార్యక్రమంలో బాగంగా హర్ ఘర్ తిరంగా అనే కార్యక్రమంను రాష్ట్ర మంతటా నిర్వహించుట ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు వైఎటి డిపార్ట్ మెంట్ చొరవ తీసుకుని ఆగస్టు 2 నుంచి ఆగస్టు 15 వరకు కార్యక్రమాల షెడ్యూల్‌ను రూపొందించింది. ఆ షెడ్యూల్‌లో భాగంగా రాష్ట్ర పురావస్తు,ప్రదర్శన శాలల శాఖ, అనంతపురం ఆధ్వర్యంలో సోమవారం నెహ్రూ మన్సిపల్ హైస్కూల్, అనంతపురం విద్యార్థులకు డ్రాయింగ్ కాంపటీషన్ నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు.

ఆజాదికా అమృత్ మహోత్సవంలో స్వాతంత్ర్య వేడుకలను ప్రదర్శిస్తున్న దృశ్యం

తొలగించిన పింఛన్లను వెంటనే పంపిణీ చేయాలి

ఎంపిడిఓకి వినతిపత్రం అందిస్తున్న సిపిఐ నాయకులు

.శింగనమల, ఆగస్టు 8 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా తొలగిం చిన సామాజిక పింఛన్లను వెంటనే పంపిణీ చేయాలని సిపిఐ మండల కార్యదర్శి తరిమెల రా మాంజినేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలకేంద్రంలోని సిపిఐ కార్యాలయం నుంచి తహశీల్దారు కార్యాలయం వరకు ర్యాలీగా బయల్దేరి ఎంపిడిఓ నిర్మలాకుమారికి వారు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుపేదల పాలి ట ఆసరాగా ఉన్న వృద్దా ప్య, వికలాంగుల, వితంతు, డప్పు కళాకారుల, వృత్తి కళాకారులు పింఛన్లు సాకులు చూపి తొలగించడం సరైన పద్దతికాదని ప్రభత్వం వెంటనే స్పందించి అర్హులైన లబ్దిదారులకు తిరిగి పింఛన్లు పంపిణీ చేయాలన్నారు. ఉపాధిహామీ పనులు చేసి నెలలు గడస్తున్నా ఇంత వరకు కూలీల డబ్బులు అందక ప్రజలు అవస్థలు పడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయ కులు లక్ష్మి రంగయ్య, ఓబిరెడ్డి, రామ్మోహన్, ఆదినారాయణ, కోనప్ప, వెంకట రమణ, రమేష్, రవి, శంకర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

.గ్రామ పంచాయితీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే నిధులు విడుదల చేయాలి

- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్

అనంతపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త బ్యూరో

.గ్రామీణాభివృద్ధిలో భాగంగా పంచాయితీలకు తక్షణమే నిధులు విడుదల చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. నగరంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జగదీష్‌తోపాటు జిల్లాకార్యదర్శి జాఫర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థలను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిం దని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఆర్థిక సంఘం నిధులను సీఎం జగన్ పక్కదారి పట్టించాడని దుయ్యబట్టారు. గ్రామాల్లో తాగునీటి మోటార్ల మరమ్మత్తులకు సైతం నిధులు లేకపోవడంతో ఆయా గ్రామ పంచాయితీల సర్పంచులు అప్పులు చేసి మోటార్లు మరమ్మత్తులు చేయిస్తున్నారని ఏకరువు పెట్టారు. రాజ్యాంగంలో 73, 74 అధికారాలను సవరించినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అభివృద్ధి మోసం లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నారాయ ణస్వామి, మల్లికార్జున, కార్య వర్గ సభ్యులు నారాయణస్వామి, శ్రీరాములు, లింగమయ్య, రంగయ్య, కేశవరెడ్డి, రమణయ్య, గోపాల్, వీంభద్రయ్య స్వామి, రాజేష్, సతోష్, చిరంజీవి, పెద్దయ్య , నాగార్జున, పద్మావతి, అమీన, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్

బాల్య వివాహాలను ప్రోత్సహిస్తున్న కేజీబీవీ ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలి

- అనంతపురం జిల్లా కలెక్టర్‌కు పలు సంఘాలు వినతి

జిల్లా కలెక్టర్, జెసిలకు వినతిపత్రాలు అందజేస్తున్న నాయకులు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త

బాల్య వివాహాలను ప్రోత్సహిస్తున్న ఉమ్మడి అనంతపురం జిల్లా కదిరి కేజీబీవీ ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత దళిత, గిరిజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డా.మనవల ఆంజినేయులు, ఏఐఎస్ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్.అబ్దుల్ ఆలం, విహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఓ.పెద్దన్న సోమవారం అనంతపురం జిల్లా కలెక్టరేట్ రెవెన్యూ భవన్‌లో జరిగిన స్పందనలో జిల్లా కలెక్టర్ యస్. నాగలక్ష్మికి వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ...కదిరి కేజీబీవీలో పని చేస్తున్న ఓ ఉద్యోగి కుమార్తె (తాజాగా జరిగిన పదో తరగతి పరీక్షల్లో పాస్ అయ్యిం ది)కు జూన్ 22న బాల్య వివాహం చేయడం జరిగింది. ఈ వివాహానికి ఆ కేజీబీవీలో పనిచేస్తున్న ఇన్‌చార్జ్ ఎస్‌వో, అకౌంటెంట్ మినహా మిగిలిన ఉద్యోగులు అంతా హాజరై, గిఫ్టులు ఇచ్చి, ఫోటోలు దిగి, భోజనం తిని రావడం జరిగిందన్నారు. ఆ ఫోటోలు సోషల్ మీడియా ద్వారా అదే నెల 26న జిల్లా సమగ్రశిక్ష అధికా రుల దృష్టికి వచ్చిందన్నారు. అధికారులు వెంటనే స్పందించి జీసీడీవో ద్వారా విచారణ చేయించారన్నారు. బాల్య వివాహానికి ఇన్‌చార్జ్ ఎస్‌వో, అకౌంటెంట్ మినహా మిగిలిన ఉద్యోగులు అంతా హాజరై నట్లు వాస్తవమే అని తేలిందన్నారు. ఆ నివేదిక ఆధారంగా ఆ ఫోటోలుని ఏడుగురు ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారన్నారు. అయితే ఉద్యోగులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఓ ప్రజా ప్రతినిధి ద్వారా అధికారులపై ఒత్తిడి చేయిస్తున్నా రన్నారు. కావున బాల వివాహాలను ప్రోత్సహిస్తున్న కేజీబీవీ ఉద్యోగులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు జిల్లా కలెక్టర్ స్పందించి తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ నాయకులు వసోరప్ప, ఏఐఎస్ఏ నాయకులు పవన్ కళ్యాణ్, రాజు, శాంత కుమార్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వయోజన విద్యాశాఖ డీడీ బాధ్యతలు స్వీకరణ

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ (ఎఫ్ఏసీ)గా యం.వెంకట సుబ్బారెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో కర్నూల్ జిల్లా డీడీ ఇన్‌ఛార్జ్ డీడీగా పనిచేస్తుండేవారు. అయితే అనంతపురం జిలాన్ల కార్యాలయంలోనే ఏడీగా పనిచేస్తున్న యం.వెంకట సుబ్బారెడ్డికి డీడీ (ఎఫ్ఏసీ)గా బాధ్యతలను అప్పగిస్తూ ఆ శాఖ డైరెక్టర్ సూర్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. అందులో భాగంగా ఆయన సోమవారం జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన డీడీకి ఏడీలు, ఏపీవోలు, పలువురు సూపర్‌వైజర్లు శుభాకాంక్షలు తెలియజేశారు.

నూతన డీడీ ఉద్యోగ ప్రస్థానం : వయోజన విద్యాశాఖ డీడీ (ఎఫ్ఏసీ) యం.వెంకట సుబ్బారెడ్డిది సొంత ఊరు కడప. ఈయన 1996 డీఎస్సీ ఫస్ట్ బ్యాచ్‌లో ఎస్జీటీగా ఎంపికై అక్టోబర్ 26న టీచర్‌గా ఉద్యోగంలో చేరారు. ఆ తర్వాత మండల లిట్రసీ ఆర్గనైజర్ (ఎంఎల్‌వో)గా కడప అర్బన్,రూరల్‌లో విధు లు నిర్వర్తించారు. 2011 జనవరిలో సూపర్‌వైజర్‌గా బదిలీ అయ్యారు. ఇలా విద్యాశాఖ నుంచి వయోజన విద్యాశాఖకు బదిలీ అయిన ఉద్యోగులలో ఏపిలోనే ఈయన మొదటి వ్యక్తి. 2011 జనవరి 22 నుంచి ఐదేళ్ల తర్వాత కర్నూల్ జిల్లా ఆదోని డివిజన్‌కు బదిలీ అయ్యారు. ఆ తర్వాత 2017 ఏప్రిల్ 4న ఏపీవోగా నంద్యాల డివిజన్‌లోనే మూడేళ్లు పని చేసిన తర్వాత 2019 జూన్ 12న కడప జిల్లాకు బదిలీ అయ్యారు. 2019లో డిసెంబర్ 4న ఏడిగా పదోన్నతి పొంది అక్కడే డీడీ (ఎఫ్ఏసీ)గా విధులు నిర్వర్తిస్తూ ఈ ఎడాది జూన్ 30న అనంతపురం జిల్లాకు ఏడీగా బదిలీ అయ్యారు. ఈయనే డీడీగా ఈనెల 8న బాధ్యతలు స్వీకరించారు. భార్య, ఇద్దరు పిల్లలున్నారు. ఇంకా ఐదేళ్ల సర్వీస్ వుంది.

త్వరలో న్యూ ఇండియా లిట్రసీ ప్రోగ్రాం : వయోజన విద్యాశాఖలో త్వరలో న్యూ ఇండియా లిట్రసీ ప్రోగ్రాం వస్తుందని ఆ శాఖ డీడీ యం.వెంకట సుబ్బారెడ్డి తెలిపారు. అందువలన సూపర్‌వైజర్లు తమకు కేటాయించిన మండలాల్లో ఎంపిడివోల సహకారంతో ఇతర శాఖల సహకారంతో 15 నుంచి 50 సంవత్సరాల మధ్య గల చదువు రాని నిరాక్షరాసులను గుర్తించడానికి సర్వే చేయాలన్నారు. పది మందికి ఒక టీచర్, ఒక వాలంటీర్‌ను మ్యాపింగ్ చేయా లని, వీరికి సెంటర్ ఎక్కడ పెట్టాలి అనే అంశాలపై కూడా సర్వే చేయా లని డైరెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 6న అందరి సూపర్‌వైజర్లు, ఏపీవోలు, ఏడీకి విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశామన్నా రు. ఈ ప్రోగ్రాం అమలు కావడానికి మరి కొంత ఇంకా ఆలస్యం అయితే సూపర్‌వై జర్లు ఒక గ్రామాన్ని దత్తత తీసుకొని సంబంధిత శాఖల సహకా రంతో నిరాక్షరాసులను అక్షరా స్యులుగా తీర్చిదిద్దాలని, ఈ కార్యక్రమానికి కావాల్సిన మెటీరియల్ కూడా సిద్ధంగా వుందన్నారు. సూపర్‌వైజర్లకు సర్వే- దత్తత విధులు, ఇద్దరు ఏపీవోలలో ఒకరికి అకౌంటెంట్, మరొకరికి సూప ర్‌వైజర్ల మానిటరింగ్, ఏడీకి కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ విధులు కేటాయిం చామన్నారు. డీడీ కూడా జిల్లా స్థాయిలో పర్య వేక్షిస్తారని తెలిపారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న డీడీ వెంకట సుబ్బారెడ్డి

నవ్వి పోదురు గాక మాకేటి సిగ్గు ?

నిత్యావసర సరుకుల పంపిణీలో అవకతవకలు

అనంతపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో నిత్యావసర సరుకుల పంపిణీ అస్తవ్యవస్తంగా మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంచార పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యవసర సరుకులను పంపిణీ చేయించాల్సిన అధికారులు చోద్యం చేస్తున్నారు. దీంతో కొందరు డీలర్లు ఆడింది ఆట పాడింది పాటగా మారిందన్న విమ్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల ప్రభాత వార్తలో ఈసారైనా బండి కదిలేనా అన్న శీర్షికన ప్రస్తుతమైన కథనానికి అధికార యంత్రాంగం ఆలస్యంగా స్పందించింది. తాడిపత్రి పట్టణంలో అంబా భవాని వీధికి సమీపంలో ఉన్న నిత్యావసర ధరల దుకాణం తనిఖీ చేసినందుకు వెళ్లిన రెవిన్యూ అధికారులకు జరుగుతున్న తంతు చూసి తల కొట్టేసినట్టైంది. ఒక వినియోగదారునికి రావాల్సిన 35 కేజీల బియ్యానికి బదులుగా కేవలం 25 కిలోల లోపు ఉండే పరిమాణం గల బియ్యం ఇవ్వడం పట్ట అధికార యంత్రాంగం సీరియస్‌గా తీసుకుంది. వాస్తవంగా నిత్యవసర సరుకులు మొబైల్ డిస్పెన్స్ యూనిట్ ఆపరేటర్ ద్వారా పంపిణీ చేయాల్సి ఉండగా ఆపరేటర్‌కు సంబంధించిన టువంటి వెలిముద్రలు వేయించుకుని నిత్యావసర ధరల దుకాణం వద్ద సరు కులు పంపిణి చేస్తున్నట్లు రెవిన్యూ అధికారులు గుర్తించారు. చాలి మం ది డీలర్లపై చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధం చేశారు. కాకపోతే తాడి పత్రి లో సీజ్ చేయబడిన డీలర్ అవకతవకలపై ప్రశ్నించిన మహిళలను సైతం పరుష జాలంతో దూషిస్తున్నట్లు ఆ పదజాలంను ఎవరితో చెప్పుకోలేక మహి ళలు ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం. ఇప్పటికైనా అధికార యం త్రాంగం సంచార పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ చేసే తూకాల్లో మోసాలకు అవకతవకలకు ఉండదని వినియోగదారులు ప్రజా సంఘాలు అభిప్రాయపడుతున్నాయి.

సీజ్ చేస

పార్టీలకతీతంగా సంక్షేమపథకాలు అందించాం - ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

బత్తలపల్లి, ఆగష్టు 8 ప్రభాతవార్త

రాష్ట్రంలో పార్టీలకతీతంగా సంక్షేమపథకాలు అందించిన ఘణత ఒక్క వైకాపా ప్రభుత్వంతోనే సాధ్యమయ్యిందని ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని నల్లబోయినపల్లి గ్రామంలో గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మాజీ సర్పంచు గోళ్లపల్లి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ ప్రతి వీధిలోనూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం నుండి అందిన లబ్ధిని వివరించారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమపథకాలు అందించామన్నారు. ఈ మూడేళ్లలో రూ. 1.50లక్షల నుండి రూ. 2లక్షల వరకు అర్హులైన ప్రతి కుటుంభానికి లబ్ధి చేకూరిందన్నారు. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా 500లకు పైగా రోగాలకు ఉచిత వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఆర్బీకేల ఏర్పాటుతో రైతులకు మెరుగైన వ్యవసాయ సేవలు, సలహాలు అందిస్తున్నట్లు తెలిపారు. సచివాలయం, వాలంటీర్ వ్యవస్థల ఏర్పాటుతో ఇంటివద్దకే పాలన అందించ గలుగుతున్నామన్నారు. ఇంతటి సంక్షేమపథకాలు అందిస్తున్న మన ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆదరించి ముఖ్యమంత్రిని చేసుకునే బాధ్యత మనమీదే వుందన్నారు. అనంతరం ప్రజల నుండి సమస్య లను తెలుసుకుంటూ వాటని పరిష్కరించాలంటూ అధికారులను ఆదేశిం చారు. తాగునీటి పైపులైను ఏర్పాటు చేయాలని, డ్రైనేజీల నిర్మాణం, సిమెం టురోడ్లు ఏర్పాటు చేయడం, విద్యుత్ సరఫరా సక్రమంగా వుండేలా చూడా లని గ్రామస్థులు విన్న వించా రు. ఎస్టీ కాలనీలో ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మించాలని కోరారు. అనంతరం వాలంటీర్లు, సచివాలయ సిబ్బం దితో సమా వేశమై ప్రజలకు ప్రభుత్వ పథకాలు మరింత చేరువ య్యేలా పనిచేయాలన్నారు. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి నాడు, నేడు పనుల ప్రగతిని, విద్యార్థులకు అందుతున్న విధ్యను పరిశీలి ంచారు. ఈ కార్యక్రమంలో ఏపి కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, జిల్లాపరి షత్ వైస్ చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్‌రెడ్డి, మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ గోళ్లపల్లి రామక్రిష్ణారెడ్డి, వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, తహశీల్దార్ యుగేశ్వరీదేవి, ఎంపిడిఓ వెంకటచలపతి, ఏఓ ఓబిరెడ్డి, పిఆర్ ఏఈ రమణయ్య, ట్రాన్స్‌కో ఏఈ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నుండి సమస్యలు తెలుసు కుంటున్న ఎంఎల్ఏ కేతిరెడ్డి

జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు - ఎమ్మెల్యే డా. తిప్పేస్వామి

అమరాపురం ఆగస్టు 8 ప్రభాతవార్త)

రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వం ద్వారా ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పేర్కొ న్నారు. మండల పరిధిలో తమ్మిడేపల్లి-1 గ్రామ సచివాలయ పరిధిలో తమ్మి డేపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమం స్థానిక సర్పంచ్ గిరిజమ్మ, సదానందగౌడ్ అధ్యక్షతన ఎంపీడీవో మునిస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్య క్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యేతో పాటు రాష్ట్ర వక్కలిగి కార్పొరేషన్ చైర్మన్ నళినిరంగేగౌడ్, తశీల్దార్ సురేష్‌కుమార్, ఏఓ మంజునాథ్ డైరెక్టర్లు వీరకేతరాయ, రాజేశ్వరీ శంక ర్‌రెడ్డి, గగన్న, చిక్కన్న, జెడ్పీటీసీ స్వారక్క నరసింహామూర్తి, ఎంపీపీ కెంకెర వీరన్న, వైస్ ఎంపీపీలు శివరం కృష్ణమూర్తి లతితమ్మలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక ప్రజల నుంచి వినతులను సీ ్వకరించి సంబంధిత శాఖలకు సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అదే విధంగా బిసి కాలనీ యందు సరైన రోడ్డు సౌకర్యంలేక చాలా ఇబ్బందులు పడు తున్నా మని సీసీ రోడ్డు వేసి రోడ్డు సౌకర్యం కల్పించాలని కాలనీ వాసులు విన్న వించారు. విద్యుత్‌తోపాటు ఇతర మౌళిక వసతులను కల్పిం చాలని ఎమ్మెల్యేకు ప్రజలు విన్నవిరారు. అనంతరం ఎమ్మె ల్యే మాట్లాడుతూ మడక శిర నియోజకవర్గంలోని అన్ని చెరు వులకు సాగునీరు అందించి రైతులకు మేలు కలిగే కార్యక్రమా లు చేపడుతామన్నారు. ప్రతి ఇం టికి అ మ్మవడి, జగన్నతోడు, జగనన్న చేయూత, జగనన్న విద్యా దీవెన తదితర పథకాల ద్వారా లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ప్రసాద్, జేకె. మూర్తి, దేవరాజ్ యాదవ్, సర్పంచ్ తో ప్పస్వామి, జితేంద్ర, చిత్తయ్య, గోవిందప్ప, శివలింగప్ప, ఎంపీటీసీలు హ నుమంతరాయ, నాయకులు త్రీలోక్, తిప్పేస్వామి, వీరలింగ, శివకుమార్, డీలర్ల సంఘం ఉపాధ్యక్షులు మంజునాథ్, గ్రామ కార్యదర్శి శర్మలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

ఆగస్టు 15 నాటికి నాస్ స్టార్టెడ్ ఇళ్లకు ముగింపు పలకండి - జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

అనంతపురం (కలెక్టరేట్), ఆగస్టు 8 ప్రభాతవార్త

జగనన్న నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద మంజూరైన ప్రతి ఇల్లూ ఆగస్టు 15 నాటికి గ్రౌండింగ్ అయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. నాన్ స్టార్టెడ్ ఇళ్ల సంఖ్య సున్నా చేయాలని ఎన్నాళ్లుగా చెబుతున్నా ఏదో ఒక కారణంగా అక్కడక్కడ ఇళ్లు ప్రారంబానికి నోచుకోవడం లేదన్నారు. లబ్దిఆరులకు అవగాహన కల్పించడం, ఇళ్లు ప్రారంభించడం వల్ల లాభాలు వివరించడం ద్వారా జిల్లాలో నాన్‌స్టార్టెడ్ విభాగంలో ఉన్న ఇళ్లన్నింటికీ పునాదులు పడేలా చూడాలన్నారు. ఇళ్ల పట్టాదారుల్లో స్వయం సేవా సంఘాల్లోని మహిళలకు రూ.30వేలు వరకు రుణం మంజూరు చేసే కార్యక్రమంపై లబ్దిదారుల్లో అవగాహన కల్పించా లన్నారు. అదే విధంగా ప్రధాన మంత్రి గ్రామీణ ఆవాస్ యోజన పథకం కింద జిల్లాకు మంజూరైన 5300 ఇళ్ల గ్రౌండింగ్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు.

.సేవలున్నా..సేవా లోపం రానివ్వద్దు.. : జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ : మొహరం, రెండవ శనివారం, స్వాతంత్ర్య దినోత్సవాల వల్ల ఈ వారంలో సెలవు రోజుల్లో ఎక్కువగా ఉన్న కారణంగా ప్రజలకు అందించే సేవల్లో ఇబ్బందులు లేకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా స్పందన అర్జీలు నిర్ణీత కాల పరిమితి దాటకు ండా చూడాలన్నారు. ఇళ్ల పటా ల పంపిణీ, పాల శీతలీకరణ కేంద్రాల నిర్మాణాల కోసం భూ సేకరణ కార్యక్ర మాన్ని వేగవం తం చేయాలని ఆర్డిఓలను ఆదేశిం చారు. రీ సర్వే జరుగు తున్న గ్రామాల్లో పెండింగ్‌లో మ్యూ టేషన్లు పూర్తిచేసిన తర్వాతే డ్రోన్ల ద్వారా సర్వే చేపట్టాలని తహశీల్దారును ఆదేశించారు. సోమవారం మధ్యా హ్నం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నుంచి వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్‌లు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆన్సెట్ సీఈఓ కేశవ నాయుడు, డామా పిడి వేణు గోపాల్‌రెడ్డి, పంచాయితీ రాజ్ ఎస్ఇ భాగ్య రాజ్, డిపిఓ ప్రభాకర్‌రావు, డిఎస్ఓ శోభారాణి, మెప్మా పిడి విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

రాజు మంచోడైతే..రాజ్యం సుభిక్షం

- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కేతిరెడ్డితో రైతులు

పెద్దపప్పూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త

జగన్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి వర్షాలు బాగా కురుస్తున్నాయని బీడు వారిని భూమి పంటపొలాలుగా మారాయని, డ్యాములు నిండుకుండను తలపిస్తుండడంతో ధైర్యంగా పంటలు సాగుచేసుకుంటున్నామని మండల లోని కొట్టాలపల్లి, సుంకేసులపల్లి రైతులు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డితో అన్నారు. రాజు మంచివాడైతే రాజ్యం సుభిక్షంగా వుంటుందన్న చందంగా జగన్ పరిపాలన సాగుతోందన్నారు. మండలంలోని కొట్టాలపల్లి, సుంకేస ులపల్లి గ్రామాల్లో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా గ్రామాల్లోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కుటుంబానికి లబ్ది చేకూర్చిన సంక్షేమ పథకాల వివరాలు తెలియచేశారు. వాలంటీర్లు బాగా పనిచేస్తున్నారా అంటూ అడిగి తెలుసుకున్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పథకాలు నేరుగా ఇంటికి చేరుతున్నాయన్నాని గ్రామస్తులు ఆయ నకు తెలియచేశారు. ముందుగా ఆయనకు గ్రామంలోని వైకాపా నాయ కులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. పలువురు గ్రామస్తులు ఆయనను ఆప్యాయంగా ఇంటిలోకి ఆహ్వా నించారు. పలువురు గ్రామసు ్తలు గ్రామ సమస్యలపై ఆయ నకు వివరించారు. గ్రామ సమ స్యలను పరిష్కరించి గ్రామా భివృద్ధికి పాటుప డతా నని ఆయన గ్రామసు ్తలకు హామి ఇచ్చారు. ఈ కార ్యక్ర మంలో ఎంపిపి రామ్మూ ర్తిరెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి, జెడ్‌పి టిసి రమాదేవి, జిల్లా పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి రవిప్ర సాద్‌రెడ్డి, అశ్వ త్థం ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, రమేష్‌రెడ్డి, జూటూరు ఎంపిటిసి అనిల్ కుమార్‌రెడ్డి, యోగే శ్వ ర్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, రాంబాబు, మహేశ్వ ర్‌రెడ్డి, అశోక్, రామానాయుడు, ప్రసాద్ నాయుడు, నారాయణ స్వామి, గంగిరెడ్డి, రాజశే ఖర్‌రెడ్డి, పురుషోత్తం, కమ లాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

ప్రతి పౌరుడు దేశభక్తిని పెంపొందించుకోవాలి

- ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్, డిఎస్‌పి మున్సిపల్ చైర్మన్ - ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగార్యాలీ

ధర్మవరం, ఆగస్టు 8 ప్రభాతవార్త

భారతదేశంలో ప్రతి పౌరుడు దేశభక్తిని పెపొందించుకోవాలని ఆర్డిఓ తిప్పే నాయక్, డిఎస్పీ రమాకాంత్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, మున్సిపల్ చైర్‌పర్సన్ లింగంనిర్మలలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా భారీ ర్యాలీని ఆర్డిఓజ ఎండా ఊపి ప్రారం భించారు. ఈ ర్యాలీలో 225 అడుగులుగల జాతీయ జెండాను పట్టణ పుర వీధుల గుండా నినాదాలు చేస్తూ, ప్రజలకు దేశ భక్తిపట్ల అవగాహన కల్పిం చారు. పొట్టి శ్రీరాములు సర్కిల్ అంబేద్కర్ సర్కిల్, గాంధీ సర్కిల్ వద్ద మానవ హారంగా ఏర్పడి దేశ భక్తి ప్రాధాన్యతను వివరించారు. ప్రభుత్వ అధికారులతోపాటు సచివాలయ ఉద్యోగులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది జాతీయ జెండాలు చేత పట్టుకుని ర్యాలీ నిర్వహజంచిన దృశ్యం ప్రజలందరినీ ఆకట్టు కుంది. అనంతరం ఆర్డిఓ తిప్పేనాయక్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, డిఎస్పీ రమాకాంత్, మున్సిపల్ చైర్మన్ లింగం నిర్మలలు మాట్లాడుతూ.. ఎంతో మంది స్వాతంత్ర్య సమరయోధులు ప్రాణ త్యాగం వల్ల నేడు మన దేశానికి స్వాతంత్ర్యం లభించిందని, వారిని స్ఫూర్తిగా తీసుకుని, దేశానికి మనం సేవ చేస్తూ దేశ భక్తిని పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ నెల 13, 14, 15వ తేదీలలో ప్రతి ఇంటా జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాల న్నారు. ఈ నెల 15వ తేది నాటికి మన దేశానికి 75 సంవత్సరాలు పూర్తి అయి, 76వ సంవత్స రంలో అడుగుడి సందర్భంగా ఈ ర్యాలీని నిర్వహంచడం నిజంగా ఆనం దదాయకంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఆనంద్, మున్సిపల్ ఇంజినీర్ సత్యనారాయణ, ఏఈ హరీష్, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు మహబూబ్ బాషా, కేశవ, ఎంఇఓ సుధాకర్ నా యక్, పట్టణ సీఐ సుబ్రహ్మ ణ్యం, మాజీ వైస్ చైర్మన్ చం ద్రమూరి నారాయణరెడ్డి, 40 మంది వార్డుకౌన్సి లర్లు, వైఎస్ ఆర్ సిపి నాయుకులు ఉడు ములరామచంద్ర, శుభాన్ బా షా, సచివాలయ ఉద్యోగులు, ఆర్పి మహిళా ఉద్యోగ సం ఘా లు తదితరులు పాల్గొన్నారు.

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న దృశ్యం

మున్సిపల్ అధికారుల అవినీతి కబ్జాల ప్రోత్సాహమా..?

- పట్టించుకోని మున్సిపల్ అధికారులు ప్రజా ప్రతినిధులు - రాకపోకలకు ఇబ్బందులు

మడకశిర టౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త

మడకశిర మున్సిపాలిటీలో మారుతినగర్‌లో కబ్జాలపర్వం జోరుగా సాగుతోంది. ప్రభుత్వ స్థలాలను ఎంచక్క తమదేనన్న ధీమాతో నిర్మాణాలు చేపడుతు న్నారు. ఖరీదైన స్థలాన్ని కబ్జా చేసుకుని ఇంటినిర్మాణం పనులు చేపడుతున్న మున్సిపల్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. ఆక్రమ ణలకు అంతే లేకుండా పోతోంది. ముఖ్యంగా మున్సిపల్ అధికారుల చేతివా టం నేపథ్యంలో బహిరంగంగా కబ్జా చేస్తున్నారని మారుతి నగర్ కాలనీ వాసులు తెలియే స్తున్నారు. మడకశిర పట్టణంలో ప్రధాన రహదారుల్లో చాలా వరకు ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురయ్యాయి. ముఖ్యంగా ప్రభుత్వ లే ఔట్ రూపంలో ఏర్పడిన మారుతినగర్‌లో ఎడాపెడా ఆక్రమణలు చోటు చేసుకోవడమే కాకుండా రహదారులను సైతం కబ్జా చేయడానికి పూను కుంటున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందోఅర్థమవుతోంది. దీన్ని కట్టడి చేయాల్సిన మున్సిపల్ శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహ రిస్తుండటం పలు ఆరోపణలకు దారితీస్తోంది. చేతివాటం సమర్పిస్తే ఎవరు ఎక్కడైనా కబ్జా చేయొచ్చు అన్న సంకేతాలు అందుతున్నాయని పట్టణ ప్రజ లు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఎవరైనా ఇల్లు నిర్మించుకోవాలని అను మతి కోరితే మాత్రం బదిలీ అయినా ఇక్కడే తిష్ట వేసుకున్న టిపిఎస్ అధికారి మాత్రం సవాలక్ష కారణాలతో అనుమతులు ఇవ్వకుండా సతాయి స్తాడని ప్రజలు వాపోతున్నారు. దీనికి తోడు ఈ అధికారి తీరుపై కౌన్సిల్ సమావేశం సైతం మండి పడ్డప్పటికీ ఈ అధికారిని కొనసాగిం చడంలో ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

టీపీఎస్ వివరణ : మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ సాయిప్రసాద్‌ను వివరణ కోరగా మేము వెళ్లిరోడ్డు పరిశీలంచి వచ్చామని తెలిపారు. ఈ విష యంపై విలేకరులుకూడా కమిషనర్‌కు అర్జి ఇవ్వండి అని ఉచిత సలహా ఇచ్చారు. ప్రభుత్వం నుంచి వేతనం తీసుకుంటూ తను చేయాల్సిన బాధ్య తను ఇతరులపై నెట్టడానికి ప్రయత్నిస్తున్న తీరు చూస్తే ఈ అధికారుల కనుసన్నల్లోనే కబ్జాలు చేస్తున్న వైనం వెలుగు చూస్తోందని ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య ధోరణిపై చర్యలు తీసుకోకపోతే నడిరోడ్డుపై ఆక్రమరణలు వెలుస్తాయి అన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

బండలు బాతి రోడ్డును కబ్జా చేసిన దృశ్యం

రోడ్డుకు అడ్డంగా గేటు నిల్కిస్తున్న దృశ్యం

తాగునీటి సమస్య పరిష్కారానికి ఇంకెంత సమయం కావాలి..?!

- ఎన్నిసార్లు విన్నవించినా సమస్య పరిష్కారం కాకపోగా ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదు
- సమస్య పరిష్కారానికి చొరవ చూపని అధికారులపై అవసరమైతే చర్యలు తీసుకోండి
- ఆర్‌డబ్ల్యూఎస్ ఈఎన్‌సీ కృష్ణారెడ్డి, సీఈ గాయత్రిదేవిను కోరిన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, ఆగస్టు 8 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి తాను పదేపదే జిల్లా మోదలు రాష్ట్రస్థాయి అధికారులను కలిసి విన్నవిస్తూ వస్తున్నా నేటికీ సమస్య అలాగే ఉందని దీంతో ప్రజలకు తీవ్ర తాగునీటి కష్టాలు తప్పడంలేదని సమస్య పరిష్కారానికి ఇంకెంత సమయం కావాలని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ప్రశ్నించారు. సోమవారం ఆయన విజయవాడలో ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ చీఫ్ (ఈఎన్‌సీ), చీఫ్ ఇంజనీర్ (సీఈ) గాయత్రి దేవిలను కలిసి తాగునీటి సమస్య పరిష్కరించడంలో కొనసాగుతున్న జాప్యం పై ప్రశ్నించారు. సమస్య పరిష్కారానికి సరైన చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న అధికారులపై అవసరమైతే చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తాను ఇంటింటికీ వెళ్లినపుడు పట్టణంలోని అనేక కాలనీల్లో ప్రజలు తాగునీరు సక్రమంగా సరఫరా కాకపోవడంతో ఎదుర్కొంటున్న ఇబ్బందులను తన దృష్టికి తెచ్చారన్నారు. దీంతో తాను ఆలస్యం చేయకుండా సమస్యలను స్థానిక అధికారులు మోదలు జిల్లా, రాష్ట్ర అధికారులకు వివరిస్తూవ స్తున్నా నని అయినా సమస్యలకు మాత్రం పరిష్కారం లభించ లేదన్నారు. ఉదిరిపికొండ నుండి ఉరవకొం డకు జల్‌జీవన్ మిషన్ నిధుల తో నూతన పైప్‌లైన్‌ను, నింబగల్లు నుండి ఉరవకొండకు ఆదనపు పైప్‌లైన్ ఏర్పాటు చే యాలన్నారు. నింబ గల్లులోని సీపీడబ్ల్యూ స్కీమ్ ఫిల్టర్ బెడ్లను వెంటనే శుభ్రం చేయించి నూతన ఫిల్టర్ బెడ్లను ఏర్పాటు చేయాల ని, పీఏబీఆర్ నుండి నీటి పంపిం గ్‌లో ప్రతిరోజూ ఏదోఒక సమస్య తలె త్తుతోందన్నారు. మోటార్లు కాలిపోవడం, విద్యుత్ కోతలు, ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోవడంలాంటి సమస్యలు వస్తున్నాయని వాటికి శాశ్విత పరి ష్కారం చూపాలని, టెండర్లు పూర్తి అయ్యాయి కాబట్టి జల్‌జీవన్ మిషన్ పనులు వెంటనే ప్రారంభించి పట్టణంలో పనులు పూర్తి చేయాలని కోరారు. దీంతో స్పంది ంచిన ఈఎన్‌సీ తగిన ఆదేశాలిచ్చి సమస్యల పరిష్కా రానికి చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి వివరించారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఆజాదికా అమృత్ మహోత్సవ్‌ను విజయవంతం చ్ధేయండి - సబ్‌కలెక్టర్ నవీన్

పెనుకొండ, ఆగస్టు 8 ప్రభాతవార్త

ఆజాదికా అమృత్ మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెనుకొండ సబ్ కలెక్టర్ నవీన్ అధికారులను ఆదేశించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో పలు శాఖల అధికారులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పెనుకొండ పట్టణంలో స్వాతంత్ర దినోత్సవ ఉత్స వాలను పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. విద్యార్థులతో దేశ నాయకుల వేషధా రణ వేయించి పట్టణంలో ర్యాలీ నిర్వహజంచేందుకు సన్నాహాలు చేపట్టాల న్నారు. ప్రతి ఒక్కరిలో దేశ భక్తి పెంపొందించేందుకు కార్యక్రమాలు రూపొం దించాలన్నారు. ఆరోగ్య శాఖ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ తదితర శాఖల నుంచి అవసరమైన సహకారాలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. నగర పంచాయి తీ అధికారులు తాగు నీరు పారి శుద్ధ్యం తదితర ఏర్పాట్లను చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్ర మంలో చిత్తశుద్ధితో పాల్గొని విజయ వంతం చేయా లన్నారు. రాష్ట్రంలోనే పెను కొండను ప్రథమస్థానంలో నిలి పేందుకు అన్ని శాఖల అది కారు లు సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ సమావేశానికి తహ శీల్దా రులు స్వర్ణలత, ఎంపి డిఓ శివశం కరప్ప, సి.ఐ. కరుణాకర్ మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ, భార్గవ్, నగర పం చాయితీ చైర్మన్ ఉమర్‌ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ నవీన్

పీర్ల చావిడిలో చక్కెర తులాభారం సమర్పించిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

-రూ.1.5 లక్షల రూపాయల విరాళంతో ఏర్పాటైన గ్రానేట్ బండ్ల పరుపు శిలాఫలకం ఆవిష్కరణ

ఉరవకొండ, ఆగస్టు 8 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల వన్నూరుస్వామి పీర్ల చావిడిలో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి సోమవారం మధ్యాన్నం చక్కెర తులాభారాన్ని సమరి ్పంచారు. గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు ఎర్రిస్వామి ప్రతి ఏడాది వై.శివరామిరెడ్డి కుటుంబం ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆయనచే స్వామివారికి చక్కెర తులాభారం సమర్పించడం ఆనవాయితీగా వస్తుండగా ఈ ఏడాది కూడా ఆ కార్యక్రమం అట్టహాసంగా కొనసాగింది. పీర్ల చావిడిలో ఎమ్మెల్సీతోపాటు ఆయన తనయుడు వైసీపీ యువనేత వై.భీమరెడ్డిలు 1.5 లక్షల రూపాయల ఆర్థిక సహకారంతో నూతనంగా వేయించిన గ్రానేట్ బండ్ల పరుపు శిలాఫలకాన్ని ఎమ్మెల్సీ ఆవిష్కరించి ప్రారంభించారు. పీర్ల చావిడిలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్సీను చిన్నముష్టూరు ఎర్రిస్వామి బృందం షాలువాకప్పి పూలమాలతో ఘనంగా సన్మానించి స్వామి వారి ప్రసాదాన్ని అందించింది. ఈ సందర్భంగా స్థానికులు పలువురు ఎమ్మెల్సీను కలిసి గ్రామంలోని వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దముష్టూరు అర్జున్, కోనాపురం హనుమంతు, శ్రీనివాసులు, ఈడిగ బాబు తదితరులు పాల్గొన్నారు.

చక్కెర తులాభారం సమర్పిస్తున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే

-ప్రజల సమస్యలు అడిగి తెలుసుకునేందుకు ఇది చక్కటి వేధిక - ఎమ్మెల్యేకి స్వాగతం పలికిన ప్రజలు

గాండ్లపెంట, ఆగష్టు 8, ప్రభాతవార్త:

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండల పరిధి లోని గొడ్డువెలగల గ్రామ సచివాలయం పరిధిలోని నీరుకుంట్లపల్లి, గూడెంవారిపల్లి, పల్లెవాండ్లపల్లి, నాగముణి వారిపల్లి, ఎర్రగోధులపల్లి, గేదర్ల, దాసరవాండ్లపల్లి, వీరన్న గట్టుపల్లి, వంకలోపల్లి గ్రామాలలో కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి సోమవారం నిర్వహించారు. అక్కడి ప్రజలు ఎమ్మెల్యే సిద్దారెడ్డికి ఘనస్వాగతం పలికారు. మొదటగా శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నందు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమాన్ని ప్రారంభించారు. గ్రామాలలో ప్రతి గడపను సందర్శించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు గురించి వివరించారు. అలాగే వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే దృష్టికి ప్రజలు తీసుకొచ్చిన కొన్ని సమస్యలు తీసుకురావడం జరిగింది. గ్రామంలో అక్కడక్కడ మిగిలిపోయిన సిమెంట్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ఇంజనీర్‌ను పిలిపించి సీసి రోడ్డు నిర్మాణాలకు ఎస్టిమేట్ సిద్దం చేయాలని ఆదేశించారు. ఈ గ్రామాలకు సెల్ సిగ్నల్ లేదని సిగ్నల్ అందించాలని కోరగా స్పందించిన ఎమ్మెల్యే ఇప్పటికే రిలయన్స్ జియో వారితో పలుమార్లు చర్చించామిన, అలాగే సైబర్ నెట్‌వర్క్ వారితో మాట్లాడామని, సాధ్యమైనంత వరకు సెల్‌టవర్ అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు. గ్రామంలో ఇండివిజువల్ టాయిలెట్స్ కావాలని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. నీరు అందుబాటులో ఉన్నాకూడా పైప్‌లైన్ సౌ

05ATP08.qxd:05ATP08.qxd 09/08/22 1:01 AM Page 1

రైతు సంక్షేమానికి సంకెళ్ళు వేసిన జగన్ ప్రభుత్వం

- రైతు భరోసాకు చిరునామా ఎక్కడ ? - మీడియా సమావేశంలో ధ్వజమెత్తిన మాజీ మంత్రి పల్లె

ఓబుళదేవరచెరువు, ఆగష్టు 8, ప్రభాతవార్త : అధికార పార్టీ ప్రభుత్వం రైతు సంక్షేమానికి సంకెళ్ళు వేసి చోధ్యం చూస్తోందని మాజీ మంత్రి, టిడిపి పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పల్లె రఘునాథరెడ్డి ధ్వజమెత్తారు. ఓడీచెరువు మండల కేంద్రంలో మాజీ సింగిల్ విండో డైరక్టర్ ఆరీఫ్‌ఖాన్ నివాసంలో సోమవారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయం అన్న నినాధంతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్ నేడు వారి సంక్షేమానికి తూట్లు పొడిచి ప్రేక్షక పాత్ర వహించడం సముచితంగా లేదన్నారు. రాష్ట్రంలో రైతులకు సరైన ఉపాధి లేక వ్యవసాయ జూదంలో పెట్టిన పెట్టుబడి సైతం చేతికి రాక పక్కరాష్ట్రాల్లో కూలీ పనులు చేసేకునే దౌర్భాగ్యస్థితి రైతులకు కల్పించిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఒ వైపు ముఖ్యమంత్రి జగన్ ఎన్నికల ముందు రైతులకు గంపెడు హామీలు గుప్పించి వాటిని అమలు చేయకుండా గాల్లోకి కలిపివేయగా మరోవైపు ప్రకృతి చేసిన విలయ తాండవాలకు రైతులు నట్టేట మునిగిపోయారన్నారు. గత మూడు సంవత్సరాలుగా ఖరీఫ్, రబీ సీజన్‌లలో రైతులు పండించిన పంటలు తుఫాను బీభత్సాలకు బలికాగా రైతులకు కనీసం పంట నష్టపరిహారం ఇవ్వకుండా భీమా లేకుండా పంటరుణాలు సైతం పంట రుణాలు ఇవ్వకుండా రైతుల జీవితాలతో ఈ ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా కేంద్రాలు ఉత్సవ విగ్రహాలుగా ఉన్నాయని ఆ కేంద్రాలలో రైతులకు అందుతున్న సంక్షేమ పథకాలు, ఫలాలు ప్రకటనలకే పరిమితమయ్యాయని ఆరోపించారు. ఆర్బీకేల్లో కేవలం రైతు కుటుంబాల పేర్లు మాత్రమే నమోదవుతున్నాయని ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు మాత్రం శూన్యం అన్నారు. తమ ప్రభుత్వం కాలంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో రైతులకు మూడు పర్యాయాలు పంటనష్ట పరిహారం ఇన్సూరెన్స్ ఇచ్చి వారికి ఆత్మస్థైర్యాన్ని ఇచ్చి ఆదుకున్న ఘనత తమకే దక్కిందన్నారు. టిడిపి హయాంలో రైతులకు డ్రిప్పు ఇరిగేషన్, స్పింకర్లు, ఇతర వ్యవసాయ పనిముట్లు రైయిన్‌గన్ వంటి ఆధునికమైన వనరులను సమకూర్చి విరివిగా రుణాలు, ట్రాక్టర్లు, మడకలు, రోటోవేటర్ వంటి యంత్రాలను రైతులకు సరఫరా చేసి వ్య వసాయ రంగానికి పెద్ద పీట వేశామని స్పష్టం చేశారు. నేడు ఆవేమి మచ్చుకైనా కల్పించకు ండా రైతుల మెడకు ఉరితాడు బిగించేలా విద్యుత్ మీటర్లను అమర్చి వారిని తీవ్ర మానసిక క్షోభకు గురిచే యడం ఎంతవరకూ సమంజసం ఒకసారి రైతుల ముందకు వచ్చి వివరణ ఇవ్వాలని పల్లె డిమాండ్ చేశారు. సమావేశంలో కన్వీనర్ జయచంద్ర, పిట్టా ఓబుళరెడ్డి, మై నార్టీ అధ్యక్షుడు షాను, మండల ప్రధాన కార్యదర్శి మస్తా నమ్మ, అబ్బు, రంగారెడ్డి, ఎద్దుల నరసింహారెడ్డి, హను మంతరెడ్డి, శ్రీని వాసులు, డ్రిప్పు నాగ రాజు, బోరువెల్ రమణ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పల్లె

కల్పలతారెడ్డిని కలిసిన వైఎస్ఆర్‌టిఎఫ్ నాయకులు

గాండ్లపెంట, ఆగష్టు 8, ప్రభాతవార్త:

వైఎస్ఆర్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలిగా కల్పలతారెడ్డి ఎంపికైన తరువాత తొలిసారిగా విజయవాడలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సత్యసాయి జిల్లా వైఎస్ఆర్‌టిఎఫ్ నాయకులు పాల్గొన్నారు. ప్రస్తుతం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు వైఎస్ఆర్‌టిఎఫ్ సంఘ బలోపేతం కావడానికి తీసుకోవలిసన చర్యల గురించి చర్చించారు. 117 జిఒ, బదిలీలు, ప్రమోషన్‌లు మొదలగు వాటిపై చర్చించి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళారని తీర్మానించారు. ఈ సమావేశంలో సత్యసాయి జిల్లా నాయకులు రమణారెడ్డి, కాడిశెట్టి శ్రీనివాసులు, గంగాధర్‌రెడ్డి, జంషీర్, పుల్లయ్య, ఇంద్రప్రసాద్, జమీర్‌లు పాల్గొన్నారు.

కల్పలతారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న వైఎస్ఆర్‌టిఎఫ్ నాయకులు

రాష్ట్ర గిడ్డంగుల ఛైర్మెన్ కరీముల్లాపై ఫిర్యాదు

- రూ 3.80 లక్షలు తీసుకొని నిరుద్యోగికి టోకరా

- నల్లచెరువు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు

కదిరి, ఆగష్టు 8, ప్రభాతవార్త : రాష్ట్ర గిడ్డంగుల ఛైర్మెన్ కరీముల్లాపై నల్లచెరువు మండల కేంద్రానికి చెందిన పఠాన్ అబ్దుల్ హుస్సేన్‌ఖాన్ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో లిఖిత పూర్వక ఫిర్యాదు చేశాడు. ఇందులో భాగంగా సోమ వారం నల్లచెరువు ఎస్సై వరలక్ష్మి కేసు నమోదు చేశారు. కాగా హుసేన్‌ఖాన్ అనే నిరుద్యోగ యువకుడు గత సంవత్సరం డిసెంబర్‌లో రాష్ట్ర గిడ్డంగుల ఛైర్మెన్ హోదాలో ఉన్న కరిముల్లాకు ఉద్యోగం కోసం రూ 3.80 లక్షలు అతని అకౌంట్‌లోకి ట్రాన్స్‌ఫర్ చేసినట్లు పూర్తి ఆధారాలతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు ., సదరు ఛైర్మెన్ నిరుద్యోగుల ఆశలను ఆసరాగా చేసుకుని వారి వద్ద డబ్బులు తీసుకుని ఎక్కడా ఉద్యోగాలు చూపికుండా వారిచ్చిన డబ్బులు వెనక్కి ఇవ్వకుండా 8 నెలలుగా వారిని తీవ్ర మనస్థాపానికి గురిచేసినట్లు సదరు ఫిర్యాది పేర్కొన్నాడు. బాధితుడు హుసేన్‌ఖాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు 420 చీటింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై వరలక్ష్మి వెల్లడించారు.

కరీముల్లా

సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యునిగా చంద్ర

నల్లమాడ ఆగస్టు 08 ప్రభాతవార్త,

సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యునిగా నల్లమాడకు చెం దిన చంద్రను ఎంపిక చేసినట్లు ఆయన ఒక ప్రక టన లో తెలిపారు. సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో రెం డు రోజుల పాటు జరిగిన సిపిఐ మహాసభలో ఏకగ్రీ వం గా ఎన్నుకున్న ఆయన తెలిపారు. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర నాయకులు జగదీష్,జిల్లా నాయకులు వేమయ్యయాదవ్‌ల ద్వార నియామకం పత్రం అందినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా చంద్ర మాట్లాడుతూ సిపిఐ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని, గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొ ంటున్న సమస్యల పరిష్కారం కో సం తనవంతు కృషి చేస్తామన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులు జగదీష్,జిల్లా నాయకులు వేమయ్యయాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

కౌన్సిల్ సభ్యునిగా చంద్ర

ట్రాఫిక్ నిబంధనల ఉల్లఘించిన వాహనదారులకు అపరాధ రుసుం

కదిరి టౌన్, ఆగష్టు 8, ప్రభాతవార్త : ట్రాఫిక్ నియమ నిబంధనలను ఉల్లఘించి వాహనాలను నడుపుతున్న వాహదారులపై సోమవారం ఎస్సై ఇస్మాయిల్ ఖాన్ కొరడా ఝుళిపించారు. ఇందులో భాగం గా డిఎస్పీ, సిఐ ఆదేశాల మేరకు ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ మితిమీరిన వేగంతో వెళ్లే వాహనాలను తనిఖీ చేసి వారికి అపరాధ రుసం విదించారు. ఈ సందర్భంగా ఇస్మాయిల్ మాట్లాడుతూ పట్టణంలో యువతీయువకులు ఇష్టానురీతిగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావడం జరుగుతోం దన్నారు. ఇందుకోసం స్పెషల్ డ్రైవ్‌ను ఏర్పాటు చేసి వీటిని అదుపులోకి తీసుకువస్తామన్నారు.

వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్సై

మొబైల్ చూడవద్దని మందలించినందుకు ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని

ఓబుళదేవరచెరువు, ఆగష్టు 8, ప్రభాతవార్త : తల్లిదండ్రులు మొబైల్ చూడవద్దని మందలించినందుకు మనస్తాపం చెంది మండల కేంద్రానికి చెందిన శ్వేత(15) అనే విద్యార్థిని సోమవారం ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానిక పోలీస్‌స్టేషల్ ఫిర్యాదు అందింది. ఇందుకు సంబంధించి ఎస్సై తెలిపిన వివరాల మేరకు తండ్రి శ్రీనివాసులు సదరు విద్యార్థినిని సెల్‌ఫోన్ తరచూ మందలించేవాడన్నారు. ఈ విషయంపై ఆ బాలిక మనస్థాపం చెంది ఇంటిలో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై వెల్లడించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

ఓడిసి, కొండకమర్లలో తల్లిపాల వారోత్సవాలు

ఓబుళదేవరచెరువు, ఆగష్టు 8, ప్రభాతవార్త : ఓడీచెరువు, కొండకమర్ల గ్రా మాలలో సోమవారం అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల ఆధ్వర్యంలో ఘ నంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల విశిష్టతపై తల్లులకు అవగాహన కలిగించారు. అనంతరం పుర వీధులలో చిన్నారులతో కలిసి ర్యాలి నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ గరి భ్ణిలు, బాలింతలు, చిన్నపిల్లలు తప్పనిసరిగా సంబంధిత అంగన్‌వాడీ కేంద్రాలకు రావాలన్నారు. దీంతోపాటుగా ప్రభుత్వం ఇచ్చే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా అప్పుడే పుట్టిన పిల్లలకు ముర్రుపాలు ఎంతో శ్రేష్టమైనవే కాక పిల్లలకు ఎంతో పోషక విలువలు కలిగిన రోగ నిరోదక శక్తిని ఇస్తాయన్నారు. కావున ప్రతి ఒక్కరు తల్లిపాల ఆవశ్య కతను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు జయమ్మ, ఆశీర్వాదరమ్మ, కళావతి, అఖిల, విజయమ్మ, రత్నమ్మ, రహంతున్నిసా, ఆయాలు, ఆరోగ్యకార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

ర్యాలి నిర్వహిస్తున్న అంగ్‌వాడీలు

నోబుల్ టీచర్స్ అసోషియేషన్‌కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

తనకల్లు, ఆగస్టు 8 ప్రభాతవార్త

.తనకల్లు మండల కేంద్రంలో సోమవారం నోబుల్ టీచర్స్ అసోషియేషన్ (ఎన్‌టిఎ) కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా పుట్టపర్తి జిల్లా అధ్యక్షులు రామాంజినేయులు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు తమ యొక్క డిమాండ్ల సాధన కోసం ఎన్నో సంవత్సరాలుగా వివిధ రూపాలలో పోరాటాలు చేస్తున్నారని, అలాగే ప్రస్తుత పరిస్థితుల్లో ఉపాధ్యాయుల ప్రధాన సమస్యలు సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, పాత పెన్షన్ పద్ధతినే కొనసాగించాలని, ఉపాధ్యాయులకు రావాల్సిన డిఎలు ఆలస్యం అవుతున్నాయని, వారి హక్కులు సాధించు కోవ డానికి మన నోబుల్ టీచర్స్ అసోషి యేషన్, నిత్యం ముందుండి పోరాడు తోందని తెలిపారు. కొత్తగా ఏకగ్రీవంగా ఎన్నికైన వారు మండల గౌరవ అధ్యక్షులుగా టి.మురళీ ధరరావు, మండల అధ్యక్షులుగా పి.శివశంకర్, ప్రధాన కార్యదర్శిగా జి.రామచంద్ర, మండల ఉపాధ్యక్షులుగా బి.ప్రభా కర్‌నా యుడు, అదనపు కార్యదర్శిగా పి.ప్రకాష్, ట్రెజరర్‌గా రవికుమార్ యాదవ్, మహిళా కార్యదర్శిగా నాగవేణి, మరో 10 మంది కార్యవర్గ సభ్యులుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నోబుల్ టీచర్స్ అసోషి యేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతా నాగరాజు, పుట్టపర్తి జిల్లా అధ్యక్షులు రామాంజినేయులు, మండలంలోని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

టి.శివశంకర్, జి.రామచంద్ర, మురళీధర్‌రావు

పలు కుటుంబాలకు ఆపన్న హస్తం అందించిన పల్లె

- కొవ్వుత్తిలా కరిగి మీకు వెలుగునిస్తా

ఓబుళదేవరచెరువు, ఆగష్టు 8, ప్రభాతవార్త : చీకట్లు ముసురుకున్న మీ జీవితాలకు కొవ్వుత్తిలా కరిగి మీకు వెలుగు ప్రసాదించడానికి ఎళ్ళవేలలా మీకు అండగా ఉంటానని మాజీ మంత్రి, పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పల్లె రఘునాథరెడ్డి స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ఓడీచెరువు మండలంలో సోమవారం పలు గ్రామాల్లో పల్లె విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు కుటుంబాల వారు వివిధ ఇబ్బందులతో బాధపడుతున్న వారిని పరామర్శించి వారిలో ఆత్మస్థైర్యం నింపాడు. తంగేడుకుంట పంచాయితీ నల్లచెరువు పల్లిలో టిడిపి సీనియర్ నాయకుడు ఈశ్వర్‌రెడ్డి మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని హుటాహుటిన ఆ గ్రామానికి వెళ్లి మృతుని భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుని భార్యకు కొంత ఆర్థిక సాయం చేశారు. లింగాలవారిపల్లి అంజన్న కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందచేశారు. అలాగే మండల కేంద్రానికి చెందిన శ్రీనివాసులు కుమార్తె శ్వేత మృతి చెందిన విషయం తెలుసుకుని వారిని పరామర్శించి ఆర్థిక సాయం అందచేశారు. అలాగే తలారి ఈశ్వరయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందచేశారు. మామిళ్లకుంట్లపల్లికి చెందిన లక్ష్మయ్య సతీమణి రమణమ్మ ప్రమాద వశాత్తు మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి కొంత ఆర్థిక సహాయం అందచేశారు. ఎవరూ ఆధైర్యపడవద్దని మీకు అండగా ఉంటానని వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంలో దాదాపు రూ.50 వేల వరకూ అందచేశారు. పల్లె వెంట కన్వీనర్ జయచంద్ర, మాజీ జడ్పిటిసి పిట్టా ఓబుళరెడ్డి, మాజీ కన్వీనర్ రాజారెడ్డి, రైతు మీడియా కోఆర్డినేటర్ జాకీర్, ఎంపిటిసి శ్రీనివాసులు, టిడిపి నాయకులు కొండే ఈశ్వరయ్య గంటా శ్రీనివాసులు, తుమ్మల మహబూ బ్‌బాష, బోయపల్లి శివారెడ్డి, మద్దిలేటి మనోహర్, పీట్ల ప్రసాద్ తదితరులు ఉన్నారు.

బాధిత కుంటుబాన్ని పరామర్శిస్తున్న పల్లె

ఘనంగా పుత్రద ఏకాధశి ఉత్సవాలు

పామిడి, ఆగస్టు 08 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీ అనంత గజ గరుడ లక్ష్మినారాయణస్వామి దేవాలయం నందు సోమవారం పుత్రద ఏకాధశి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్వాముల వారిని ప్రత్యేకంగా అలంకరించిన అర్చకులు అభిషేక అర్చనలు, పూజలు చేపట్టారు. విష్ణు సహస్రనామ పారాయణం గావించిన భక్తులు శ్రీదేవి భూదేవి సమేత స్వామి ప్రాకారోత్సవం జరుపుతూ నివేదన మహామంగ ళహారతి అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు. పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు చేసిన గోవింద నామ స్మరణతో ఆయల ప్రాంగణం దద్దరిల్లింది.

ప్రత్యేకాలంకరణలో దర్శనమిస్తున్న స్వాముల వారు.

.ప్రజలకు జవాబుదారీగా సేవలు అందించండి

- సిబ్బందికి సూచించిన ఎడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత

అనంతపురం సిటీ, ఆగస్టు 8 ప్రభాతవార్త

.ప్రజలకు జవాబు దారీ తనంగా సేవలను అందించాలని ఎడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత సిబ్బందికి సూచించారు. నగరంలోని రామ్‌నగర్ బ్రాంచ్‌లో ఎడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగారికార్డులను తనిఖీ చేసి బ్యాంకు పురోగాభివృద్ధిని సిబ్బంది ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బ్రాంచ్ పరిధిలోని సహకార సంఘాలలోని రైతులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. బ్రాంచ్ పరిధిలోని బుక్కచర్ల, మరూరు, రుద్రంపేట సొసైటీల సిబ్బందికి సహకార సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేయించేలా చూడాలని ఆదేశించారు. అదే విధంగా డ్వాక్రారుణాలతో సహకార సంఘాల ద్వారా విరివిగారుణాలు అందిస్తున్నామని, వారికి అవగాహన కల్పించి బ్రాంచుల్లో అకౌంట్లు చేయించాలని సూచించారు. అదే విధంగా బ్యాంకుకు నిర్దేశించిన డిపాజిట్లను సేకరించాలని సిబ్బందికి సూచించారు. సమయపాలన పాటించాలని, పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ అనురాధ, అసిస్టెంట్ మేనేజర్ భార్గవి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

త్రివర్ణ పుష్పాలంకరణలో శ్రీబుగ్గరామలింగేశ్వరుడు

తాడిపత్రిటౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త

పట్టణంలోని పురాతన శ్రీబుగ్గ రామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమ వారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాసం ఏకాదశిని పుర స్కరిం చుకుని ఉదయం స్వావి వారికి అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు అభిషేకాలు నిర్వహించి స్వామివారిని త్రివర్ణ పుష్పాలతో ప్రత్యేక ంగా అలంకరించారు. శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారికి అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్ర హాలకు చంద్రశే ఖర్‌శర్మ, నందుస్వామిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు.

శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామికి పూజలు చేసిన దృశ్యం

అర్హతలేని ఉపాధ్యాయులతో నడుపుతున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

తాడిపత్రిరూరల్,

ఆగస్టు 8 ప్రభాతవార్త

పట్టణంలో అర్హతలేని ఉపాధ్యాయులతో నడుపుతున్న ప్రైవేటు, కార్పోరేట్ విద్యాసంస్థలపై విద్యా శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వరుణ్ పేర్కొన్నారు. ఆయా విద్యాసంస్థలపై పక్కా ఆధారాలతో చూపిస్తున్నా విద్యాధికారులు ఎందుకు అటువంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవడంలేదని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇటువంటి విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ స స్పందన కార్యక్రమంలో తహశీల్దార్ మునివేలుకు వినతిపత్రం అందచేశారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఆజాదీకా అమృత్ మహోత్సవంపై ర్యాలీ

యాడికి,

ఆగస్టు 8 ప్రభాతవార్త

ఆజాదీకా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండలంలోని వేములపాడు ప్రాథమిక పాఠశాల-2లో త్రివర్ణ పతాకాన్ని చేతబూని గ్రామంలో విద్యారు థులు ర్యాలీ నిర్వహించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతు న్నందున దేశనాయకుల గురించి వివరించడం జరిగింది. ఈ నెల 13,14,15 తేదీల్లో ప్రతి ఇంటి మీద త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీంద్ర, ప్రసన్నలక్ష్మి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు సిమెంట్ రోడ్డు వేయించండి - ఎబివిపి

తాడిపత్రిరూరల్,

ఆగస్టు 8 ప్రభాతవార్త

పట్టణంలోని ఆటోనగర్ సమీపంలో వున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు సిమెంట్ రోడ్డు వేయించాలని ఎబివిపి నాయకులు సోమవారం తహశీల్దార్ మునివేలుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలకు వెళ్లేందుకు రోడ్డు సరిగాలేనందున తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. మట్టి దారి అయిన ందున పెద్ద గుంతలు పడి దారి మొత్తం బురద, చుట్టూ ముళ్లకంపలు వున్న ందున విద్యార్థులు కళాశాలకు వెళ్లడానికి ఇబ్బందులకు గురవుతున్నా రన్నారు. కావునా స్పందించి మట్టిదారి స్థానంలో సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టి విద్యార్థులకు సౌకర్యంగా వుండేలా చేసి విద్యాభివృద్ధికి సహకరించాలని ఆయన తహశీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో నగర సంయుక్త కార్యదర్శి అశ్విత్‌రెడ్డి, కళాశాల అధ్యక్షులు మంజు, కార్యదర్శి వెంకటకార్తీక్, సహాయ కార్యదర్శి భాను, తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న ఎబివిపి నాయకులు

ప్రతి నెలా సచివాలయం సిబ్బంది పాఠశాలలను తనిఖీ చేయాలి - ఎంపిడిఒ

అమడగూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త

ప్రతి నెలా సచివాలయం సిబ్బంది పాఠశాలను తనిఖీ చేయాలని ఎంపిడిఒ షేక్‌నసీమా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ మండలంలోని వివిధ సచివాలయ సిబ్బంది, వెల్ఫేర్ అసిస్టెంట్, విలేజ్ అసిస్టెంట్, ఇంజనీర్, మహిళా పోలీసు, ఎఎన్ఎంలు ఆయా సచివాలయాలకు సంబంధించి పాఠశాలలను ప్రతి నెలా తనిఖీ చేపట్టాలన్నారు. విద్యార్థుల ప్రవర్తన, పాఠశాలలో వుండే ఫర్నీచర్, విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులు, వారికి అందిస్తున్న భోజనం, వసతి గురించి వివరాలు తెలుసుకుని ఉన్నతాధికారులకు సమాచారం అందచేయాలని ఎంపిడిఒ పేర్కొన్నారు.

ఎంపిడిఒ షేక్ నసీమా

వైఎస్ఆర్ పక్కా గృహాలకు దరఖాస్తు చేసుకోండి

అమడగూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త

మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు గతంలో ఎటువంటి పథకం కింద గృహాలు మంజూరు కాని లబ్దిదారులు ఆయా గ్రామాల సచివాలయాల్లో దరఖాస్తులు చేసుకోవాలని ఎంపిడిఒ షేక్ నసీమా తెలిపారు.

19వ రోజుకు చేరిన ఎంఆర్‌పిఎస్ రిలేనిరాహారదీక్షలు

పెద్దపప్పూరు,

ఆగస్టు 8 ప్రభాతవార్త

ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణమాదిగ నాయకత్వంలో ఆం ధ్రప్రదేశ్, తెలంగాణలో జరుగుతున్న రిలేనిరాహారదీక్షలకు మద్దతుగా మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఎంఆర్‌పిఎస్ మండల నాయకులు వాసు ఆధ్వర్యంలో జరుగుతున్న రిలేదీక్షలు సోమవారంకు 19వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా తహశీల్దార్ షర్మిలకు వినతి పత్రం అందచేశా రు. ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం వంద రోజుల్లో ఎబిసిడి వర్గీకరణ చేస్తామని హామి ఇవ్వడం జరిగిందన్నారు. 8 సంవత్సరాలు కావస్తున్నా పార్ల మెంట్ సమావేశాల్లో మాట్లాడిన పాపానపోలేదన్నారు. కావునా పార్లమెంట్ సమావేశాల్లో మాదిగలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరుతూ వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు గంగరాజు, చిరం జీవి, రామాంజినేయులు, రమేష్, చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త

మంగళవారం రోజు ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఆదివాసి దినోత్సవాన్ని ఉదయం 10:30 గంటలకు డియస్‌యస్ భవనం (పెన్నార్‌భవనం)లో నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున జిల్లాలోని ప్రభుత్వ అధికారులు, గిరిజన నాయకులు, కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన సూచించారు.

108 వాహనంలో సుఖప్రసవం

యాడికి, ఆగస్టు 8 ప్రభాతవార్త

పురిటినొప్పులతో బాధపడుతున ఓ మహిళను ఆసుపత్రికి తీసుకెళుతున్న సమయంలో 108 వాహనంలో డెలివరీ అయింది. తల్లీబిడ్డ క్షేమంగా వున్నట్లు 108 ఇఎంటి మహేష్ తెలిపారు. నగరూరు గ్రామానికి చెందిన నాగముని భార్య కళ్యాణికి సోమవారం పురిటినొప్పులు మొదలయ్యాయి. దీంతో 108కు సమాచారం అందించారు. వెంటనే 108 వాహనం నగరూరుకు వెళ్లి గర భ్వతిని ఎక్కించుకుని యాడికికి ప్రయాణమైంది. అయితే మార్గమధ్యంలోనే నొప్పులు అధికమవడంతో వాహనంలోనే సుఖప్రసవం కావడంతో మగబిడ్డ పుట్టినట్లు 108 సిబ్బంది మహేష్, ప్రదీప్ తెలిపారు.

108లో ప్రసవించిన దృశ్యం

భక్తిశ్రద్ధలతో మొహరం పండుగ

యాడికి, ఆగస్టు 8 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా సోమవారం భక్తిశ్రద్ధలతో మొహరం పండుగను ఘన ంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా యాడికి, రాయలచెరువు, రామరాజుపల్లి, చందన గ్రామాల్లో పెద్దసరిగె

ఘణంగా ఖాసీంస్వామి పెద్దసరిగెత్తు వేడుకలు

పానకం దుత్తలతో వెళుతున్న ఎస్సీకాలనీ మహిళలు

బత్తలపల్లి, ఆగష్టు 8 ప్రభాత వార్త : వొ ము వ్ వా రం ం ఉ త్స వా ల లో భాగంగా మండలం లోని పలు గ్రామా లలో ఖాసీంస్వా ములకు పెద్దసరి గెత్తువేడుకలు ఘణంగా నిర్వహించారు. సోమవారం హిందువులు,, ముస్లిం లు కలసికట్టుగా ఈ వేడుకలను జరుపుకున్నారు. ఉదయం నుండే ముజావ ర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పీర్లమకాన్‌ల వద్దకు వచ్చి పానకాలు, చక్కెర చదివింపులు చేసుకున్నారు. పీర్లను అందంగా అలంకరించి గుండం చుట్టూ తిరుగుతూ అలావ్ తొక్కారు. పలువురు గుండంలోకి ముళ్లకంపలు, ఎండుమొద్దులను తరలించారు. మహిళలు, చిన్నా, పెద్దా అనే తేడ లేకుండా వేడుకలలో అలావుతొక్కారు. రాత్రంతా ఈ వేడుకలు ఘణంగా నిర్వహించారు. బత్తలపల్లి ఎస్సీ కాలనీకి చెందిన మహిళలు పానకం దుత్తలతో స్వామివారికి మొక్కులు చెల్లించారు. మొహరం వేడుకల సందర్భంగా ఆయా గ్రామాలలో ఎటువంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా ధర్మవరం రూరల్ సిఐ మన్సూరుద్దీన్, ఎస్ఐ శ్రీహర్షలు తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

చికిత్సపొందుతూ వ్యక్తి మృతి

చికిత్సపొందుతూ మృతిచెందిన కుళ్లాయప్ప

బత్తలపల్లి, ఆగష్టు 8 ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్సపొందు తున్న వ్యక్తి మృతిచెందినట్లు పోలీసు లు తెలిపారు. మండలంలోని నల్లబో యపనల్లి గ్రామానికి చెందిన కాశీంవ లి అలియాస్ కుళ్లాయప్ప(44) శనివా రం వ్యక్తిగత పనులపై ద్విక్రవా హనంలో ముదిగుబ్బకు వెళ్లాడు. తిరిగి గ్రామానికి వస్తున్న సమయంలో వర్షం పడుతుండడంతో అదుపుతప్పి కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కుళ్లాయప్పను బత్తలపల్లి ఆర్డీటికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం అనంతపురం తరలించారు. పరిస్థితి విషమంగా వుండడంతో కర్నూలుకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందినట్లు తెలిపారు. మృతునికి భార్య వహిదాతో పాటు ఇద్దరు కుమారులు వున్నారు. బత్తలపల్లి పోలీసులు కేసునమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నారు. సోమవారం గ్రామంలో గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి విషయం తెలపగా ఆయన బాధిత కుటుంభాన్ని పరామర్శించారు. కర్నూలులో మృతదేహం వుండడంతో వెంటనే పోస్టుమార్టం చేయించి స్వగ్రామానికి త్వరగా వచ్చేలా చూడాలని ఎస్ఐ శ్రీహర్షకు సూచించారు.

ఎంపి గోరంట్ల మాధవ్ వెంటనే క్షమాపణలు చెప్పాలి

- బత్తలపల్లి కమ్మసంఘం డిమాండ్

నాలుగురోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడిన కమ్మసంఘం నాయకులు

బత్తలపల్లి, ఆగష్టు 8 ప్రభాతవార్త : కమ్మసామాజిక వర్గాన్ని కింపరిచేలా మాట్లాడిన హిందూ పురం పార్లమెంటు సభ్యులు గోరంట్ల మాధవ్ వెంటనే క్షమాపణలు చెప్పాలని బత్తలపల్లి మండల కమ్మసంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండలకేంద్రంలో కమ్మసంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, గోరంట్లమాధవ్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతూ కురుబలు, కమ్మ సామాజిక వర్గాల మధ్య అవినా భావ సంబంధాలు వున్నాయన్నారు.

ఎంపి దిష్టిబొమ్మను తగులబెడుతున్న కమ్మసంఘం నాయకులు

కమ్మకులస్థులు సైతం గోరంట్లమాధవ్‌కు ఓట్లు వేశారన్నారు. ప్రజా ప్రతినిధిగా వుండి మహిళతో న్యూడ్‌గా సంభాషించడం ఎంతవరకు సభబన్నారు. తన వికృత చేష్టలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారడంతో కమ్మసామాజిక వర్గానికి ఏమి సంబంధమన్నారు. ఇప్పటికైనా గోరంట్ల మాధవ్ కమ్మసామాజిక వర్గానికి క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అంతకుముందు మండలకేంద్రంలో ర్యాలి నిర్వహించి, నాలుగురోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడి గోరంట్ల మాధవ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఎంపి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బత్తలపల్లి కమ్మసంఘం నాయకులు పాల్గొన్నారు.

ఎరుకుల కులాలకు ప్రభుత్వాలు ఆర్థిక చేయూతనివ్వాలి

- ఎరుకుల సంఘం నాయకులు

అన్నధానం చేస్తున్న దృశ్యం

బత్తలపల్లి, ఆగష్టు 8 ప్రభాతవార్త : రాష్ట్రంలోని అణగారిన కులాలలో ఒక్కటైన ఆదివాసి, ఎరుకుల కులాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక చేయూతనివ్వాలని ఎరుకుల సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. సోమవారం ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలోని ఆర్డీటి ఆసుపత్రి వద్ద రోగులకు, బంధువులకు అన్నధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరుకుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరాములు, జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మికాంతంలు మాట్లాడుతూ ఆదివాసి, ఎరుకుల కులాలు నేటికి ఆర్థిక ఇబ్బందులతో జీవితాలు కొనసాగిస్తున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక చేయూతనందించి ఆదుకోవాలన్నారు. అంతేకాక తమ కులాలను ప్రభుత్వం గుర్తించాలని అన్నధాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.

సమస్యల పరిష్కారం త్వరితగతిన జరగాలి

బత్తలపల్లి, ఆగష్టు 8 ప్రభాతవార్త : మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వచ్చిన ఫిర్యాధుల పరిష్కారం త్వరితగతిన జరగాలని తహశీల్దార్ యుగేశ్వరిదేవి అన్నారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం, అన్ని సచివాలయాలలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 10 ఫిర్యాదులు అందాయని, వాటిలో 10 భూ సమస్యల పరిష్కారం కోరుతూ 5కొత్తగా అసైన్డ్ కోసం 3 ఫిర్యాదులు, రేషన్‌కార్డు, ఫించన్ కోరుతూ ఒక్కో అర్జీ వచ్చినట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ ఫిర్యాదులన్నింటిని త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకటచలపతి, ఏపిఎం సుదర్శనరాజు, ఏపిఓ ఆదెప్ప, మండల ఇంజనీర్ రమణయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వరలక్ష్మి, ఏఓ ఓబిరెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటిపైన జెండాను ఎగురవేయాలని అవగాహన

అగళి, ఆగస్టు 8 ప్రభాతవార్త :

మండల పరిధిలోని పి బ్యాడిగెర గ్రామంలో జెండా ఎగురవేయడం గురించి సామాన్య ప్రజలకు అవగాహన అయ్యే విధంగా సర్పంచు నరసమ్మ, ఎంపిటిసి సురేష్, ఇఓఆర్డి పద్మ, పంచాయితీ కార్యదర్శి ఫణిరాజు, విఆర్ఓ రాజ్‌కుమారి, వాలెంటీర్లు, సచివాలయ సిబ్బంది అంతా కలిసి ర్యాలీ నిర్వహించారు. ఆగస్టు నెల 13వ తేది నుంచి 15వ తేది వరకు ప్రతి ఇంటిపైనా లేదా ఇంటి ముందు మువ్వన్నెల జెండాను ఎగురవేయాలని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించారు.

అగళి పెద్ద చెరువు సగం నిండింది.. చెరువు కట్ట మూడు చోట్ల బలహీన పడింది

- అక్కడమరమ్మత్తు చేయకుంటే చెరువు నీళ్లు మరోసారి పెద్ద ఎత్తున వృథా అవుతాయి- అగళి చెరువులో ఏపుగాపెరిగిన కంప చెట్లు

బలహీన పడిన చెరువు కట్ట

అగళి, ఆగస్టు 8 ప్రభాతవార్త : మండలంలోని 26 మైనర్, మేజర్ ఇరిగేషన్ చెరువులు ఉన్నాయి. ఇప్పటికీ పెద్ద కుంటలను తలపించే ఇరిగేపల్లి, కోడిపల్లి, హెచ్‌డి హళ్లి, ఉల్లేకెర, పి.బ్యాడిగెర తదితర చెరువులు నిండాయి. ఇంకా పదుల సంఖ్యలో అగళి మండలంలో చెరువులు నిండాల్సి ఉంది. గత 30 ఏళ్లగా అగళి చెరువు నిండిన దాఖలాలు లేవు. ఎడతెరిపి లేని వర్షం ఈ సారి గత వారం నుంచి కురవడంతో ఎగువ ప్రాంతమైన గూబులగట్ట, రంగాపురం, బడవనపల్లి, నాగేపల్లి, చిత్తఅగళి, శివనగెర, కార్‌కెపల్లి, బసవనపల్లి, పైప్రాంతంలో దాదాపుగా చెరువులన్నీ నిండి మరువ పారుతున్నాయి. మొత్తం చెరువులు నిండటంతో సువర్ణముఖి నది రెండు రోజుల క్రితం అగళి మండలంలోకి ప్రవహించింది. అదే సువర్ణముఖి పాయ కట్టు కాలువ ద్వారా అగళి చెరువుకు నీరు చేరుతోంది. కాలువ ద్వారా వచ్చే నీరు రెండు చోట్ల గట్టు కాలువ తెగి నీళ్లు వృథా అయ్యాయి. ఇప్పుడు కూడా నీళ్లు ఆ కాలువ ద్వారా వేస్ట్ అవుతున్నాయి. అగళి చెరువుకు కట్టు కాలువనే కాకుండా కాశీయేరు, కోడిపల్లి మరువ ఏరు ఇవన్నీ చేరి పెద్ద చెరువు సగభాగమైంది. ఇక్కడమతలబు ఏమిటంటే అగళిచెరువు కట్ట మూడు నాలుగు చోట్ల చాలా బలహీన పడింది. చెరువు కట్ట మరమ్మత్తు కోసం అక్కడ రోడ్డునిర్మించడంతో తూతూమంత్రంగా చెరువు కట్టపైన మట్టి రాళ్లను వేసి పూడాచరని తెలుస్తోంది. పెద్దచెరువులో సగభాగం ఇప్పటికే నీళ్లు ఉండటం మూలంగా ఇటు ఎగువ ప్రాంతంలో వచ్చే నీరు అక్కడ అన్ని చెరువులు నిండిమరువ పారుతున్నాయి కావున ఇకపై వచ్చే నీరు అగళి చెరువుకు చేరుతుందని ఆ నీళ్లు చేరే లోపు మూడు నాలుగు చోట్ల బలహీన పడ్డ ఆ చెరువు కట్టపై ఒక మట్టిని తోలించి మరమ్మత్తు చేయిస్తే ఎలాంటి ప్రమాదం ఉండదని రైతులు అంటున్నారు. ముందు జాగ్రత్తగా ఇరిగేషన్ అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకుని బలహీన పడిన చెరువు కట్టను మరమ్మత్తు చేయిచాలని రైతులుకోరుతున్నారు. అదే విధంగా అగళి చెరువు కట్ట పెద్ద పెద్ద ముల్ల చెట్లు, పిచ్చి మొక్కలతో చెరువు అంతా నిండిపోయింది. ఆ చెరువులో నీళ్లు సరీగాకానరాని పరిస్థితి. చెరువు కట్టపై కూడా ఇలా పిచ్చి మొక్కలు పెరగడంతో చెరువు కట్ట బలహీన పడుతోంది. కావున ఎటు తిరిగి బలహీన పడ్డ చెరువు కట్టపై సత్వరమే మట్టితోలించిమరమ్మత్తు చేయిస్తే రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఇరిగేషన్ అధికారులు వెంటనే ఈ పని చేయాలని రైతులు కోరుతున్నారు.

ఇరిగేపల్లి చెరువు మరువ పారింది.. గ్రామస్తులు గంగ పూజ చేశారు

గంగమ్మకు గంగపూజ చేస్తున్న దృశ్యం

అగళి, ఆగస్టు 8 ప్రభాతవార్త : గత వారం రోజులుగా కురిసిన వర్షానికి మండల పరిధి లోని ఇరిగేపల్లి చెరువు మండలంలోనే మొట్ట మొదటిగా నిండి మరువ పారడంతో ఆ గ్రామస్తు లంతా కలిసి మరువ పారుతున్న గంగమ్మకు గంగపూజ చేశారు. ఆనవాయితీగా చెరువు నిండి మరువ పారిన వెంటనే గంగపూజ చేయాలి. అదిరైతులకంతా శ్రేయస్కరం. గంగపూజ చేస్తే రైతులకు మంచి జరుగుతుందని మరువ దగ్గర పెద్ద ఎత్తున పూలు, కుంకుమ, కొబ్బరి కాయలతో పూజలు నిర్వహించి చెరువు కట్ట వెనుకభాగంలో ఉన్న రైతు సోదరులంతా ఈ గంగమ్మ పూజలో పాల్గొన్నారు. గంగపూజ అనంతరం ఆ పూజకు హాజరైన వారందరికీ ప్రసాదాన్ని వితరణ చేశారు. గంగపూజ కార్యక్రమానికి సర్పంచు లింగరాజు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, రిటైర్డ్ అధ్యపకులు హనుమంతరాయప్ప, రామరాజు, కల్లట్టి హనుమంతరాయప ్ప, మూర్తి, రెడ్డి, మంజునాథ్, రాఘవేంద్ర, గ్రామస్తులంతా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రోడ్డు పనులకు ఎమ్మెల్యే భూమి పూజ

రోడ్డు పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే వెంకటరమణప్ప

పావగడ, ఆగస్టు 8 ప్రభాతవార్త : పావగడ నియోజకవర్గం లోని కుమట కోడిమడుగు స్టేట్ హైవే రోడ్డు పనులకు సోమవారం స్థానిక ఎమ్మెల్యే వెంకట రమణప్ప భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు నిర్మాణంలో భాగంగా కడమలకుంట నుంచి 4.14 కిలోమీర్లు 7.50కోట్లతో రోడ్డు నిర్మాణాన్ని చేపట్టారు. పెనుకొండ రోడ్డు నుంచి కడమలకుంట గ్రామంలోకి 25 లక్షల రూపాయలతో తారు రోడ్డు నిర్మాణాన్ని చేపట్టారు. పెనుకొండ రోడ్డు నుంచి బైరాపురం గ్రామంలోకి 25 లక్షల రూపాయలతో తారు రోడ్డు నిర్మాణాన్ని చేపట్టారు. రెండు కోట్ల 50 లక్షల రూపాయలతో హిందపురం వెంకటాపు రంరోడ్డు నిర్మాణం చేపట్టారు. నియోజకవర్గంలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్లన్నీ దెబ్బతిన్నాయని వాటి మరమ్మత్తులకు కూడా త్వరలోనే చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎఇఇ అనిల్‌కుమార్, ఎఇ-2 సత్తేంద్రరావు, కాంట్రాక్టర్ నరసింహ్మారెడ్డి, శేషగిరి, సుబ్బరాయప్ప తదితరులు పాల్గొన్నారు.

బిజెపి యువమోర్చా సంఘర్షణ ర్యాలీ విజయవంతం

ర్యాలీ నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

మడకశిర, ఆగస్టు 8, ప్రభాతవార్త : బిజెపి యువమోర్చా రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన యువ మోర్చా సంఘర్షణ యాత్ర బైక్ ర్యాలీ మడకశిర విచ్చేసిన సందర్భంగా మండల పరిధిలోని బుళ్ళసముద్రం గ్రామంలో బిజెపి రాష్ట్ర కిసాన్‌మోర్చా రాయలసీయ జోనల్ ఇన్‌ఛార్జ్ కె.చంద్రశేఖర్ మరియు యువమోర్చా పవన్‌కుమార్‌లు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా ఇన్‌ఛార్జ్ చంద్రమౌళి, యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు, రైల్వేస్ మినిస్ట్రి ఆఫ్ పిఎసి మెంబర్ తలుపుల గంగాధర, అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్ మెంబర్ రమేష్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార ్యదర్శి పార్థసారధి, ఆదర్శ, శ్రీనివాసులు, శంకర్, వెంకట్రామిరెడ్డి, నగేష్, రవితేజరెడ్డి, సాయిదేవానంద్, బుడి ఆనంద్‌లు పాల్గొ ్నారు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ జగన ్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీల మీద వైస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ శ్వేతపత్రం విడుదల చేయాలని అన్నారు. నిరుద్యోగ సమస్య అంతకంతకు పెరిగిందని, పిల్లలకు విద్యను దూరం చేస్తూ విలీనం పేరుతో పాఠశాలలను మూసివేస్తున్నారన్నారు. జగన్ మాటతప్పడు, మడమ తిప్పడు అంటుంటారు కానీ కేంద్రప్రభుత్వం ఇచ్చిన ఉచిత బియ్యాన్ని 4 నెలల నుండి ఇవ్వకుండా మోసం చేశారని, ఆ బియ్యాన్ని ఖచ్చితంగా ఇవ్వాలని లేని పక్షంలో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఈ యాత్ర 12 రోజులపాటు 10వేల కిలోమీటర్లు 175 నియోజవర్గాలు, 25 పార్లమెంటులు ప్రతి రోజు 20 కిలోమీటర్లు సాగుతుందని, తిరుపతిలో ప్రారంభమైన ఈ యాత్ర కర్నూలు మహాసభతో ముగుస్తుందన్నారు. అనంతరం మడకశిరకు బయలుదేరి పూలవర్షంతో భారీ ర్యాలీ నిర్వహించారు.

పాత్రికేయులను అసభ్య పదజాలంతో దూషిస్తే సహించేది లేదు

- పెనుకొండ జర్నలిస్టు యూనియన్

సమావేశంలో మాట్లాడుతున్న రవూఫ్

పెనుకొండ, ఆగస్టు 8 ప్రభాతవార్త : పాత్రికేయులను అసభ్య పదజాలంతో దూషిస్తే సహించేది లేదని పెనుకొండ జర్నలిస్టుయూనియన్ నేతలు పేర్కొన్నారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో సోమవారం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీనియర్ జర్నలిస్టు రవూఫ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు రామకృష్ణ మాట్లాడుతూ.. అధికార ప్రతిపక్ష పార్టీలకు చెందిన కొందరు వార్తలు రాసిన విలేకర్లను అసభ్యకరంగా దూషించడం భావ్యం కాదన్నారు. వార్తల అభ్యంతరకరంగా ఉంటే ఖండన ఇవ్వాలి కానీ వార్త రాసిన విలేకరని దూషించి భౌతిక దాడికి పాల్పడటం హేయమైన చర్య అన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు విలేకర్లతో సత్సంబంధాలు పెట్టుకోవాలన్నారు. వార్తలు మంచిగా రాస్తే ఆహా ఓహో అనడం వ్యతిరేకంగా రాస్తే దూషించడం సరైన పద్ధతి కాదన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే ఆయా పార్టీల కార్యాలయాల ముందు నిరసన ప్రదర్శనలు చేపడుతమని హెచ్చరించారు. రవూఫ్ మాట్లాడుతూ.. విలేకరులపై భౌతిక దాడులు చేయడం శోచనీయమన్నారు. జర్నలిస్టులందరూ ఐక్యమత్యంగా ఉంటే ఇలాంటి చర్యలను తిప్పికొట్టవచ్చన్నారు. ప్రస్తుతం విలేకరులందరూ ఏకతాటిపై వచ్చి ఇలాంటి ద్రురిణామాలను ఎదురించాలన్నారు. కొన్ని పార్టీలలో పదవులు వచ్చి రాగానే విలేకరులపై దూషణలకు దిగడం సరైంది కాదన్నారు. ఎందరో నాయకులు ఎదుగుదలకు విలేకరుల సహకారం ఉంటుందని ఆయన గుర్తు చేశారు. అందరూ ఐక్యమత్యంతో పోరాటం చేసి మన ఉనికిని కాపాడుకోవాలని అన్నారు. ఈ నేపథ్యంలో కొందరు విలేకరులు యూట్యూబ్ ఛానెల్ వల్ల ఇబ్బందులు గురి అవుతున్నామని, వాటిని అరికట్టకపోతే మన ఉనికి ప్రశ్నార్థకమవుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై సబ్‌కలెక్టర్; డిఎస్పీలకు ఫిర్యాదు చయాలని సమావేశంలో సభ్యులు తీర్మాణం చేశారు. ఈ సమావేశానికి మల్లికార్జున, ప్రకాష్‌గౌడ్, చంద్రమౌళి, నారాయణరెడ్డి, పోతులయ్య, గోవిందు రామాంజినేయులు, భాను, కిరణ్, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రసాద్, హరి, క్రిస్టఫర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

హేమావతి సిద్ధేశ్వరుని సన్ని ధిలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల

సిద్ధేశ్వర స్వామి సన్నధిలో విషేశ పూజలు దృశ్యం

అమరాపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త : శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన హేమావతి హేంజరు సిద్ధేశ్వర స్వామి సన్నిధిలో స్వామి వారికి నిర్వహిస్తున్న ప్రత్యే పూజా కార్యక్రమాలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుల తిప్పేస్వామి కుటుంబ సమేతంగా విచ్చేసి ప్రత్యేక పూజలు చేయించుకున్నారు. సిద్ధేశ్వరస్వామి దేవాలయంలో దొడ్డేశ్వరునికి కూడా అభిషేకం, మహారుద్రాభాషేకం, అర్చనలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శివకుమారస్వామి, సిద్ధలింగేశ్వరస్వామిలు పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ కుటుంబ సభ్యులతోపాటు స్థానిక టీడీపీ నాయకులకు తీర్త పస్రాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్సీని సన్మానించారు. ఇందులో టీడీపీ మాజీ సర్పంచ్‌కుమారస్వామి, గొళ్ల మారన్నపల్లి రామచంద్రప్ప, ఎంపీటిసి ఓంకార్‌స్వామి, మాజీ ఎంపీపీ మీనాక్షి, రామిరెడ్డి, నియోకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జయకుమార్, మాజీ సర్పంచ్ హనుమంతరాయ, న్యాయవాధి కృష్ణమూర్తి, శివన్న, శ్రీరాములు, తిమ్మన్న శ్రీనివాస్, సిద్ధేశ్వర తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల సమక్షంలో మాజీ ఎమ్మెల్సీ

నూతన ఎస్ఐగా బిటి. వెంకటేశ్వర్లు

బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ

అమరాపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త) : అమరాపురం పోలీస్ స్టేషన్ నందు నూతన ఎస్ఐగా బిటి. వెంకటేశ్వర్లు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన 2019 ఎన్నికల సమయంలో పోలీసు స్టేషన్ నందు విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో పరిస్థితులు తెలుసుననీ,, మట్కా, గ్యాంబ్‌లింగ్, గుట్కా కర్నాటక మద్యం, అక్రమ ఇసుక రవాణా చేస్తే అలాంటి వారిపై కఠిన చర్యలుతీసుకుంటామనిహెచ్చరించారు. గ్రామాల్లో జరుగు అసాంఘిక కార్యక్రమాలపై ప్రజలు 9441825793 కు ఫోన్ చేసి సమాచారం అందిస్తే వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు. మండలంలో వర్షాలు భారీగా కురుస్తున్నందున్న వంకలు, వాగులు, కుంటలు చెరువుల వద్దకు వెళ్లకూడదని పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని మండల ప్రజలకు సూచించారు.

పావగడలో 1750 అడుగుల త్రివర్ణ పతాకం ప్రదర్శన

175 అడుగల త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శిస్తున్న దృశ్యం

పావగడ, ఆగస్టు 8 ప్రభాతవార్త : 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రొద్దం గ్రామానికి చెందిన లక్ష్మినారాయణ గుప్తా, పావగడ వివేకానంద విద్యా సంస్థల అధినేత డాక్టర్ జి.వెంక ట్రామయ్య ఆధ్వర్యంలో సోమవారం పావగడ పట్టణంలో 1750 అడుగుల త్రివర్ణ పతాకాన్ని వివేకానంద కళాశాల నుంచి పట్టణంలోని స్టేడియం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మినారాయణ గుప్తా, డాక్టర్ జి.వెంకట్రామయ్యలు మాట్లాడుతూ.. అతిపెద్ద జాతీయ జెండా ప్రదర్శనతో తమదేశభక్తిని చాటుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో వివేకానంద విద్యా సంస్థ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

వాలంటీర్ ఆత్మహత్య

నాగరాజు (ఫైల్‌ఫోటో)

హిందూపురం టౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త : హిందూపురం రూరల్ సంజీవరాయునిపల్లి గ్రామంలో వాలంటీర్‌గా విధులు నిర్వహించే నాగరాజు (24) ఆదివారం గ్రామ సమీపంలోని బావిలోపడి ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు ఇలా వున్నాయి. ఉడుగుపల్లి గ్రామానికి చెందిన హనుమంతప్ప, శాంతమ్మల కుమారుడు నాగరాజు సంజీవరాయునిపల్లిలో వాలంటీర్‌గా విధులు నిర్వహించేవాడు. ఈ క్రమంలో నాగరాజు ఆదివారం ఇంటి నుండి వెళ్లిపోయి బావిలో శవమై తేలాడు. మృతుని జేబులో సూసైడ్ నోట్ వుందని ఆత్మహత్యకు గల కారణాలు పోలీసుల దర్యాప్తులో తేలనున్నాయి.

ధర్మవరంలో తెలుగు దేశం పార్టీ జెండా ఎగరాలి .. అదే లక్ష్యంతో పనిచేయండి

- ప్రజా సమస్యలపై ప్రభుత్వంపై పోరాటం చేద్దాం- పరిటాల శ్రీరామ్

మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

ధర్మవరం, ఆగస్టు 8 ప్రభాతవార్త : నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ జెండా ఎగరాలి.. అందుకోసం ఇప్పటి నుంచి విశ్రమించకుండా పని చేద్దామని, ప్రజా సమస్యలపై పోరాడుదామని తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం ధర్మవరంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో రూరల్ మండల టీడీపీ నాయకులతో శ్రీరామ్ సమావేశమయ్యాడు. పార్టీ సభ్యత్వంపై బూత్ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. పార్టీ బలోపేతం గురించి చర్చించారు. పాతవారితోపాటు తటస్థంగా ఉన్న వారితో సభ్యత్వం చేయించే విధంగా నాయకులు చొరవ తీసుకోవాలన్నారు. టీడీపీ సభ్యత్వం అంతే ఒక భరోసా అన్న నినాదాన్ని జనంలోకి తీసుకెళ్లాలన్నారు. అలాగే ఓటరు జాబితాపై ఇప్పటి వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోరంట్ల మాదవ్ కులలామధ్య చిచ్చుపెట్టడం మానుకోండి

కురుబ కులానికి సముచిత స్థానం ఇచ్చింది తెలుగుదేశం

తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత

మాట్లాడుతున్న సవిత

పెనుకొండ ఆగస్టు08 ప్రభాతవార్త : కులాల మధ్య చిచ్చుపెట్టడం మానుకో గోరంట్ల మాదవ్ అంటూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత హితవు పలికారు. సోమవారం పట్టణంలోని ఆమె స్వగృహంలో విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సభ్యసమాజం తలదించుకునే విధంగా గోరంట్ల మాదవ్ అసభ్య కరమైన విడియోలు వెలుగు చూశాయన్నారు. ఇలాంటి పనికి మాలిన పని చేయడం కులానికే కాదు యావత్ దేశానికే చెడ్డపేరు తెచ్చేలా ఉందన్నారు. తాను చేసిన తప్పున్పను కప్పిపుచ్చుకోడానికి కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆమె విమర్శించారు. కుల

07ATP27.qxd:07ATP27.qxd 09/08/22 10:26 PM Page 1

రెవెన్యూ మాయాజాలంపై స్పందనలో అర్జీ-న్యాయం చేయాలంటూ వినతి పత్రం

- పట్టాభూమిని వేరెవారిపేరుతో అడంగల్
- గతంలోనూ సంతే కొండాపురం విఆర్ఓపై పిర్యాదులు

తహశీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం ఆగస్ట్ 08 ప్రభాతవార్త, : మండల కేంద్రంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్,స్పందన కార్యక్రమంలో 4 అర్జీలు వచ్చినట్టు తహశీల్దార్ బాలకిషన్ తెలిపారు.నాలుగు అర్జీలు రెవెన్యూపై వచ్చి అర్జీలని తెలిపారు ఇదిలావుండగా తనభూమిని తనకు ఇప్పించాలని సంతే కొండాపురం గ్రామానికి చెందిన నీలకంటారెడ్డి స్పందనలో అర్జీ ఇచ్చారు తన తాతల కాలంనాటి భూమి సర్వేనెంబర్ 53-2 లెటర్‌లోని 4-33 సెంట్లభూమిని గొల్ల గోవిందు తండ్రి గొల్ల కెంచప్ప అనేవ్యక్తికి 31తేది డిశంబర్ 2020లో చేయించారని ఈదేమి అనిఅడిగితే సంతే కొండాపురం విఆర్ఓ గొల్ల గోవిందు దగ్గర నీపేరుమీద రిజిస్టర్ చేయించుకోమని సమాదానం చెప్పారని నీలకంటారెడ్డి తహశీల్దార్‌కు విన్నవించుకొన్నారు. మాతాతల కాలం 1970లోనే మాతాతగారైన నీలకంటారెడ్డి పేరుపై అప్పట్లో పట్టాఇచ్చారని తెలిపారు.వంశపారంపర్యంగా వస్తున్న పట్టాభూమిని ఏఅదారంతో వేరేవాళ్ళకు అడంగల్ చేశారని ఇప్పటికైనా తన భూమిని తనకు ఇప్పించి సంబందిత అధికారులపై చర్యలు తీసుకోవాలని విన్నవించుకొన్నారు.తహశీల్దార్ బాలకిషన్‌ను వివరణ కోరగా అర్జీపై సమగ్రవిచారణ జరిపి నివేదికను అర్‌డీఓకు పంపిస్తానని అన్నారు

గిరిజన సంక్షేమ బాలికల గురుకులంలో సీట్ల భర్తీకు దరఖాస్తు ఆహ్వానం

-గురుకులం ప్రిన్సిపాల్ శివనాగేశ్వరరావు

ఉరవకొండ, ఆగస్టు 8 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని ఆం ధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో వివిధ తరగతుల్లో ఖాళీగావున్న సీట్ల భర్తీకు విద్యార్థినులు పాఠశాలలో నేరుగా దరఖాస్తు చేసుకోవాలని గురుకులం ప్రిన్సిపాల్ శివనాగేశ్వరరావు కోరారు. సోమవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. 3వ తరగతిలో 29 సీట్లు, 4వ తరగతిలో 27 సీట్లు, 5వ తరగతిలో 18 సీట్లు, 7వ తరగతిలో 8 సీట్లు, 8,9 తరగతుల్లో 10 సీట్ల చొప్పున ఖాళీలు ఉన్నాయన్నారు. ఇతర వివరాల కోసం 91821 05681కు ఫోన్ చేయాలని సూచించారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ ర్యాలీ

- పట్టణ ప్రధాన వీధుల్లో రెపరెపలాడిన మువన్నెల జండా

ఉరవకొండలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జరిగిన ఆజాదీకా అమృత్ మహోత్సవ్ ర్యాలీ

ఉరవకొండ, ఆగస్టు 8 ప్రభాతవార్త

దేశానికి స్వాతంత్ర్య సిద్ధించి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఉరవకొండ పట్టణంలో సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో భారీర్యాలీ కొనసాగింది. స్థానిక కళాశాల నుండి విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు జాతీయ జండాలను చేతబట్టగా ప్రారంభమైన ర్యాలీ పట్టణ ప్రధాన వీధుల గుండా క్లాక్‌టవర్ వరకు కొనసాగింది. ర్యాలీలో మేరా భారత్ మహాన్ అంటూ నినాదాలు హోరెత్తాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ కె.ఎన్.అరుణజ్యోతి, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు వెంకటరాముడు, అల్తాఫ్, ఫిజికల్ డైరెక్టర్ ప్రశాంత్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

10న ఉరవకొండలో ఉచిత గుండె వైద్య శిబిరం

-కరపత్రాలు విడుదల చేసిన గుంతకల్లు డీఎస్పీ యు.నరసింగప్ప



ఉచిత గుండె వైద్య శిబిరం కరపత్రాలు విడుదల చేస్తున్న డీఎస్పీ యు.నరసింగప్ప, సీఐలు బి.శేఖర్, వి.హరినాథ్ నిర్వాహకులు

ఉరవకొండ, ఆగస్టు 8 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీ లక్ష్మినరసింహా కాలనీలో ఈనెల 10వ తేదీన బుధవారం ఆంధ్రప్రదేశ్ పోలీస్‌శాఖ, జైకిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కిమ్స్ సవేరా హాస్పిటల్, ఎల్‌వి ప్రసాద్ కంటి ఆసుపత్రి సహకారంలో జరిగే ఉచిత గుండె వైద్య శిబిరాన్ని గుండె సంబంధ రోగులు సద్వినియోగం చేసుకోవాలని గుంతకల్లు డీఎస్పీ యు.నరసింగప్ప పిలుపునిచ్చారు. పట్టణంలోని స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం ఆయన సీఐలు బి.శేఖర్, వి.హరినాథ్, జైకిసాన్ ఫౌండేషన్ ప్రతినిధులు నాగమల్లి ఓబులేష్, షేక్షావలి, సుపుత్ర, పురుషోత్తంలతో కలిసి కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ బుధవారం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాన్నం 3 గంటల వరకు జరిగే వైద్య శిబిరంలో జి.ఆర్.బి.యస్, బి.పి, ఇ.సి.జి, 2డి ఎకో పరీక్షలను అనుభవజ్ఞులైన వైద్యులు చేస్తారన్నారు. గుండె నొప్పి/ఛాతి నొప్పి, గుండె దడ, ఆయాసం, కళ్ళు తిరగడం, గుండెలో మంట కలగటం, ఛాతిలో బరువుగా ఉండటం, నిద్రలో ఆయాసం వచ్చి లేచి కూర్చోవడం, కాళ్ళు వాపురావడం, చెమటలు పట్టడం లాంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఒక ఉసిరి, జామ పండ్ల మోక్కను అందించడం జరుగుతుందన్నారు.

ఫించన్‌దారులకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు వినతి

కలెక్టర్‌కు వినతిపత్రం అందచేస్తున్న ఎంపిపి

చిలమత్తూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త : మండలంలో దాదాపు 105 మంది వితంతు ఫించన్లు అర్హులై వుండి సాంకేతిక కారణాలతో రానందున వారికి సత్వరమే న్యాయం చేయాలని చిలమత్తూరు మండల ఎంపిపి విఎస్ పురుషోత్తంరెడ్డి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్‌ను కోరారు. సోమవారం ఆయన సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందచేశారు.

పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడు

కళ్యాణదుర్గం, అగస్టు 8 ప్రభాతవార్త

జిల్లా వడ్లెర్ల సంఘం ప్రధాన కార్యదర్శి వడ్డే నాగరాజు.లక్ష్మిదేవిల కుమారుడు వడ్డే గోవర్ధన్‌సాయి జన్మదిన వేడుకలను వేడుకగా నిర్వహించగా, తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడగట్ట నారాయణ, అనంత పార్లమెంటు అధికారప్రతినిధి కొల్లప్ప, పట్టణ కన్వీనర్ మురళి, రాష్ట్ర తెలుగుయువత కార్యదర్శి విరుపాక్షి తదితరులు పాల్గొని చిన్నారి బర్త్‌డే కేక్ కట్ చేసి, శుభాశీస్సులు అందజేసారు.ఈ సందర్భంగా పలువురు అభిమానులు ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడుతో సెల్ఫీలు దిగేందుకు ఉత్సాహపడ్డారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన తేనీటి విందులో టిడిపి నాయకులు కామక్కపల్లి నాగరాజు, శ్రీరాములు,రాము,వనిత,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అజీదీ కా అమృత్ మహోత్సవ్ ర్యాలీ..జాతీయ జెండాలతో విద్యార్థులు.

- ప్రధాని పిలుపు దేశానికి మలుపు

-హర్‌ఘర్ తిరంగ -జాతీయ జెండా చేతపట్టి మేరా భారత్ మహాన్ అంటూ దద్దరిల్లిన నినాదాలు

కుందుర్పి,ఆగస్టు8 ప్రభాతవార్త

ర్యాలీకి సిద్దంగా వున్న విద్యార్థులు

భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి 75సంవత్సరాలు అయిన సందర్భంగా దేశ ప్రధాని నరేంద్రమోది పిలుపు అజాదీ కా అమృత్ మహోత్సవ్ హర్ ఘర్ తిరంగ దేశానికే మలుపు అంటున్నారువిద్యావంతులు. మండలకేంద్రంలో సోమవారం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల నుండి విద్యార్థులు ఉపాధ్యాలు జాతీయ జెండా చేతపట్టి ప్రధాన రహదారి గండా అజాదీ కా అమృత మహోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించారు.స్వాతంత్రసమ రయోదుల సేవలు కొనియాడుతూ,జాతీయ జెండాకు పితామహుడు శ్రీశ్రీపింగళివెంకయ్యను కొనియాడారు. అజాదీకా అమృతమహోత్సవ్‌లో విదార్థులు,విద్యార్థినులు,ఉపాధ్యాయలు పాల్గొన్నారు, విద్యారులకు స్వీట్సు పంపిణి చేసారు.

జెఇఇ మెయిన్స్‌లో పురం విద్యార్థికి 10వ ర్యాంకు

హిందూపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త

హిందూపురం పట్టణానికి చెందిన హరేన్‌సాత్విక్ అనే విద్యార్థి ఆలిండియా జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో 10వ ర్యాంకు సాధించాడు. హరేన్‌సాత్విక్ పట్టణంలోని ఎంజిఎం కళాశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. దీంతో విద్యార్థిని తల్లిదండ్రులతో పాటు పలువురు అభినందించారు.

తల్లిదండ్రులతో సాత్విక్

వైకాపా పాలన ఆర్భాటాలకే పరిమితం

హిందూపురం టౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త

ర్యాలీ నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

వైకాపా అధికారం చేపట్టి మూడు సంవత్సరాలవుతున్నా ఆర్భాటాలకే పరిమితమైందని బిజెపి నాయకులు ఆరోపించారు. సోమవారం పట్టణంలో నిర్వహించిన భారతీయ జనతా యువమోర్చా సంఘర్షణయాత్రలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రమౌళి, రాష్ట్ర కార్యదర్శి రమేష్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో ప్రజలంతా సుభిక్షంగా వున్నారంటూ ముఖ్యమంత్రి సంబరపడిపోతున్నారని వైకాపా పాలనలో రాష్ట్రానికి రాజధాని లేదు, రాజకీయ కోణంలో జిల్లాల ఏర్పాటు, అభివృద్ధి ఊసేలేదని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు పిడి పార్థసారధి, ఆదర్శ్‌కుమార్, రమేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భారీ ఇమాం మకానంలో ప్రత్యేక ప్రార్థనలు

గుత్తి, ఆగస్టు 8 ప్రభాతవార్త

మకానంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న దృశ్యం

మొహరం పురస్కరించుకుని గుత్తి పట్టణంలోని భారీ ఇమాం మకానంలో స్వామివారికి ప్రత్యేక ప్రార్థనలు గావించారు. ఈ సందర్భంగా వైకాపా నేత జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మంజునాథ్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ హుసేన్‌పీరాలు స్వామివారికి ప్రత్యేక చద్దర్లతో పాటు లడ్డు సమర్పించారు. ప్రజలు సుభిక్షంగా వుండాలని ఆకాంక్షిస్తూ వారు ప్రత్యేక ప్రార్థనలు గావించారు. మొహరం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ, రూరల్ ప్రాంతాల్లో సిఐ వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ బూసా సుధీర్‌రెడ్డి, కౌన్సిలర్ వాల్మీకి శివ, వరదరాజులు, ఫారుక్, బూత్ కమిటీ కన్వీనర్ రంగస్వామి, ఖలీల్, రాజేష్, షఫి, మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారుల పట్ల నిర్లక్ష్యం వద్దు - జిల్లా ఎస్‌పి

రికార్డులను పరిశీలిస్తున్న ఎస్‌పి

హిందూపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త

పోలీసుస్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా కేసులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సత్యసాయి జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్‌సింగ్ పేర్కొన్నారు. సోమవారం హిందూపురం రూరల్ అప్‌గ్రేడ్ పోలీసుస్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అయితే కొంతకాలం క్రితం హిందూపురం రూరల్ కిరికెర గ్రామానికి చెందిన మహిళ శారదమ్మ తనను కొందరు రేప్ చేశారని అయితే అప్‌గ్రేడ్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన స్పందన కార్యక్రమంలో ఎస్‌పికి ఆమె ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన రోజు ఎస్‌పి అదే పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేసి కేసుకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నట్లు సమాచారం.

ప్రజల దాహార్తిని పరిష్కరిస్తాం

-మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ

బోరు వేయిస్తున్న దృశ్యం

గుత్తి, ఆగస్టు 8 ప్రభాతవార్త

గుతి మున్సిపాలిటీలో ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యను పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చైర్‌పర్సన్ వన్నూర్‌బీ పేర్కొన్నారు. పట్టణంలోని 14వవార్డు పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజల విజ్ఞప్తి మేరకు సోమవారం ఆ ప్రాంతంలో నూతన బోరు వేయించారు. ఈ సందర్భంగా భూమిపూజ చేశారు. అన్ని వార్డుల్లో నీటి సమస్య పరిష్కారానికి ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కృపాసుజాత, షఫి, మున్సిపల్ ఎఇ శరత్‌చంద్ర, రాజా, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పెద్ద సరిగెత్తు కార్యక్రమం

స్వామివారికి నైవేద్యం సమర్పించిన భక్తులు

శెట్టూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఈ శుభ పర్వదినం పీర్ల పండుగలో భాగంగా సోమవారం స్వామి వారి పెద్ద సరిగా ఎత్తు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్వామివారికి భక్తాదులు మొక్కుబడులుగా బెల్లం పానకం సమర్పించారు. కోరిన కోరికలు తీర్చ గలిగే పీర్ల స్వామికి తమ మొక్కుబడులను చెల్లించి తమను చల్లగా దీవించాలని పంటలు సక్రమంగా పండేట్లు,సకాలంలో వర్షాలు కురిసి చల్లగాచూడాలని స్వామివారిని కోరుకున్నారు. స్వామివారి అగ్గిగుండం చుట్టూ ప్రదక్షిణలు చేసి తమ భక్తిని చూపించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శెట్టూరు మండలం పోలీసుల వారు గట్టి బందోబస్తు నిర్వహించారు.

లేపాక్షిలో 522 అడుగుల జాతీయ జెండా భారీ ప్రదర్శన

-పాఠశాల నుండి నంది విగ్రహం వరకు ర్యాలీ

లేపాక్షి, ఆగస్టు 8 ప్రభాతవార్త

522 అడుగుల జాతీయ జెండాను ప్రదర్శిస్తున్న దృశ్యం

ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా లేపాక్షి ఓరియంటల్ ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు సోమవారం 522 అడుగుల జాతీయ జెండాను ప్రదర్శించారు. జాతీయ జెండాను ఓరియంటల్ ఉన్నత పాఠశాల నుండి నంది విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి జాతీయ పతాకాన్ని ప్రదర్శించారు. మొదట పాఠశాల కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసులు అధ్యక్షతన జాతీయ జెండాను ప్రదర్శించి జాతీయగీతాన్ని ఆలపించారు. భారతదేశానికి స్వాతంత్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి ఇంటి ముందు జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని నినాదాలు చేశారు. అనంతరం స్వేచ్ఛ, సమానత్వం, సమాజాభివృద్ధి, సమైక్యతకు జాతీయ జెండా చిహ్నమని ఉపాధ్యాయులు, అధికారులు విద్యార్థులకు తెలియచేశారు. ఈ ర్యాలీలో సర్పంచు ఆదినారాయణ, జెడ్‌పిటిసి శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపిపి అంజనరెడ్డి, తహశీల్దార్ బాబు, ఎంపిడిఒ నరసింహనాయుడు, ఓ.నాగరాజు, ఎస్ఐ మునీర్‌అహ్మద్, ఇఒఆర్‌డి శివన్న, ప్రధానోపాధ్యాయులు గిరిధర్, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయండి

పుట్టపర్తిరూరల్, ఆగస్టు 08, ప్రభాతవార్త : ఎపిటిఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు చేపట్టనున్న 100 రోజుల పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11వ తేదిన చేపట్ట దలచిన కలెక్టరేట్‌ముట్టడి కార్యక్రమాన్ని శ్రీసత్యసాయి జిల్లాలోని 32 మండలాల ఎపిటిఎఫ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనంకి అశోక్‌కుమార్, గౌరవాధ్యక్షుడు పి.వి. మాధవ, జిల్లా అధ్యక్షుడు కోడూరు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి త్రిమూర్తి, జిల్లా కార్యదర్శి ఆర్.చంద్రలు ఒక ప్రకటనలో కోరారు. ఇందినిమిత్తం సోమవారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాఠశాలల విలీన ప్రక్రియ నిలిపివేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, ఉన్నత పాఠశాలల్లో బోధనా మాధ్యమంగా రెండు మీడియంలను కొనసాగించాలన్నారు. ఈ సమావేశంలో పుట్టపర్తి , కొత్తచెరువు మండలాల బాధ్యులు హరిప్రసాద్, రాజశేఖర్, ఈశ్వరప్ప, సాయిశివ, చంద్రమోహన్, చెన్నకేశవ, శ్యాంసుందర్, రామక్రిష్ణ, గంగాధర్, జయరామ్, రవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అజాదిక అమృత్ మహోత్సవ్‌ను విజయవంతం చేయండి: సబ్ కలెక్టర్ నవీన్

మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ నవీన్,

పెనుకొండ ఆగస్టు08 ప్రభాతవార్త

అజాదిక అమృత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెనుకొండ సబ్ కలెక్టర్ నవీన్ అధికారులను ఆదేశించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో పలు శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 15

హాజరైన అధికారులు

స్వాతంత్రదినోత్సవం సందర్భంగా పెనుకొండ పట్టణంలో స్వాతంత్ర దినోత్సవ ఉత్సవాలును పెద్ద ఎత్తు చేపట్టాలన్నారు. 500 మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించాలన్నారు. దేశ నాయకుల వేషధారణ వేయించి పట్టణంలో ర్యాలీ చేపట్టేందుకు సన్నామకలు చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరిలో దేశభక్తిప పెంపొందించేందుకు కార్యక్రమాలు రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ స్వర్ణలత, యంపిడిఓ శివశంకరప్ప, కమీషనర్ వంశీకృష్ణబార్గవ్, చైర్మన్ ఉమ్మార్‌ఫరూక్, ఇతర అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాలను తనిఖీ చేసిన ఎంఇఒ

వంటగదిని పరిశీలిస్తున్న ఎంఇఒ కుళ్లాయప్ప

గుంతకల్లు టౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త

స్థానిక దోనిముక్కలరోడ్డులోని కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాలను సోమవారం ఎంఇఒ కుళ్లాయప్ప తనిఖీ చేశారు. వంటగది, తరగతి గదులను, మరుగుదొడ్లను పరిశీలించారు. మెను ప్రకారం భోజనాలు అందుతున్నాయా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల రికార్డులను ఆయన పరిశీలించారు. ప్రభుత్వ మెను ప్రకారం భోజనాలు అందించాలని విద్యార్థినిలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడలని స్పెషల్ అధికారిని మెహముదాబేగంను ఆదేశించారు.

ముళ్లపొదల్లో..ఎముకలే ఆనవాళ్లుగా..మహిళ శవం

-మృతి చెంది నెల కావడంతో ఎముకలే మిగిలాయి

-సంఘటనా స్థలాన్ని పరిశీలించిన సిఐ సుబ్బరాయుడు..అక్కడికక్కడే కళేబరం ఖననం

ముళ్లపొదల్లో శవం ఆనవాళ్లను పరిశీలిస్తున్న సిఐ, ఎస్ఐలు

గోరంట్ల, ఆగస్టు 8 ప్రభాతవార్త

పల్లెలకు సుదూర ప్రాంతంలో అటవీప్రాంతాన్ని తలపించే ముళ్ల పొదల్లో గుర్తుతెలియని మహిళ శవం బయటపడినప్పటికి దాదాపు నెల కావస్తున్న నేపథ్యంలో శరీరానికి సంబంధించిన వివిధ రకాల ఎముకలు ఒక్కొక్కటి ఒక చోట ఎముకలే ఆనవాళ్లుగా వెలుగుచూసిన ఘటన చోటు చేసుకుంది. మహిళ మృతి చెందిన పరిసరప్రాంతాల్లో మొత్తం ఒక్కొక్క ఎముక ఒక చోట పడివుండడాన్ని పరిశీలిస్తే ఒక్కసారిగా హృదయవిదారకం చోటు చేసుకుంటోంది. అక్కడి పరిస్థితులను బట్టి చూస్తే 20 నుండి 30 రోజుల వ్యవధి ఆ మహిళ చనిపోయి వుంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న స్థానిక సిఐ సుబ్బరాయుడు, ఎస్ఐలు బాబు, ఇక్బాల్ తమ సిబ్బందితో సోమవారం అక్కడికి చేరుకుని గుర్తుతెలియని మహిళ మృతి చెందిన తీరు పరిసర ప్రాంతాల్లోని పలు ఆనవాళ్లపై ఆరా తీశారు. అయితే మహిళ కట్టుకున్న చీర, జాకెట్‌తో పాటు సమీపం ప్రాంతంలో తాళిబొట్టు, కాళ్ల వెండి పట్టీలు, ఒక తాయత్తు పడి వున్నాయి. అయితే ముళ్లపొదల మధ్య మహిళను హత్య చేసి పడవేశారా, లేక అత్యాచారానికి గురై చనిపోయిందా, ఇతర ప్రాంతాల్లో చంపబడి ఇక్కడ పడవేసి వున్నారా వంటి కోణాల్లో పోలీసులు ఆరా తీస్తున్నారు. ప్రధానంగా మృతదేహం ముళ్లపొదల్లో పడినప్పటికి కొన్ని జంతువులు శవాన్ని కొంత దూరం ఈడ్చుకువచ్చి శరీంలోని మాంసం ముద్దలను తినేసినట్లు అక్కడ సంఘటనను బట్టి, దొరికిన ఆధారాలను బట్టి అనుమానం వ్యక్తమవుతోంది. అదే ప్రాంతంలో కొన్ని సంవత్సరాల క్రితం ఇదే తరహాలో ఒక మహిళ చనిపోవడం ఆలస్యంగా నిందితులు జైలుకు వెళ్లడం వంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి .గోరంట్లకు సరిహద్దు ప్రాంతం కావడంతో శవం పడి వున్న ప్రాంతం పల్లెలకు దూరంగా వుండడం ముళ్లపొదల ప్రాంతంగా వుండడంతో నేరస్తులకు అసాంఘిక కార్యకలాపాలకు ఆ ప్రాంతం నిలయంగా మారుతోంది. కర్నాటక ప్రాంతం అతి సమీపంలో వుండడంతో ఆ ప్రాంతానికి చెందిన కొందరు వ్యక్తులు ఇక్కడికి చేరుకుని ఇలాంటి కార్యక్రమాలకు ఏమైనా పాల్పడ్డారా అన్న కోణంలో పోలీసులు విచారణ ప్రారంభించినట్లు తెలుస్తోంది. గత మూడు నాలుగు సంవత్సరాలుగా లేని సంఘటన సోమవారం వెలుగు చూసింది. పులేరు - బూదిలికి వెళ్లే ప్రధాన రహదారికి సమీపంలో అక్కమ్మగుడి, మరియు ముస్లిం స్మశానవాటిక సమీపంలో ముళ్లపొదల మధ్య సోమవారం ఈ సంఘటన వెలుగు చూసింది. దీంతో స్థానిక సిఐ సుబ్బరాయుడు పెనుకొండ నుండి ప్రభుత్వ వైద్యులను పిలిపించి సంఘటనా స్థలంలో నిబంధనల ప్రకారం పోస్టుమార్టం నిర్వహించి ఆ ప్రాంతంలో ఖననం చేశారు. మృతురాలి వద్ద దొరికిన బట్టలు, ఇతర వస్తువుల ఆధారంగా వివరాలు సేకరించేందుకు పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ ప్రారంభిస్తున్నారు.

తృటిలో తప్పిన బస్సు ప్రమాదం.. ఊపీరి పిల్చుకున్న ప్రయాణికులు

అమరాపురం, ఆగస్టు 8 (ప్రభాతవార్త) : మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలోనున్న జాలిబావి మలుపు వద్ద సోమవారం అమరాపురం నుంచి మడకశిరకు వెళ్తున్న ఏపిఎస్ ఆర్టీసీ బస్సు, కర్నాటక కేఎస్ ఆర్టీసీ బస్సు వేగంగా రావడంతో ఎదురెదురుగా ఢీకొట్టుకునే పరిస్థితిని పసిగట్టిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ చాకచక్యంగా మలుపు వద్ద బస్సును ప్రక్కకు తీప్పడం ద్వారా ప్రమాదానికి గురికాకుండా ఊపీరి పీల్చుకున్నట్లు బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు తెలిపారు. కెఎస్ఆర్టీసీ బస్సు ను డ్రైవర్ అతివేగంగా నడుపడుతూ ఢీకొట్టినట్లు ప్రయాణికులు తెలిపారు.

08ATP27.qxd:08ATP27.qxd 09/08/22 10:55 PM Page 1

స్వతంత్ర దినోత్సవ ఏర్పాట్లను సత్వరం పూర్తి చేయండి
- అడిషనల్ ఎస్‌పి రామకృష్ణ ప్రసాద్

శ్రీసత్యసాయిజిల్లా, ఆగస్టు 08, ప్రభాతవార్త ప్రతినిధి: శ్రీసత్యసాయి జిల్లా ఏర్పాటు అనంతరం ప్రప్రథమంగా జరుగుతున్న స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని అత్యంత ఘనంగా వేడుకలను నిర్వహించేందుకు జరుగుతున్న ఏర్పాట్లు సత్వరం పూర్తి చేయాలని జిల్లా అడిషనల్ ఎస్‌పిరామకృష్ణ ప్రసాద్ సూచించారు. సోమవారం 76వ స్వాతంత్ర వేడుకల నిర్వాహణకు కేటాయించిన సిరిసేవ ప్రభుత్వ స్థలంలో ఎఎస్‌పితో పాటు పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, తహశీల్దార్ భాస్కర్‌నారాయణ, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, పట్టు పరిశ్రమల శాఖ జెడి పద్మ, వివిధ శాఖల అధికారులు పనులు జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఎస్‌పి మాట్లాడుతూ, ముఖ్యంగా ఆర్‌అండ్‌బి, రెవెన్యూ, పోలీస్, విద్యుత్, విద్య, వైద్య, ఆరోగ్యం, మున్సిపల్, అగ్నిమాపకం తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనులు పూర్తి చేయాలన్నారు. విఐపిల ప్రవేశం, ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు, అవార్డు గ్రహీతలు, పాత్రికేయులకు సిట్టింగ్ ఏర్పాట్లు, సభావేదిక, వాహనాల పార్కింగ్, శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వాహణ, త్రాగునీటి వసతి, పారిశుద్ధ్య పనులు, పోలీసు భద్రత, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై స్టాళ్ళ ఏర్పాటు పనులకు సంబంధించి ఆయా శాఖల అధికారులు దృష్టి సారించాలన్నారు. అలాగే వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన వన శాఖ అధికారి చంద్రశేఖర్ ఎపిఎంఐపి పిడి సుదర్శన్, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ చాంద్‌బాషా, చేనేత శాఖ ఎడి రమేష్, డ్వామా ఎపిడి రఘునాథ్ రెడ్డి, సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, సర్వేయర్ లక్ష్మిబాయి పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలిస్తున్న అధికారులు దృశ్యం

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు
-ఒకరి పరిస్థితి విషమం

లేపాక్షి, ఆగస్టు 8 ప్రభాతవార్త : మండలంలోని సాయిదుర్గ ట్రస్ట్ సమీపంలో సోమవారం ఆటో, మోటర్‌సైకిల్ ఢీ కొన్న సంఘటనలో ఇరువురికి గాయాలయ్యాయి. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా వుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. లేపాక్షి గ్రామానికి చెందిన చంద్ర ఆటో నడుపుకుంటూ దేమకేతేపల్లి నుండి లేపాక్షి వైపు వెళుతున్నాడు. అయితే చిలమత్తూరు మండలం దేమకేతేపల్లి గ్రామానికి చెందిన ఆదెప్ప మోటర్‌సైకిల్‌పై లేపాక్షి నుండి దేమకేతేపల్లికి వైపు వెళుతున్నాడు. సాయిదుర్గ ట్రస్ట్ సమీపంలో ప్రమాదవశాత్తు ఆటో, మోటర్‌సైకిల్ ఢీ కొనడంతో మోటర్‌సైకిల్‌పై వెళుతున్న వ్యక్తికి స్వల్పగాయాలు కాగా ఆటో డ్రైవర్‌కు రెండు కాళ్లు విరిగాయి. అయితే ఆటోలో ప్రయాణిస్తున్న గంగాధరప్పకు కూడా స్వల్పగాయాలయ్యాయి. సంఘటన గమనించిన వారు 108కు సమాచారం ఇవ్వడంతో గాయపడిన వారిని హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గాయపడిన వారిని 108లో తరలిస్తున్న దృశ్యం

అర్జీలు రీ ఓపెన్‌కాకుండా చర్యలు తీసుకోండి
-జిల్లాకలెక్టర్ బసంత్‌కుమార్ -స్పందనలో 259 అర్జీల స్వీకరణ

శ్రీసత్యసాయి జిల్లా, ఆగస్టు 08, ప్రభాతవార్త ప్రతినిధి: స్పందన ద్వారా వచ్చే అర్జీలు రీ ఓపెన్ కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన గ్రీవెన్స్ నందు జిల్లా కలెక్టర్ వివిధ రకాల సమస్యలతో వచ్చిన ప్రజల నుండి 259 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ మాట్లాడుతూ, రీ ఓపెన్ క్యాటగిరిలో అర్జీలు మళ్ళీమళ్ళీరాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రీవెన్స్‌లను నిత్యం పర్యవేక్షిస్తూ నాణ్యమైన పరిష్కారాలు అందించాలని, స్వీకరించే అర్జీలు మళ్ళి వారం నాటికి పరిష్కరించేలా చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. పరిగి, సోమందేపల్లి, కొత్తచెరువు, రొద్దం, హిందూపురం, మున్సిపల్‌కమీషనర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ పలు సమస్యలను పరిష్కరించాలంటూ ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ గంగాధర్ గౌడ్, ఆర్‌డిఓ భాగ్యలక్ష్మి, కలెక్టర్ క్యాంపుఎఓ గోపాలకృష్ణ, వ్యవసాయ అధికారి సుబ్బారావు, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి రషీద్, ఆర్‌అండ్‌బి ఎస్ఇ గోపాలకృష్ణారెడ్డి, గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు, సాంఘిక సంక్షేమ అధికారి శివరంగ ప్రసాద్, కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌లో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ బసంత్‌కుమార్ దృశ్యం

శ్రీవాల్మీకీ మహర్షికి జ్యోతులు,బాణాల ఉత్సవం

జ్యోతులు బాణాలు తీసుకెళుతున్న దృశ్యం

కొత్తచెరువు, ఆగస్టు 8, ప్రభాతవార్త

మండల పరిదిలోని కొడపగానిపల్లిలో జూన్ నెల 26వ తేదిన శ్రీవాల్మీకి మహర్షి విగ్రహం ప్రతిష్టించి 42 రోజులు పూర్తయిన సందర్భంగా వాల్మీకి సోదరులు, గ్రామస్తులు సోమవారం జ్యోతులు, బాణాల ఉత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా డప్పు వాయిద్యాలతో బాణా సంచా పేలుస్తూ యువకులు కేరింతలు కొడుతూ జ్యోతులు, బాణాలుతో వాల్మీకి విగ్రహం వద్దకు చేరుకున్నారు. అనంతరం శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

ఘనంగా పెద్ద సరిగెత్తు

పీర్లచావిడిలో కొలువుదీరిన పీర్లు

కొత్తచెరువు, ఆగస్టు 08, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొత్తచెరువులోని ఇసుకవంక వీధి, మండల పరిధిలోని కొడపగానిపల్లి, తిరుమలదేవరపల్లి, తలమర్ల తదితర గ్రామాల్లో మొహర్రం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యంగా కొడపగానిపల్లిగ్రామంలో వారం రోజుల పాటు మొహర్రం వేడుకలు గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ రఘునాథ్ రెడ్డి, సర్పంచ్ అలివేలమ్మ, నరసింహారెడ్డి మరియు గ్రమాస్తుల ఆధ్వర్యంలోగత 5 రోజులుగా నిర్వహిస్తుండగా, సోమవారం పెద్ద సరిగెత్తును గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శ్రీబాబాయ్య స్వామికి పెద్ద ఎత్తున ఎడ్లబండ్లు కట్టి గుండం చుట్టూ తిప్పారు. అనంతరం ప్రత్యేక అలంకరణతో ఏర్పాటు చేసిన బాబా స్వామి, నిమ్మకాయ పీరు, ఐదేళ్ళ పీరు, మిద్దివాళ్ళ పీరు, మేకల వాళ్ళ పీరును మంగళవాయిద్యాలతో గ్రామంలో వీధుల గుండా పీర్లు దర్శనమిచ్చాయి. అనంతరం భక్తాదులు కోరికలు కోరన వెంటనే కోరికలు తీర్చే శ్రీబాబయ్య స్వామి పీర్లకు ప్రత్యేక మొక్కుబడులు, గొడుగులు, కానుకలు, చక్కెర, పప్పులు, బెల్లం, వాటితో చదివింపులుతో పాటు మొహం మొదటి రోజుల నుండి ఫకీర్లు ఉపవాసాలు పాటించి పెద్ద సరిగెత్తు రోజున పానకాలు సమరించారు. అనంతరం భక్తులు పెద్దఎత్తున అగ్నిగుండం చుట్టూ అలావు తొక్కి పెద్దసరిగెత్తు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం మొహర్రం వేడుకల చివరి రోజున జల్లి కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నారు.

మాకు జీతాలు వెంటనే చెల్లించండి మహా ప్రభో...!
-కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించిన స్వచ్ఛభారత్ కార్మికులు -కార్మికుల వద్దకేవచ్చి సమస్యలు విన్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

కలెక్టర్‌కు సమస్యలు వివరిస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులు, సిఐటియు నాయకులు దృశ్యం

శ్రీసత్యసాయి జిల్లా, ఆగస్టు 08, ప్రభాతవార్త ప్రతినిధి: గత 18 నెలలుగా తమకు ఇవ్వవలసిన జీతాలు ఇవ్వకపోవడంతో పూటగడవడం కష్టతరంగా మారిందని, వెంటనే తమకు జీతాలు చెల్లించండి మహాప్రభో...! అంటూ సోమవారం స్వచ్ఛభారత్‌లో పనిచేసే జిల్లాలోని వివిధ పంచాయతీలకు చెందిన కార్మికులు, సిఐటియు నాయకులతో కలసి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో పట్టణంలో ప్రధాన రహదారిపై దాదాపు గంట పాటు ట్రాఫిక్ స్థంభించి పోయింది. స్వచ్ఛభారత్ ద్వారా తమతో పనులు చేయించుకున్న ప్రభుత్వం జీతాలు సక్రమంగా ఇవ్వడం లేదని పేర్కొంటూ నిరసన చేస్తున్న సందర్భంలో అధికారులు పట్టించుకోవడం లేదన్న కారణంగా ఒక దశలో కలెక్టర్ కార్యాలయం గేటు తోసుకొని వెళ్ళి ఆవరణంలో బైఠాయించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కాగా డిఎల్‌పిఓ కార్మికుల వద్దకు వచ్చి సర్దిచెప్పేందుకు ప్రయత్నించగా, కార్మికులు ససేమీరా అనడంతో కార్యాలయం వెలుపలకు వచ్చి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ కార్మికుల సమస్యలను సావధానంగా విని, సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. దీంతో శాంతించిన వారు ఆందోళనను విరమించారు.

ఎస్‌సి వర్గీకరణ పట్ల మోసపుచ్చుతున్న కేంద్రం

కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న ఎంఆర్‌పిఎస్‌నాయకులు

పుట్టపర్తిరూరల్, ఆగస్టు 08, ప్రభాతవార్త అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రస్తుతం మోసపూరిత ధోరణితో వ్యవహరిస్తున్నదని ఎంఆర్‌పిఎస్‌నాయకులు పేర్కొన్నారు. ఈమేరకు సోమవారం స్థానిక జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్‌ను కలుసుకొని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ్ళబొల్లి మాటలు చెప్పి మాదిగలను, మాదిగ కులాలను మోసం చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరిని తప్పుబట్టారు. దక్షిణాది రాష్ట్రాలలో జులై 20న ప్రారంభించిన నిరసన దీక్షను చూసైనా కేంద్రానికి కనువిప్పు కలిగేలా మా గొంతుకను తెలియజెప్పాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి మున్సిపల్ వైస్ ఛైర్మన్ తిప్పన్న, టిడిపి ఎస్‌సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు, సీనియర్ నాయకులుబేకరీ గంగాధర్, జిల్లా కన్వీనర్ పలక ఆంజనేయులు, పైపల్లి నరసింహులు, కేశాపురం వెంకటరాముడు, సాయి, రామయ్య, కండక్టర్ ఓబులేసు, వెంకటేష్, రామయ్య, కదిరి నియోజకవర్గ కో కన్వీనర్ విశ్వనాథ్, నల్లచెరువు మండల కన్వీనర్ తిరుపాల్, పెద్ద ఓబులేసు, ఓబులేసు, సోము, నాగప్ప, గంగాద్రి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకులు మృతి

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మహమ్మద్‌రఫీ (35)

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అశోక్ (28)

డి.హిరేహాళ్ ఆగస్టు 8 ప్రభాతవార్త : సోమవా రం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మురడి గ్రామానికి చెందిన సేలమను అశోక్ (28), రాయదుర్గం పట్టణంకు చెందిన మహమ్మద్‌రఫీ (35) మృతి చెందగా మరో ముగ్గురు తీవ్రంగ గాయపడ్డారు. డి.హిరేహాళ్ ఎస్.ఐ. రామకృష్ణారెడ్డి చెప్పిన వివరాల మేరకు రాయదుర్గం పట్టణానికి చెందిన మృతుడు మహమ్మద్‌రఫీ మరోవ్యక్తి సాగర్ తో కలసి బళ్ళారి పట్టణంకు ఇళ్ళకు గ్రానైట్ వేసే పని ఒప్పందం చేసుకుని రాయదుర్గం పట్టణం మోటారుసైకిల్‌పై తిరిగి వస్తున్నారు. మృతుడు సేతమను అశోక్ మరో ఇద్దరు వ్యక్తులు రామాంజనేయులు, రవి లతో కలసి కల్యం మీదుగా మోటారు సైకిల్‌పై మురడి గ్రామం వెళ్తుండగా ఈ ప్రమాదం సంభవించనట్లు ఆయన తెలిపారు. మోటారుసైకిళ్ళపై ఎదురెదురుగా వస్తున్న మృతులు ఇద్దరు మోటారుసైకిళ్ళు నడుపుతున్నారు. వీరు వేగంగా మోటారుసైకిళ్ళు నడపడంతో అదుపుతప్పి ఢీ కొని అక్కడిక్కడే మరణించారు. గాయాల పాలైన మరో ముగ్గురిని 108 అంబులెన్సులో చికిత్స కోసం రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు. ప్రథమ చికిత్స అందించిన ఇక్కడి వైద్యుల సలహామేరకు మెరుగైన వైద్యం కోసం బళ్ళారి విమ్స్‌కు తరలించినట్లు ఎస్.ఐ. తెలిపారు.

విద్యుత్ సంస్కరణల బిల్లుకు నిరసనగా కార్మికుల ధర్నా

విద్యుత్ కార్మికులు ధర్నా చేస్తున్న దృశ్యం

గుత్తి, ఆగస్టు 8 ప్రభాతవార్త : జీవనాడిగా వున్న విదు ్యత్ రంగాన్ని కేంద్ర ప్రభుత్వం సంస్కరణల పేరిట కార్పోరేట్ రంగానికి అప్పగిస్తోందని నిరసిస్తూ ఐక్యకార్యాచరణ సమితి ఆధ్వర ్యంలో స్థానిక ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటీవ్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. విద్యుత్ సంస్కరణ బిల్లు 2022కు నిరసనగా వారు విధులు బహిష్కరించి ఆందోళనకు ఉపక్రమించారు. ఈ సందర్భంగా జెఎసి చైర్మన్ నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రల హకు ్కలను, ఉద్యోగుల భవిష్యత్తును హరిస్తూ కేంద్రం పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెడుతోందని ఆరోపించారు. ఈ బిల్లు చట్టరూపం దాల్చితే విద్యుత్ రంగం పూర్తిగా ప్రైవేటీకరణ జరుగుతుందని ఆయన విమర్శించారు. తక్షణం బిల్లు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఇఇ మేఘరాజ్, రంగస్వామి, ఎఇ కుమార్, షఫిఉద్దిన్, లక్ష్మీకాంతరెడ్డి, తిప్పరాజు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 11న జిల్లా కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

కళ్యాణదుర్గం, అగస్టు 8 ప్రభాతవార్త : ఉపాధ్యాయ రంగ సమస్యలపై ఈనెల 11వ తేదిన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాలన్నీ పాల్గొని విజయవంతం చేయాలని ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల వెంకటేశులు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో అయన మాట్లాడుతూ పాఠశాలల విలీనంపై విడుదల చేసిన జిఓ 117ను ప్రభుత్వం పునరాలోచించి ఉపసంహరించుకోవాలని, పిసిఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వెంకటేశ్, బొమ్మయ్య, చెన్నకేశవ్; ఈరప్ప, మంజునాథ్, మంజుళ, పాల్గొన్నారు.

తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

గురుకుల పాఠశాలను సందర్శించిన వైకాపా నాయకులు

విద్యార్థులతో మాట్లాడుతున్న వైకాపా నాయకులు

లేపాక్షి, ఆగస్టు 8 ప్రభాతవార్త : మండలంలోని నాయనపల్లి సమీపంలో వున్న డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను సోమవారం వైసిపి నాయకులు సందర్శించారు. సోమవారం పత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన ఎంఎల్‌సి షేక్‌మహమ్మద్‌ఇక్బాల్ వెంటనే లేపాక్షి మండల పార్టీ కన్వీనర్ నారాయణస్వామి, జెడ్‌పిటిసి బాణాల శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి అంజనరెడ్డిని ఫోన్ ద్వారా సమస్య తెలుసుకుని సోమవారం గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాము మీకు అన్ని వేళలా అండగా వుంటామని భరోసా ఇచ్చారు. మీకు ఎటువంటి సమస్య వచ్చినా మేముంటామని ప్రభుత్వం ద్వారా ఎటువంటి సౌకర్యాలు కల్పించడానికి అన్ని వేళలా సిద్ధంగా వుంటామని విద్యార్థులకు భరోసా ఇచ్చేవిధంగా మండల ప్రజాప్రతినిధులకు ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ ఆదేశాలు జారీ చేశారు. ఆయన ఆదేశాల మేరకు గురుకుల పాఠశాలలో పర్యటించి విద్యార్థుల యొక్క సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేసే విధంగా విద్యార్థులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

వెంకటాపురం - ఓబుళాపురం నూతన రహదారిని వేయండి
-రోడ్డుపై వరి నాట్లు వేసి నిరసన తెలిపిన కాంగ్రెస్ నాయకులు

వెంకటాపురం రోడ్డుపై నాట్లు వేస్తున్న దృశ్యం

లేపాక్షి, ఆగస్టు 8 ప్రభాతవార్త : మండలంలోని బిసలమానేపల్లి నుండి వెంకటాపురం, ఓబుళాపురంకు నూతన రోడ్డు వేయాలని కాంగ్రెస్ మండల కన్వీనర్ రామాంజినేయులు ఆధ్వర్యంలో సోమవారం రోడ్డుపై వరినాట్లు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ బాబుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటాపురం, ఓబుళాపురం గ్రామాల మధ్య ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని ఈ గ్రామాల ప్రజలు అనారోగ్యానికి గురైతే 108 వాహనం రావడానికి కూడా దారి లేదన్నారు. వర్షాకాలం ప్రారంభం నుండి చివరి వరకు ఏ వాహనాలు మరియు ప్రజలు రావడానికి పోవడానికి కూడా చాలా ఇబ్బందిగా వుంటుందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్త ం చేస్తున్నారు. 108కు ఫోన్ చేస్తే రెండు కిలోమీటర్లు దాటి మీరు బిసలమానేపల్లికి తీసుకరండి అంటున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే రోడ్డు మరమ్మతు చేయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి పట్టణాధ్యక్షులు సద్రుదిన్, వెంకటాపురం, ఓబుళాపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

గోనపాటి వెంకటరెడ్డి మృతి
- అంత్య క్రియల్లో పాల్గొన్న ప్రభుత్వ విఫ్

అంత్య క్రియల్లో పాల్గొన్న ప్రభుత్వ విఫ్

రాయదుర్గం, ఆగస్టు 8 (ప్రభాతవార్త) : కనేకల్ మండలం వైసీపీ నాయకుడు సొల్లాపురం గోనపాటి వెంకటరెడ్డి మృతి చెందగా ఆయన అంత్య క్రియల్లో ప్రభుత్వ విప్ కాపు జిల్లా అధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి పాల్గొని దిగ్భ్రాంతి వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గోనపాటి వెంకటరెడ్డి మృతి పార్టీకి తీరని లోటని చాలా బాధకరమని ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

కేంద్రంలో మోదీప్రభుత్వ కార్మిక, రైతాంగ, మతోన్మాద వ్యతిరేక విధానాలపై గాంధీ విగ్రహం వద్ద నిరసన
- ప్రజా యుద్ధం క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్మిక, రైతాంగ హక్కుల కోసం పోరాటం

అనంతపురం అర్బన్, ఆగస్టు 8 ప్రభాతవార్త

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,రైతాంగ, వ్యవసాయ కార్మిక వ్యతిరేక మతోన్మాద రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన విధానాలపై దేశ వ్యాపిత పిలుపులోభాగంగా సిఐటియు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, ఆంధ్రప్రనదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లాకమిటీ ఆధ్వర యలో సోమవారం అనంతపురం టవర్‌క్లాక్ వద్ద గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. క్విట్ ఇండియా డే సందర్భంగా క్విట్ మోదీ ప్రభుత్వం అంటూ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లాప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.కృష్ణమూర్తిలు మాట్లాడుతూ.. నాటిక్విట్ ఇండియా స్ఫూర్తితో దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున స్వాతంత్ర్యోద్యమ సమరం సాగి ఎందరో అమరులు త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వస్తే నేడు ఆ స్వాతంత్ర్యాన్ని కేంద్ర మోదీ ప్రభుత్వం కార్పోరేట్ కంపెనీలకు తాకట్టుపెట్టిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బాల రంగయ్య, నాగరాజు, శివారెడ్డి, శ్రీనివాసులు, నల్లప్ప, రామ్‌రెడ్డి, వెంకట్‌నారాయణ, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న నేతలు

పకడ్బంధీగా ఏర్పాట్లు చేపట్టాలి : జిల్లా కలెక్టర్

సమావేశానికి హాజరైన అధికారులు

అనంతపురం, ఆగస్టు 8 ప్రభాతవార్త బ్యూరో : అనంత పురం జిల్లా కేంద్రంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ రెవెన్యూ భవన్‌లో జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి, జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, ఇతర జిల్లా ఉన్నతాధికారులతో కలిసి న్ని ప్రభుత్వ అధికారులతో కోఆర్డినేసన్ మీటింగ్ నిర్వహించారు. పండ్రాగస్టు సందర్భంగా ఆయా ప్రభుత్వ విభాగాలు చేపట్టాల్సిన ఏర్పాట్లపై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్షించారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు అందజేత

సెల్‌ఫోనును అందజేస్తున్న ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం క్రైం, ఆగస్టు 8 ప్రభాతవార్త : సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న ప్రజలకు జిల్లా పోలీసు శాఖ రికవరీ చేసిన సెల్‌ఫోన్లలో సోమవారం 120 మొబైల్ ఫోన్లను జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి బాధిత ప్రజలకు స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో అందజేశారు. సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న బాధిత ప్రజల కోసం జిల్లా పోలీసు శాఖ ప్రారంభించిన చాట్ బిఓటి సేవలకు కూడా మంచి స్పందన వస్తోందన్నారు. పోలీస్‌స్టేషన్‌కు వెళ్లకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండాకేవలం వాట్సాప్ మెసేజ్‌తో చోరీ/మిస్ అయిన సెల్‌ఫోన్లు అతి తక్కువ సమయంలోనే అందుతుండటంతో బాధిత ప్రజల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. ఇప్పటి వరకు మొత్తం 1805 సెల్‌ఫోన్లురికవరీ చేశారు. వీటిలో 1664 ఫోన్లను సంబంధిత బాధిత ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు టెక్నికల్ విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

11న జరిగే విజయవాడ సదస్సుకు అనుమతివ్వండి
- కమిషనర్‌ను కోరిన సిబ్బంది

కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం , ఆగస్టు 8 ప్రభాత వార్త : నగరపాలక సంస్థలో పనిచేస్తున్న ఇంజినీరింగ్ వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వాటర్ సప్లై స్ట్రీట్‌లైటింగ్ పార్ 2 వాచర్స్ కంప్యూటర్ ఆపరేటర్స్ వర్క్ ఇన్స్ పెక్టర్‌మొదలగు కార్మికులందరినీ పర్మినెంట్ సమాన పదవికి సమాన వేతనం ఇవ్వాలని, స్కిల్, సెమి స్కిల్డ్ రిస్కు అలవెన్స్ అమలు చేయుట విషయమై కార్మికుల అందరితో జనరల్ బాడీ సమావేశం నిర్వహించి కమిషనర్ భాగ్యలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ నెల 11వ తేదిన విజయవాడకు సదస్సుకు పర్మిషన్ ఇవ్వాలని కోరుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం కావాలని అందులో భాగంగానే అనంతపురం నగర పాలక సంస్థలో పనిచేస్తున్న వారు సమావేశం నిర్వహించినట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల